మన సమగ్ర
ప్రజావాణి
RNI NO:TGTEL/25/A5443
తెలుగు డైలీ
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY

రాజన్న సిరిసిల్ల | శుక్రవారం | 20.11.2026 | సంపుటి : 01 | సంచిక : 320 | పేజీలు : 12 | వెల : 2/-
RAJANNA SIRICILLA | FRIDAY | 20.11.2026 | Volume : 01 | Issue :320 | Pages : 12 | Cost : 2/-





డోవల్, గోయల్‌కు అమెరికా
కోర్టు సమన్లు

పన్నూన్ దాఖలు చేసిన పౌర దావాలో కీలక పరిణామం.. ఢిల్లీలోని మూడు జిల్లా కోర్టుల ద్వారా సమన్లు అందజేయాలని న్యూయార్క్ కోర్టు ఆదేశం

న్యూఢిల్లీ,నవంబర్ 19 : జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోవల్, మాజీ రా చీఫ్ సమంత్ గోయల్‌కు సమన్లు అందజేసేందుకు ఢిల్లీలోని కోర్టుల సహకారం కోరుతూ అమెరికాలోని న్యూయార్క్ దక్షిణ జిల్లా కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఖలిస్థానీ వేర్పాటువాది గురుపత్వంత్ సింగ్ పన్నూన్ దాఖలు చేసిన పౌర దావాలో

తెలంగాణకు అన్యాయం చేసింది
బీఆర్ఎస్సే!

- ఏపీతో కుమ్మక్కైంది మీరే.. తెలంగాణ ప్రయోజనాలను దెబ్బతీసింది మీరే!
- కృష్ణా జలాల్లో తెలంగాణకు 299 టీఎంసీలకు అంగీకరించింది కేసీఆర్ కాదా?
- రాయలసీమ ఎత్తిపోతల పథకానికి సహకరించింది మీరే.. బీఆర్ఎస్‌కు భవిష్యత్తు లేదు
- 2029లో సిద్దిపేటలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం.. గెలిచిన వారికి మంత్రి పదవి ఇస్తా: సీఎం రేవంత్‌రెడ్డి



సిద్దిపేట, నవంబర్ 19 : కృష్ణా జలాల్లో తెలంగాణకు 299 టీఎంసీలు సరిపోతాయని అంగీకరిస్తూ సంతకం చేసింది అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్, హరీశ్‌రావు కాదా? ఏపీతో కుమ్మక్కై తెలంగాణ ప్రయోజనాలను దెబ్బతీసింది మీరే అంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బీఆర్ఎస్ నేతలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అప్పటి ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ప్రగతిభవన్‌కు

మిగతా2లో...



గోపాల్‌పూర్ వైపు
అక్వాన్ తుపాను

- తీవ్ర తుపానుగా బలపడిన వాయుగుండం
- గంటకు 110 కి.మీ. వేగంతో గాలులు వీచే అవకాశం
- ఉత్తరాంధ్ర, దక్షిణ ఒడిశాకు వాతావరణ శాఖ హెచ్చరిక

అనుమతులు లేకుండా కొత్త ప్రాజెక్టులు
చేపట్టొద్దు!

కృష్ణా, గోదావరి జలాలపై కేంద్రం స్పష్టమైన ఆదేశాలు
కేఆర్ఎంబీ, జీఆర్ఎంబీ పరిశీలన తప్పనిసరి
అపెక్స్ కౌన్సిల్ ఆమోదం తర్వాతే పనులు చేపట్టాలి

2లో

భారత్ పేదరికాన్ని
జయించింది!

- 12 ఏళ్లలో పూర్తిగా మారిన ఆర్థిక వ్యవస్థ
- 13 ఏళ్లలో 50 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారు
- ఫిక్కీ వార్షిక సమావేశంలో ప్రధాని మోదీ



న్యూఢిల్లీ,నవంబర్ 19 : భారత్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోందని, అదే వేగంతో పేదరికాన్ని అధిగమిస్తోందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఫిక్కీ వార్షిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత 12 ఏళ్లలో దేశ ఆర్థిక వ్యవస్థలో గణనీయమైన మార్పులు వచ్చాయని పేర్కొన్నారు.గత ప్రభుత్వాలు పేదరిక నిర్మూలనలో విఫలమయ్యాయని విమర్శించారు. ఒకప్పుడు బలహీనమైన ఐదు ఆర్థిక వ్యవస్థల్లో భారత్ ఉండేదని, ప్రస్తుతం దేశ పురోగతికి ప్రపంచమే సాక్షిగా నిలుస్తోందన్నారు. పాత విధానాలు దేశాభివృద్ధిని అడ్డుకున్నాయని పేర్కొన్నారు.ప్రపంచ బ్యాంకు నివేదిక ప్రకారం

మిగతా2లో...

అధునాతన సైబర్ భద్రతపై
గీతంలో ఐదు రోజుల శిక్షణ

భారత ప్రభుత్వ నిధులు, ఐఐటీ రూర్కీ సహకారంతో

నవంబర్ 23 నుంచి 27 వరకు అధ్యాపక వికాస కార్యక్రమం

పటాన్‌చెరువు, నవంబర్ 19 ప్రజావాణి: మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా సైబర్ భద్రతా రంగంలో అధ్యాపకులు, పరిశోధకుల నైపుణ్యాలను పెంపొందించే లక్ష్యంతో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఐదు రోజుల అధ్యాపక వికాస కార్యక్రమాన్ని నిర్వహించనుంది. భారత ప్రభుత్వ ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ నిధులతో, ఐఐటీ రూర్కీ సహకారంతో నవంబర్ 23 నుంచి 27వ తేదీ వరకు ఈ కార్యక్రమం జరగనుంది.

'సైబర్ సెక్యూరిటీ కోసం పోస్ట్-క్వాంటం క్రిప్టోగ్రఫీ, ప్రామాణీకరణ, కృత్రిమ మేధస్సు' అనే అంశంపై ఈ శిక్షణ కార్యక్రమాన్ని రూపొందించారు. 5జీ, 6జీ నెట్‌వర్క్‌లు, క్లౌడ్ కంప్యూటింగ్, కృత్రిమ మేధస్సు, క్వాంటం కంప్యూటింగ్ వంటి అభివృద్ధి చెందుతున్న సాంకేతికతల నేపథ్యంలో ఎదురవుతున్న సైబర్ భద్రతా సవాళ్లను అధిగమించే మార్గాలపై ఇందులో అవగాహన కల్పించనున్నారు. క్వాంటం కంప్యూటింగ్ వల్ల సంప్రదాయ భద్రతా వ్యవస్థలకు ఎదురయ్యే ముప్పులను తట్టుకునే క్రిప్టోగ్రాఫిక్ విధానాలు, సురక్షిత సమాచార మార్పిడి, ప్రామాణీకరణ పద్ధతులు, ఏఐ ఆధారిత ముప్పుల గుర్తింపుపై ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారు.

ఆధునిక క్రిప్టోగ్రఫీ, పోస్ట్-క్వాంటం అల్గోరిథంలు, లాటిస్, కోడ్ ఆధారిత సాంకేతికతలు, వైర్‌లెస్ ప్రామాణీకరణ, నిజసమయంలో అసాధారణ కార్యకలాపాలు, మాల్వేర్ గుర్తింపు వంటి కీలక అంశాలను వివరించనున్నారు. నిపుణుల ఉపన్యాసాలు, సాంకేతిక చర్చలతో పాటు ప్రయోగాత్మక శిక్షణ నిర్వహించనున్నారు. తద్వారా సైబర్ భద్రతకు సంబంధించిన ఆధునిక పరిజ్ఞానాన్ని బోధన, పరిశోధన రంగాల్లో అన్వయించుకునే అవకాశం కల్పించనున్నారు. ఈ కార్యక్రమంలో ఐఐటీ రూర్కీకి చెందిన డాక్టర్ రాఘవేంద్ర సింగ్ రోహిత్, ప్రొఫెసర్ మనోజ్ మిశ్రా, ప్రొఫెసర్ సుగతా గంగోపాధ్యాయ, ఐఐటీ జమ్మూకు చెందిన డాక్టర్ భూపేంద్ర సింగ్, ఐఐటీ వారణాసికి చెందిన డాక్టర్ అవనీష్ కుమార్ యాదవ్ తదితర ప్రముఖ నిపుణులు పాల్గొని వివిధ అంశాలపై శిక్షణ ఇవ్వనున్నారు.

ఏఐసీటీఈ, యూజీసీ గుర్తింపు పొందిన విద్యాసంస్థల్లో కంప్యూటర్ సైన్స్, సైబర్ సెక్యూరిటీ, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ తదితర అనుబంధ విభాగాలకు చెందిన అధ్యాపకులు, పరిశోధకులు, విద్యా నిపుణులు ఈ కార్యక్రమంలో పాల్గొన వచ్చు. నిర్ణీత హాజరు, మూల్యాంకనం, ప్రయోగాత్మక కార్యకలాపాలను విజయవంతంగా పూర్తి చేసిన వారికి ధ్రువపత్రాలు అందజేయనున్నారు. ఆసక్తి గలవారు పేర్ల నమోదు, ఇతర వివరాల కోసం డాక్టర్ సహన డి.ఎస్ 9886957788 లేదా ssanthos@gitam.edu ఈమెయిల్ ద్వారా సంప్రదించాలని సూచించారు.

ప్రపంచ శాంతికి అగ్రరాజ్యాలు ఒక్కటవ్వాలి!

షెన్‌జెన్,నవంబర్ 19: ప్రపంచ శాంతి, భద్రతను కాపాడేందుకు కలిసి పనిచేయాల్సిన బాధ్యత ప్రధాన శక్తులైన అమెరికా, చైనా, రష్యాలపై ఉందని ఆ దేశాల అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్, షీ జిన్‌పింగ్, వ్లాదిమిర్ పుతిన్ పేర్కొన్నారు. గురువారం జరిగిన తొలి త్రైపాక్షిక సమావేశాన్ని చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ చారిత్రక మైలురాయిగా అభివర్ణించారు. ప్రపంచ సవాళ్లను ఎదుర్కోవడంలో మూడు దేశాలు పరస్పర సహకారంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.80 ఏళ్ల క్రితం రెండో ప్రపంచ యుద్ధ సమయంలో ఫాసిస్టు వ్యతిరేక కూటమిలో మూడు దేశాలు కలిసి పోరాడిన విషయాన్ని జిన్‌పింగ్ గుర్తుచేశారు. అప్పటి చారిత్రక అనుభవాల నుంచి పాఠాలు నేర్చుకుని, ప్రపంచ శాంతి, స్థిరత్వం కోసం కృషి చేయాలని సూచించారు. మానవాళి పురోగతికి పరస్పర సహకారం అవసరమని పేర్కొన్నారు.**వివాదాలకు చర్చలే పరిష్కారం: ట్రంప్** ప్రపంచ సమస్యలపై చర్చల మార్గాలను తెరిచి ఉంచాల్సిన బాధ్యత ప్రధాన దేశాలపై ఉందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు. విభేదాలున్న దేశాలు చర్చలకు దూరంగా ఉండటం వల్ల సమస్యలు పరిష్కారం కావని, ప్రత్యక్ష చర్చల ద్వారానే వివాదాలకు పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. అణ్వాయుధాల నిరాయుధీకరణపై సమావేశంలో చర్చించినట్లు వెల్లడించారు. అణ్వాయుధాలను వదులుకునేలా దేశాలను ఒప్పించడం కష్టమైన ప్రక్రియ అని తెలిపారు.రష్యా–ఉక్రెయిన్ యుద్ధానికి పరిష్కారం లభించే అవకాశాలున్నాయని ట్రంప్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఇరు దేశాలు యుద్ధానికి ముగింపు పలకాలని కోరుకుంటున్నాయని అన్నారు. మరింత సురక్షితమైన ప్రపంచ నిర్మాణం కోసం జిన్‌పింగ్, పుతిన్‌లతో కలిసి కొత్త మార్గాలను అన్వేషించడమే తన లక్ష్యమని తెలిపారు. అణ్వాయుధాల వ్యాప్తిని అడ్డుకోవడంలో మూడు దేశాల సహకారం కీలకమని పేర్కొన్నారు. **ఆర్థిక, ఇంధన భద్రతకు సహకారం అవసరం: పుతిన్** ఆర్థిక సంబంధాలు, ఆహార, ఇంధన భద్రత, ఉగ్రవాద వ్యతిరేక చర్యల్లో మూడు దేశాల మధ్య సహకారం అవసరమని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అన్నారు. ఉక్రెయిన్ యుద్ధంతో పాటు ఇతర ప్రాంతీయ వివాదాల పరిష్కారంలోనూ మూడు దేశాలకు ఉమ్మడి ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు. మాస్కో, బీజింగ్, వాషింగ్టన్ మధ్య పరస్పర గౌరవం, సమతుల్య ప్రయోజనాలతో కూడిన సహకారం ప్రపంచ స్థిరత్వాన్ని బలోపేతం చేస్తుందని పేర్కొన్నారు. అంతర్జాతీయ ఉగ్రవాదం, సరిహద్దులు దాటిన వ్యవస్థీకృత నేరాలను ఎదుర్కోవడంలోనూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.

తెలంగాణకు అన్యాయం చేసింది బీఆర్ఎస్సే!

(మొదటి పేజీ తరువాయి)

ఆహ్వానించి విందు ఇచ్చి, రాయలసీమ ఎత్తిపోతల పథకానికి సహకరించింది కేసీఆర్ కాదా అని ప్రశ్నించారు. కమీషన్ల కోసం రాయలసీమ ప్రాజెక్టులకు మద్దతు ఇచ్చారని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీకి గతమే తప్ప భవిష్యత్తు లేదని స్పష్టం చేశారు.ప్రతి కుటుంబానికి భరోసా కల్పించే ఇందిరమ్మ కుటుంబ బీమా పథకాన్ని ప్రారంభించేందుకు సిద్దిపేటకు వచ్చిన సీఎం, ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం భారీ పాదయాత్రగా సభాస్థలికి చేరుకున్నారు. రూ.544.11 కోట్ల నిధులతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన అనంతరం బహిరంగ సభలో ప్రసంగించారు.2014, 2018 ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్‌కు అధికారం ఇచ్చారని, 2023లో ఆ పార్టీని ఓడించారని సీఎం అన్నారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఒక్క స్థానం కూడా రాలేదని, ఆ పార్టీకి రాజకీయ భవిష్యత్తు లేదని వ్యాఖ్యానించారు. సిద్దిపేటలో నాలుగు దశాబ్దాలుగా కేసీఆర్, హరీశ్‌రావులు అధికారాన్ని అనుభవిస్తున్నారని, ఇకపై కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు. 2029 ఎన్నికల్లో సిద్దిపేటలో కాంగ్రెస్ జెండా ఎగురవేసి గెలిచిన వ్యక్తికి మంత్రి పదవి ఇప్పిస్తానని ప్రకటించారు.కేసీఆర్‌కు రాజకీయ భిక్ష పెట్టిన మదన్‌మోహన్‌ను వెన్నుపోటు పొడిచారని, టీడీపీలో చేరి ఎన్టీఆర్‌తో కలిసి ఆయనపై పోటీ చేశారని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఎన్టీఆర్, చంద్రబాబు హయాంలో మంత్రి పదవులు అనుభవించి, అనంతరం ఎన్టీఆర్‌కు కూడా వెన్నుపోటు పొడిచారని విమర్శించారు. 2004లో వార్డు సభ్యుడిగా కూడా గెలవని హరీశ్‌రావు, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సహకారంతో మంత్రి అయ్యారని అన్నారు. అనంతరం సిద్దిపేటలో కాంగ్రెస్ పార్టీని అణచివేశారని ఆరోపించారు.కేసీఆర్, హరీశ్‌రావులు వేల కోట్ల రూపాయలు సంపాదించారని, వారి కుటుంబ సభ్యులకు వేలాది ఎకరాల భూములు ఎలా వచ్చాయని సీఎం ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమంలో ప్రాణత్యాగాలు చేసిన కుటుంబాలకు తగిన గుర్తింపు దక్కలేదని విమర్శించారు. 1,200 మంది అమరుల త్యాగాలతో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ కుటుంబ సభ్యులు పదవులు అనుభవించా రని, అమరుల కుటుంబాలను పట్టించుకోలేదని ఆరోపించారు. శంకరమ్మకు తగిన పదవి ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు.పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రూ.8.11 లక్షల కోట్ల అప్పులు చేశారని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. తాను ఈ ప్రాంతానికి ద్రోహం చేస్తానని చేస్తున్న ప్రచారాన్ని ఖండించారు. నాలుగు కోట్ల మంది ప్రజల ఆశీస్సులతో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తాను తెలంగాణకు అన్యాయం చేయబోనని స్పష్టం చేశారు. 2015లో కేంద్ర మంత్రి ఉమాభారతి సమక్షంలో కేసీఆర్, హరీశ్‌రావు, చంద్రబాబు నాయుడు కృష్ణా జలాల పంపిణీపై ఒప్పందం చేసుకున్నారని గుర్తుచేశారు. ఆ ఒప్పందం ప్రకారం ఏపీకి 512 టీఎంసీలు, తెలంగాణకు 299 టీఎంసీలు కేటాయించేందుకు అంగీకరించారని తెలిపారు. 2022లోనూ ఆ ఒప్పందాన్ని కొనసాగించేలా నిర్ణయం తీసుకున్నారని పేర్కొన్నారు. దీనిపై శాసనసభలో చర్చించేందుకు తాను సిద్ధంగా ఉన్నానన్నారు.గోదావరి జలాలను వినియోగించుకునేందుకు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో చేపట్టిన ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టు రూపురేఖలు మార్చి, కాళేశ్వరం ప్రాజెక్టుగా నిర్మించారని సీఎం విమర్శించారు. ఈ ప్రాజెక్టు కోసం రూ.1.50 లక్షల కోట్లు ఖర్చు చేసినా మూడేళ్లకే కూలిపోయిందని ఆరోపించారు. పాలమూరు ప్రాంత ప్రజలు కేసీఆర్‌ను గెలిపించినా ఆ ప్రాంతానికి ఆశించిన అభివృద్ధి జరగలేదన్నారు.సిద్దిపేట వైద్య కళాశాలకు మదన్‌మోహన్ పేరు పెట్టాలని ఆరోగ్య శాఖ మంత్రికి ఆదేశాలు ఇస్తున్నట్లు ప్రకటించారు. ఈ నెల 26న చిలకపచ్చ రంగు చీరలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ కుటుంబ బీమా పథకంతో ప్రతి ఇంటికీ భరోసా లభిస్తుందని పేర్కొన్నారు. కవిత, కేటీఆర్ మధ్య కుటుంబ విభేదాలపై కూడా సీఎం ప్రస్తావిస్తూ విమర్శలు చేశారు. హరీశ్‌రావు బీజేపీ నేతలతో మంతనాలు జరుపుతున్నారంటూ ఆరోపించారు.సభలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగం ప్రధానంగా కృష్ణా జలాల పంపిణీ, రాయలసీమ ఎత్తిపోతల పథకం, కాళేశ్వరం ప్రాజెక్టు, బీఆర్ఎస్ పాలనపై సాగింది. బీఆర్ఎస్ నేతల ఆరోపణలకు సమాధానంగా గతంలో జరిగిన ఒప్పందాలను ప్రజల ముందుంచేందుకు సిద్ధమని సీఎం ప్రకటించారు.

ఇది ప్రజాపాలన కాదు.. అవినీతి పాలన!

(మొదటి పేజీ తరువాయి)

వచ్చేది గులాబీ జెండా ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో పెరుగుతున్న వ్యతిరేకత బీఆర్ఎస్‌కు అనుకూలంగా మారుతుందని అన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ నాయకులు అవినీతి ద్వారా సంపాదించిన సొమ్మును కక్కిస్తామని, అక్రమాలకు పాల్పడిన వారిని వదిలిపెట్టబోమని హెచ్చరించారు.**పింఛన్లలో 4.70 లక్షల కోతలు** పింఛన్ల సంఖ్యను తగ్గించి, కొత్త పింఛన్లు మంజూరు చేస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం ప్రచారం చేసుకుంటోందని కేటీఆర్ ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 44.70 లక్షల పింఛన్లు ఉండేవని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మూడు విడతల్లో మొత్తం 4.70 లక్షల పింఛన్లకు కోత పెట్టిందని విమర్శించారు. కొత్తగా 4.63 లక్షల పింఛన్లు మంజూరు చేసినట్లు చెబుతున్న ప్రభుత్వం, తొలగించిన వాటితో పోలిస్తే ఏడు వేల పింఛన్లు తక్కువగా ఇచ్చిందని వివరించారు. ఎన్నికల సమయంలో పింఛన్‌ను రూ.4 వేలకు పెంచుతామని హామీ ఇచ్చి, మూడేళ్లు గడిచినా రూ.2 వేలే ఇస్తున్నారని ప్రశ్నించారు.

తెలంగాణ ఆత్మగౌరవాన్ని ఢిల్లీకి తాకట్టు

కాంగ్రెస్, బీజేపీ నాయకులు తెలంగాణ ప్రయో జనాల కోసం ప్రశ్నించకుండా ఢిల్లీ పెద్దలకు అనుకూ లంగా వ్యవహరిస్తున్నారని కేటీఆర్ విమర్శించారు. రాష్ట్ర ఆత్మగౌరవాన్ని ఢిల్లీకి తాకట్టు పెట్టారని ఆరోపించారు. ఢిల్లీ నాయకులు రాష్ట్రానికి వచ్చినప్పుడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యవహరిస్తున్న తీరుపై విమ ర్శలు చేశారు. ప్రియాంక గాంధీ పర్యటన సమయంలో ముఖ్యమంత్రి వ్యవహరించిన తీరును ఎద్దేవా చేశారు. రాహుల్ గాంధీ హైదరాబాద్‌లో బైక్‌పై వెళ్తుంటే పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్, మంత్రి వివేక్ వెంకటస్వామి వెనుక పరుగులు తీశారని వ్యాఖ్యానించారు. బీజేపీ లోనూ ఇదే పరిస్థితి ఉందని, అమిత్‌షా హైదరాబాద్‌కు వచ్చినప్పుడు రాష్ట్ర బీజేపీ నాయకులు వ్యవహరించిన తీరుపై విమర్శలు చేశారు. ఢిల్లీ పెద్దల కు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి పదవికి ముప్పు వస్తుందని వ్యాఖ్యానించారు.

పాఠశాలల్లో విద్యార్థుల భద్రతకు చర్యలు చేపట్టండి

- మరో ఘటన జరిగే వరకు వేచి చూడొద్దు.. ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

అమరావతి,నవంబర్ 19 : పాఠశాలల్లో విద్యార్థుల భద్రత విషయంలో నిర్లక్ష్యం వహించరాదని రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు స్పష్టం చేసింది. అనంతపురం జిల్లా రాప్తాడు జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థినిపై ఎలక్ట్రానిక్ రంపంతో దాడి జరిగిన ఘటనను ప్రస్తావిస్తూ, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించింది. పిల్లలను పాఠశాలలకు పంపే తల్లిదండ్రుల ఆందోళనను అర్థం చేసుకోవాలని పేర్కొంది. విద్యార్థుల భద్రతకు సంబంధించి స్పష్టమైన మార్గదర్శకాలు రూపొందించి, వాటిని క్షేత్రస్థాయిలో అమలు చేయాలని సూచించింది. ఈ మేరకు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లిసా గిల్, జస్టిస్ చల్లా గుణరంజన్‌తో కూడిన ధర్మాసనం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. తదుపరి విచారణ నాటికి



భద్రతా చర్యలపై నివేదిక సమర్పించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది.ప్రభుత్వ పాఠశాలలకు ప్రహరీ గోడలు నిర్మించడంతోపాటు ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో అగ్నిమాపక పరికరాలు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కోరుతూ కాకినాడకు చెందిన హెల్ప్ ది పీపుల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మేనేజింగ్ ట్రస్టీ కీర్తినీడి అఖిల్ శ్రీ గురుతేజ దాఖలు చేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యాలపై హైకోర్టు విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా రాప్తాడు ఘటనను ప్రస్తావించిన ధర్మాసనం, మరో ఘటన జరిగే వరకు అధికారులు ఎదురుచూడకూడదని స్పష్టం చేసింది.ప్రభుత్వ పాఠశాలల ప్రాంగణాలకు ప్రహరీ గోడల నిర్మాణానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, అవసరమైన నిధులు మంజూరు చేస్తున్నామని విద్యాశాఖ తరఫు ప్రభుత్వ న్యాయవాది గుర్రం రామచంద్రరావు ధర్మాసనానికి వివరించారు. ప్రైవేటు పాఠశాలల్లోనూ భద్రతా చర్యలు చేపడుతున్నారని తెలిపారు. కొన్ని ప్రైవేటు పాఠశాలల్లో తల్లిదండ్రుల పేర్లు ముందుగా నమోదు చేసుకుని, గుర్తింపు కార్డులు చూపించిన తర్వాతే లోపలికి అనుమతిస్తున్న విధానాన్ని ధర్మాసనం ప్రస్తావించింది. విద్యార్థుల భద్రతకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు కాగితాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో అమలవుతున్నాయో లేదో వివరాలతో నివేదిక ఇవ్వాలని ఆదేశిస్తూ విచారణను వాయిదా వేసింది.

భారత్ పేదరికాన్ని జయించింది!

(మొదటి పేజీ తరువాయి)

గత 13 ఏళ్లలో భారత్‌లో 50 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారని మోదీ తెలిపారు. ఇది తమ ప్రభుత్వ హయాంలో సాధ్యమైందని అన్నారు. వ్యాపారాలను ప్రోత్సహించేందుకు కార్పొరేట్ పన్నును 30 శాతం నుంచి 22 శాతానికి తగ్గించామని, రూ.12 లక్షల వరకు వార్షిక ఆదాయం ఉన్నవారికి పన్ను మినహాయింపు కల్పించామని వివరించారు.రాబోయే 20 ఏళ్లలో దీర్ఘకాలిక పెట్టుబడులకు 'ఇండియా ఫస్ట్' విధానాన్ని పునాదిగా చేసుకోవాలని పారిశ్రామికవేత్తలకు సూచించారు. వ్యవసాయం, అనుబంధ రంగాల్లో భారీగా పెట్టుబడులు పెట్టాలని పిలుపునిచ్చారు.

గోపాల్‌పూర్ వైపు అక్వాన్ తుపాను

అమరావతి,నవంబర్ 19:బంగాళాఖాతంలో ఏర్పడిన అక్వాన్ తీవ్ర తుపాను ఉత్తరాంధ్ర, దక్షిణ ఒడిశా తీరాల వైపు దూసుకొస్తోంది. నవంబర్ 20 మధ్యాహ్నం నర్సాపూర్ నుంచి పూరీ మధ్య గోపాల్‌పూర్ సమీపంలో తీరం దాటే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ వెల్లడించింది. తీరం దాటే సమయంలో గంటకు 90100 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉండగా, గాలుల వేగం అప్పుడప్పుడు 110 కిలోమీటర్ల వరకు చేరవచ్చని హెచ్చరించింది.తుపాను ప్రభావంతో ఉత్తరాంధ్ర, దక్షిణ ఒడిశాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలకు వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది. మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లవద్దని అధికారులు హెచ్చరించారు.తుపాను ముప్పు నేపథ్యంలో ఒడిశాలో ముందస్తు సహాయక చర్యలు చేపట్టారు. తీర ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. సహాయక బృందాలను సిద్ధం చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అధికారులు సూచించే జాగ్రత్తలు పాటించాలని విపత్తు నిర్వహణ శాఖ కోరింది.

అనుమతులు లేకుండా కొత్త ప్రాజెక్టులు చేపట్టొద్దు!

అమరావతి,నవంబర్ 19: కృష్ణా, గోదావరి నదులపై కేంద్ర ప్రభుత్వ అనుమతులు లేకుండా కొత్త ప్రాజెక్టులు చేపట్టరాదని కేంద్ర జలశక్తి శాఖ స్పష్టం చేసింది. ప్రాజెక్టుల సమగ్ర నివేదికలను (డీపీఆర్) సంబంధిత నదీ యాజమాన్య బోర్డులకు సమర్పించి, వాటి పరిశీలన అనంతరం అపెక్స్ కౌన్సిల్ ఆమోదం పొందాలని సూచించింది.ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం–2014లోని నిబంధనల ప్రకారం రెండు రాష్ట్రాలు కొత్త ప్రాజెక్టులను చేపట్టే ముందు కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ), గోదావరి నదీ యాజమాన్య బోర్డు (జీఆర్ఎంబీ) పరిశీలన, సాంకేతిక అనుమతులు పొందాలి. అనంతరం అపెక్స్ కౌన్సిల్ ఆమోదం తప్పనిసరి.ఈ మేరకు 2020 అక్టోబర్ 6న జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో ఇరు రాష్ట్రాలు కొత్త ప్రాజెక్టుల డీపీఆర్‌లను బోర్డులకు సమర్పించాలని నిర్ణయించారు. అనుమతులు పొందే వరకు కృష్ణా, గోదావరి నదులపై కొత్త ప్రాజెక్టుల పనులు చేపట్టవద్దని కేంద్రం స్పష్టం చేసింది.

రేవంత్ ప్రసంగంలో ప్రజా సమస్యలేవీ లేవు

(మొదటి పేజీ తరువాయి)

జీవిత బీమా పథకం అమలు, గత ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టిన కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్, ఆరోగ్యలక్ష్మి, ఫీజు రీయింబర్స్‌మెంట్, దళితబంధు, రైతుబీమా, గొర్రెలు, చేపల పంపిణీ, కంటి వెలుగు, మన ఊరు–మన బడి వంటి పథకాల పరిస్థితిపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ పథకాలను నిలిపివేశారని లేదా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు.సభలో తాడిచెట్టు, గడ్డం గురించి సీఎం చేసిన వ్యాఖ్యలను హరీశ్‌రావు తప్పుబట్టారు. తాడిచెట్టు గౌడన్నల జీవనాధారమని, దానిపై చేసిన వ్యాఖ్యలకు రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో ప్రారంభించిన ప్రాజెక్టులు, వైద్య కళాశాలలకు పేర్లు మార్చి కాంగ్రెస్ ప్రభుత్వం ఘనత పొందుతోందని విమర్శించారు. సిద్దిపేట అభివృద్ధికి కొత్తగా ఏమి చేశారో చెప్పాలని ప్రశ్నించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమ వేదికగా స్పందించారు.

డోవల్, గోయల్‌కు అమెరికా కోర్టు సమన్లు

(మొదటి పేజీ తరువాయి)

ఈ పరిణామం చోటుచేసుకుంది.డోవల్‌కు సమన్లు అందజేసేందుకు పటియాలా హౌస్ జిల్లా కోర్టును, గోయల్‌కు అందజేసేందుకు ద్వారక, తీస్ హజారీ జిల్లా కోర్టులను సంప్రదించాలని న్యాయమూర్తి కేథరిన్ పోల్క్ ఫైల్లా ఆదేశించారు. హేగ్ ఒప్పందం ప్రకారం సాధారణ విధానంలో సమన్లు అందజేసే ప్రయత్నం విఫలమవడంతో ప్రత్యామ్నాయ మార్గంలో భారత కోర్టుల ద్వారా అందజేసేందుకు అనుమతించారు.అమెరికాలో తనను హత్య చేసేందుకు కుట్ర జరిగిందంటూ పన్నూన్ 2024లో ఈ దావా వేశారు. ఈ కుట్రలో డోవల్, గోయల్ తదితరులు ప్రమేయం ఉందని ఆయన ఆరోపించారు. అయితే ఈ ఆరోపణలు నిరూపితమైనవి కావు. భారత్ ఈ దావాను కల్పితమైనది, దురుద్దేశపూరితమైనదిగా పేర్కొంటూ తిరస్కరించింది. న్యాయపరమైన పత్రాలను భారత్‌లో అందజేయాలంటే కేంద్ర న్యాయశాఖ ద్వారానే పంపాలని విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. ఈ పౌర దావాలో అమెరికా ప్రభుత్వం భాగస్వామి కాదు.

ఎన్నికలను బహిష్కరిస్తే ప్రజాస్వామ్యానికి ముగింపే!

(మొదటి పేజీ తరువాయి)

యూనివర్సిటీలో విద్యార్థులతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.ఎన్నికల వ్యవస్థలో సమస్యలు ఉన్నాయని చెప్పాలంటే వంద, రెండు వందలు, మూడు వందల శాతం ఆధారాలు చూపించాల్సి ఉంటుందని రాహుల్ అన్నారు. ప్రతిపక్షాలు ఎన్నికలను బహిష్కరించాలని పిలుపునిస్తే ఆ క్షణమే ప్రజాస్వామ్యానికి ముగింపు పలికినట్లవుతుందని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థను అంతం చేయడం తమ ఉద్దేశం కాదన్నారు.ఎన్నికల వ్యవస్థలో జరుగుతున్న పరిణామాలను ప్రజలకు తెలియజేస్తూ, ఈ క్రమంలో ఎదురయ్యే ఓటములు, ఇబ్బందులను భరించడమే తమ వ్యూహమని చెప్పారు. ప్రొఫెసర్ రాబర్ట్ పాప్ సమన్వయంలో ఈ కార్యక్రమం జరిగింది. రెండు రోజుల అమెరికా పర్యటనలో భాగంగా రాహుల్ మంగళవారం కొలంబియా యూనివర్సిటీ, బుధవారం చికాగో యూనివర్సిటీ విద్యార్థులతో సమావేశమయ్యారు.

ఎటపాకలో వాటర్ ప్లాంట్ లపై అధికారుల నిఘా ఏది?

మన ప్రజావాణి!నవంబర్ 19! ఎటపాక మండలం

ప్రజావాణి పత్రిక - ప్రత్యేక కథనం.ఎటపాక : ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించాల్సిన వాటర్ ప్లాంట్ నిర్వహణపై అనేక అనుమానాలు. వ్యక్తమవుతున్నాయి. మండల పరిధిలో ఎన్ని వాటర్ ప్లాంట్లు ఉన్నాయి? వాటిలో ఎన్ని ప్రభుత్వ అనుమతులతో కొనసాగుతున్నాయి? ఎన్ని ప్లాంట్లు నిబంధనలకు అనుగుణంగా నిర్వహిస్తున్నారు? అనే ప్రశ్నలకు స్థానిక ప్రజల్లో చర్చ నీయంగా మారాయి..ప్రజల ఆరోగ్యంతో ముడిపడిన తాగునీటి వ్యాపారంలో నాణ్యత ప్రమాణాలు పాటించటం అత్యంత కీలకకం...ప్లాంట్లు నిర్వహణకు FSSAI లైసెన్స్. స్థానిక సంస్థల అనుమతులు.వర్తించే ఇతర శాఖల అనుమతులు తప్పనిసరిగా ఉండాలి నీటి శుద్ధి ప్రక్రియ నిలవ ట్యాంకులు వాటర్ క్యాన్లు పరిశుభ్రత పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. అయితే ఎటపాక మండలంలోని నిర్వహిస్తున్న వాటర్ ప్లాంట్ లపై సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తున్నారా? నీటి నమూనాలను ప్రయోగశాలకు పంపించి నాణ్యత పరీక్షిస్తున్నారా? ణుణా స్థాయిలను పరిశీలిస్తున్నారా? అన్న ప్రశ్నలకు సమాధానం రావాల్సి ఉంది.

అధికారుల పర్యవేక్షణ ఎక్కడ?

వాటర్ ప్లాంట్ నిర్వహణపై ఫుడ్ సేఫ్టీ అధికారులు సంబంధిత గ్రామపంచాయతీ అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టాల్సిన అవసరం ఉంది అనుమతులు లేని ప్లాంట్లు ఉంటే గుర్తించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలి..

ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని అధికారులు తక్షణమే స్పందించి సమగ్ర.తనిఖీలు నిర్వహించాలని స్థానికులు కోరుతున్నారు. ప్రజల ఆరోగ్యమే ప్రథమ ప్రాధాన్యత కావాలి. వాటర్ ప్లాంట్ల నిర్వహణలో నిర్లక్ష్యానికి తావు లేకుండా. అధికారులు చర్యలు తీసుకోవాలి

వి ఆర్ పురం మండల పరిషత్ కొత్త సారధులు.....

- MPP గా. గొంది చంద్రయ్య. వైస్ MPP.. కారం సుందరయ్య





మన ప్రజావాణి. నవంబర్ 19. వీఆర్ పురం మండలం. పోలవరం జిల్లా చింతూరు డివిజన్ వీఆర్ పురం మండలం మండల అభివృద్ధికి కృషి చేస్తాం. MPP.- వైస్ ఎంపిపి. మండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధికి ప్రజా సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని ఎంపీపీ గొంది చంద్రయ్య వైస్ ఎంపీపీ కారం సుందరయ్య తెలిపారు. ప్రజలకు అవసరమైన తాగునీరు రహదారులు విద్యా వైద్యం పారిశుద్ధ్యం వంటి మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తామని పోలవరం ప్రాజెక్టు సంబంధించిన ఆర్ అండ్ ఆర్ స్టే ఎలివేషన్ అన్ని గ్రామాల్లో ప్యాకేజీ ఇచ్చే విధంగా సమస్యలు పరిష్కరిస్తామని పేర్కొన్నారు ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.ప్రజా ప్రతినిధులు అధికారులు గ్రామస్తుల సహకారంతో మండలాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని తెలిపారు.. గొంది చంద్రయ్య ఎంపీపీ. కారం సుందరయ్య వైస్ ఎంపీపీ అన్నారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు సిపిఎం పార్టీ నాయకులు పాల్గొన్నారు

మంథని ఫోటోగ్రాఫర్ కు అంతర్జాతీయ గుర్తింపు

మన ప్రజావాణి. మంథని ప్రతినిధిమంథని పట్టణానికి చెందిన ప్రముఖ ఫోటోగ్రాఫర్, రవి వర్మ ఫోటో స్టూడియో యజమాని తూర్పాటి సత్యనారాయణకు అంతర్జాతీయ స్థాయిలో అరుదైన గుర్తింపు లభించింది.ఫ్రాన్స్, ఇటలీ, మొనాకో దేశాల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిష్టాత్మక రామోగే ఫోటో కాంటెస్ట్ 2026 – ది మ్యాన్ అండ్ ది సీ పోటీలో ఆయన తీసిన బోండా మహిళ తాగుతోంది అనే ఫోటోకు ప్రత్యేక ప్రస్తావన లభించింది. ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాల నుంచి వేలాది మంది ఫోటోగ్రాఫర్లు పంపిన ఫోటోలలో సత్యనారాయణ ఫోటో అంతర్జాతీయ జ్యూరీని ఆకట్టుకుంది. సముద్రంతో మనిషికి



ఉన్న అనుబంధాన్ని, గిరిజన మహిళ జీవన విధానాన్ని ఆయన తన కెమెరాలో అద్భుతంగా బంధించారని నిర్వాహకులు ప్రశంసించారు. ఈ అవార్డు ప్రధానోత్సవం డిసెంబర్ 4, 2026న మొనాకోలోని ప్రపంచ ప్రసిద్ధ ఓషనోగ్రాఫిక్ మ్యూజియంలో జరగనుంది. ఈ వేడుకలో అంతర్జాతీయ జ్యూరీ సభ్యులు పాల్గొని విజేతలను సత్కరించనున్నారు. అనంతరం కాక్టెయిల్ పార్టీ నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా తూర్పాటి సత్యనారాయణ మాట్లాడుతూ... మంథని లాంటి చిన్న పట్టణం నుంచి అంతర్జాతీయ వేదికపై గుర్తింపు రావడం ఎంతో సంతోషంగా ఉందని, ఇది తెలంగాణ ఫోటోగ్రాఫర్లందరికీ గర్వకారణమని అన్నారు. మంథని పట్టణ ప్రజలు, ఫోటోగ్రాఫర్లు, జర్నలిస్టులు, ప్రజా ప్రతినిధులు సత్యనారాయణకు అభినందనలు తెలియజేశారు.

డోర్నకల్‌లో ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

- ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు



డోర్నకల్, నవంబర్ 19: (ప్రజావాణి) మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మున్సిపల్ కేంద్రంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారత మాజీ ప్రధాని, దివంగత ఇందిరా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కాల సుమేర్ జైన్, మున్సిపల్ చైర్‌పర్సన్ కొండేటి రాజకుమారి హరినాథ్, వైస్ చైర్‌పర్సన్ మాదా లావణ్య శ్రీనివాస్ ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఇందిరా గాంధీ దేశ ప్రధానిగా అందించిన సేవలను, దేశ అభివృద్ధి కోసం ఆమె చేపట్టిన కార్యక్రమాలను స్మరించుకున్నారు.

దేశ ఐక్యత, సమగ్రత కోసం ఆమె చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆమె ఆశయాలను కొనసాగిస్తూ ప్రజాసేవలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు, గారే రమేష్, మల్లం ప్రవీణ అనిల్, ప్రమీల రమేష్, నవీన్, రాంకోటి, వీరన్న,సువర్ణ హరికృష్ణ, కో ఆప్షన్ సభ్యులు శీలం భాగ్యలక్ష్మి శ్రీనివాస్, ఖాదర్ బాబా, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ ఎస్ వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపాలిటీ చైర్మన్ వీరన్న, పట్టణ కాంగ్రెస్ నాయకులు .రెడ్డబోయిన శంకర్, ఏపూరి రమణయ్య, సౌడం మహేష్, ప్రవీణ్ బాబు, నంద,మున్నా,తార సింగ్,వినోద్, రాము,సర్వయ్య,లక్ష్మణ్,గోపి,భద్రం,ఫరిద్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బాలల శాస్త్రీయ ఆలోచనలే దేశ ప్రగతికి పునాదులు

- రాష్ట్ర స్థాయి జ్యూరీ సభ్యులు డాక్టర్ పి.వి. కృష్ణారెడ్డి
- స్థానిక సమస్యలకు శాస్త్రీయ పరిష్కారాల అన్వేషణే బాలల సైన్స్ కాంగ్రెస్ ప్రధాన లక్ష్యం
- విజయవంతంగా ముగిసిన 32వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్--2026 జిల్లా స్థాయి పోటీలు
- 18 పాఠశాలల నుంచి 75 మంది విద్యార్థుల భాగస్వామ్యం
- రాష్ట్ర స్థాయి పోటీలకు నాలుగు వినూత్న పరిశోధనా ప్రాజెక్టుల ఎంపిక

కడప : ప్రజావాణి నవంబర్ 19 విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, సృజనాత్మకత, పరిశోధనాసక్తిని పెంపొందించడంతో పాటు స్థానిక సమస్యలకు శాస్త్రీయ పరిష్కారాలను కనుగొనేందుకు జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ ఒక విశిష్ట వేదికగా నిలుస్తోందని రాష్ట్ర స్థాయి జ్యూరీ సభ్యులు, కడప ప్రభుత్వ పురుషుల కళాశాల (స్వయంప్రతిపత్తి) వృక్షశాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ పి.వి. కృష్ణారెడ్డి పేర్కొన్నారు.గురువారం కడపలోని జిల్లా సైన్స్ కేంద్రంలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 32వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్--2026 వైఎస్సార్ కడప జిల్లా స్థాయి పోటీలకు డాక్టర్ పి.వి. కృష్ణారెడ్డి, ప్రభుత్వ పురుషుల కళాశాల జంతుశాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ వై. సావిత్రి న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు.

పరిశోధనా దృక్పథంతోనే నూతన ఆవిష్కరణలు

ఈ సందర్భంగా డాక్టర్ పి.వి. కృష్ణారెడ్డి మాట్లాడుతూ, బాలల సైన్స్ కాంగ్రెస్ కేవలం శాస్త్ర ప్రదర్శనలకు పరిమితం కాకుండా, విద్యార్థులను భావితర శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దే వినూత్న విద్యా ప్రక్రియ అని అభివర్ణించారు. విద్యార్థులు తమ పరిసరాల్లోని సమస్యలను గుర్తించడం, పరిశీలించడం, సమాచారాన్ని సేకరించడం, విశ్లేషించడం, ప్రయోగాత్మకంగా నిర్ధారించడం ద్వారా శాస్త్రీయ పరిష్కారాలను రూపొందించేందుకు ఈ



కార్యక్రమం దోహదపడుతుందన్నారు.

జిల్లాలోని 18 పాఠశాలలకు చెందిన 75 మంది విద్యార్థులు ప్రదర్శించిన పరిశోధనా ప్రాజెక్టులు వారి సృజనాత్మకతకు, శాస్త్రీయ ఆలోచనా సామర్థ్యానికి నిదర్శనంగా నిలిచాయన్నారు. ముఖ్యంగా వ్యర్థాల నిర్వహణ, పునరుత్పాదక ఇంధన వనరులు, పర్యావరణ పరిరక్షణ, సుస్థిర వ్యవసాయం వంటి అంశాలపై విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులు విశేషంగా ఆకట్టుకున్నాయని తెలిపారు.

ఉపాధ్యాయుల సమర్థవంతమైన మార్గదర్శకత్వం, నిరంతర ప్రోత్సాహం ద్వారా విద్యార్థుల్లో పరిశోధనా నైపుణ్యాలను పెంపొందించవచ్చని, నేటి బాలల శాస్త్రీయ ఆలోచనలే రేపటి భారతదేశ సాంకేతిక, ఆర్థిక, సామాజిక ప్రగతికి పునాదులుగా నిలుస్తాయని ఆకాంక్షించారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు నాలుగు ప్రాజెక్టుల ఎంపిక

జిల్లా సైన్స్ అధికారి లేబాక బాలాజీ, జిల్లా సైన్స్ సమన్వయకర్త డి.వి. సుబ్బానాయుడు, జిల్లా అకడమిక్ సమన్వయకర్త బి. గంగాధర, జిల్లా సైన్స్ కేంద్రం ఇన్‌ఛార్జ్ క్యూరేటర్ ఆర్. శ్రీనివాసులు రెడ్డి పర్యవేక్షణలో నిర్వహించిన ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన నాలుగు పరిశోధనా బృందాలను న్యాయనిర్ణేతలు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేశారు.

రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులు -- ప్రాజెక్టుల వివరాలు

1. నేచురల్ డిష్ వాషర్

విద్యార్థులు: సి. మహేష్ కుమార్, జి. జగదీష్ కుమార్

తరగతి: 9వ తరగతి



పాఠశాల: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రెడ్డివారిపల్లి మండలం: వీరబల్లి

2. బయో స్టిమ్యులెంట్ పెస్ట్ మైక్రో ఎన్‌క్యాప్సులేషన్

విద్యార్థులు: పి. సుమియ, వి. ఆరాధ్య

తరగతి: 9వ తరగతి

పాఠశాల: ఐడీపీఎస్, ప్రొద్దుటూరు

మండలం: చాపాడు

3. హైబ్రిడ్ గ్రీన్ ఎనర్జీ వెహికల్

విద్యార్థులు: డి. వరుణ్ తేజ్, అకిరా

తరగతి: 6వ తరగతి

పాఠశాల: పోదార్ ఇంటర్నేషనల్ స్కూల్, కడప

మండలం: కడప

4. ఫ్రమ్ వేస్ట్ టు వర్త్

విద్యార్థులు: ఎన్.వి. అవినాష్ రెడ్డి (7వ తరగతి), జి. ప్రదీప్ (6వ తరగతి)

పాఠశాల: శ్రీ నలంద స్కూల్

మండలం: సిద్ధవటం

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు మరింత పరిశోధనా స్ఫూర్తితో తమ ప్రాజెక్టులను మెరుగుపరుచుకొని, రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి వైఎస్సార్ కడప జిల్లా ఖ్యాతిని ఇనుమడింపజేయాలని న్యాయనిర్ణేతలు, నిర్వాహకులు ఆకాంక్షించారు.రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను, వారికి మార్గదర్శకత్వం వహించిన గైడ్ ఉపాధ్యాయులను జిల్లా విద్యాశాఖ అధికారి ప్రత్యేకంగా అభినందించారు.

రుద్రారం గ్రామంలో అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి

నారాయణఖేడ్ నియోజకవర్గం:(ప్రజావాణి) ఇంచార్జ్ మదుసుదన్

నారాయణఖేడ్: మండల పరిధిలోని రుద్రారం గ్రామంలో నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రూ.10 లక్షల ప్రభుత్వ నిధులతో నిర్మించిన మహిళా సమైక్య భవనాన్ని ప్రారంభించారు. మరో రూ.10 లక్షల నిధులతో నిర్మించిన సీసీ రోడ్డును సైతం ప్రారంభించి గ్రామ ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారు.అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న చేయూత పింఛన్ పథకం కింద అర్హులైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం పేదలు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, అర్హులైన నిరుపేదల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోందని తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తోందన్నారు.

మహిళలు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందేందుకు మహిళా సమైక్య సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, మహిళా



సమైక్య భవనం సంఘాల సమావేశాలు, ఇతర కార్యకలాపాలకు ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, సీసీ రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సదుపాయాలు తదితర అభివృద్ధి పనులను దశలవారీగా చేపడుతున్నామని తెలిపారు.



నారాయణఖేడ్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేస్తానని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ వినోద్ పాటిల్, గ్రామ సర్పంచ్ పులమ్మ సామెల్, శ్రీకాంత్ రెడ్డి, జనార్ధన్, మానూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల ప్రతినిధులు, అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

బహిరంగ సభకు భారీగా తరలివెళ్లిన కాంగ్రెస్ కార్యకర్తలు

- చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో భారీగా తరలింపు
- దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు
- పాతూరి వెంకటస్వామి గౌడ్

సిద్ధిపేట ప్రతినిధి (ప్రజావాణి) నవంబర్ 19సిద్ధిపేటలో గురువారం రోజున రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పాల్గొనున్న భారీ బహిరంగ సభకు దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో అక్బర్‌పేట-భూంపల్లి మండలం నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు.ఈ సందర్భంగా దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ మాట్లాడుతూ మాజీ



ప్రధాని ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్దిపేట వేదికగా ఇందిరమ్మ కుటుంబ బీమా పథకాన్ని ప్రారంభించడం జరుగుతుందన్నారు. రెండో విడత ఇందిరమ్మ చీరల పంపిణీకి శ్రీకారం చుట్టడం సంతోషకరమైన విషయమని అన్నారు.ప్రజా సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తు ప్రజాదరణ పొందుతున్న ప్రభుత్వం పై ప్రతిపక్ష నాయకులు జీర్ణించుకోలేక అసత్య ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కూతురు కుమారస్వామి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాలేటి సుమలత, నగరం లక్ష్మీ నరసవ్వ, ఆత్మ కమిటీ డైరెక్టర్ గాజుల రమేష్, జిల్లా కార్యదర్శి ఎల్లన్నగారి సురేందర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షురాలు తిప్పనబోయిన పుసవ్వ స్వామి, చిట్టాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు రెడ్డి బాల్ నర్సు, తీగల స్వామి గౌడ్, రాజమల్లు, బండి స్వామి గౌడ్, కూతురు సుమన్ తదితరులు పాల్గొన్నారు.

పెద్ద శంకరంపేట మండలంలో అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి

నారాయణఖేడ్ నియోజకవర్గం:-(ప్రజావాణి)ఇంచార్జ్ మదుసుదన్

శంకరంపేట: శంకరంపేట మండల పరిధిలోని పలు గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులను నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా శంకరంపేట పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించిన ప్రహరీ గోడను ప్రారంభించారు. అనంతరం అరెపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో రూ.10 లక్షలతో నిర్మించిన ప్రహరీ గోడను ప్రారంభించారు.పాఠశాల విద్యార్థులతో ఆప్యాయంగా ముచ్చటించిన ఎమ్మెల్యే వారి చదువులు, పాఠశాలలో అందుతున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఉత్తలూరు



గ్రామంలో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించిన మహిళా సమైక్య భవనాన్ని ప్రారంభించారు. మహిళా సంఘాలు ఈ భవనాన్ని వినియోగించుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందడంతో పాటు సంఘటితంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో విద్యా సదుపాయాల మెరుగుదల, మహిళల ఆర్థిక సాధికారతకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం



ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి గ్రామాల్లో అభివృద్ధి పనులను దశలవారీగా చేపడుతున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమాల్లో స్థానిక కాంగ్రెస్ మండల నాయకులు ఆసురి మురళి పంతులు,నారా గౌడ్, ప్రజాప్రతినిధులు,మహిళా సంఘాల సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పలాస మండల పరిషత్ అధ్యక్షులుగా కుత్తుము రూపావతి లక్ష్మణ ప్రమాణ స్వీకారం చేశారు

- ఉపాధ్యక్షు రాలుగా పోలాకి శారదా ప్రమాణ స్వీకారం చేశారు..
- రెండోసారి ఉద్దానానికి దక్కిన ఎంపీపీ పదివి







పలాస ప్రజావాణి ప్రతినిధి పలాస మండల పరిషత్ అధ్యక్షురాలుగా కుత్తుమ రూపవతి లక్ష్మణ్ గురువారం రాజ్యాంగ బద్ధంగా ప్రమాణ స్వీకారం చేశారు. అలాగే ఉపాధ్యక్షు రాలుగా పోలాకి శారదా ప్రమాణ స్వీకారం చేశారు.ఎన్నికల అధికారి డాక్టర్ మట్ట రవికుమార్ ప్రమాణ స్వీకారం కార్యక్రమాన్ని నిర్వహించారు.
ఇటీవల స్థానిక సంస్థల ఎన్నికల్లో పలాస మండలంలో నీ 11, ప్రాదేశికాలకు ప్రభుత్వ ఆదేశాలపై అధికారులు ఎన్నికలు నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ మండల పరిషత్ అధ్యక్షులు గా కుత్తుము రూపావతి లక్ష్మణ ప్రమాణ స్వీకారం చేశారు.
ఉపాధ్యక్షురాలుగా పోలాకి శారద ప్రమాణ స్వీకారం చేశారు.
పలాస మండలములో నీ 11 ప్రాదేశిక స్థానాలకు గాను తొమ్మిది స్థానాలు తెలుగుదేశం పార్టీ కైవసం చేసుకుంది.
రెండు స్థానాలను వైకాపా దక్కించుకుంది.
రాజ్యాంగబద్ధంగా రాజ్యాంగ విధులను తప్పనిసరిగా నిర్వహిస్తానని పక్షపాతరహితంగా మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తానని ఎంపీపీ కుత్తుము రూపావతి లక్ష్మణ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపికైన ఎంపీటీసీలు బొడ్డపాడు ఎంపీటీసీ గా ఎం కుమార్ రాజ్, మాకన్నాపల్లి ప్రాదేశిక మెంబర్ గా కుత్తుము మాధవ రావు అలాగే బ్రాహ్మణతర్ల ఎంపీటీసీగా బమ్మిడి ఆనందరావు ఎన్నికయ్యారు,
రెంట్ కోట ఎంపీటీసీగా సవర కైలాసం,
పెదంచల ఎంపిటిసిగా పో లాకి శారద, కేదారిపురం ఎంపిటిసి గా ఆర్ ధనుంజయ్, గురుదాసుపురం ఎంపీటీసీగా కుత్తుం రూపవతి లక్ష్మణ్, లక్ష్మీపురం ఎంపీటీసీగా దువ్వాడ వనజాక్షి, లొద్ద భద్ర సోమేశ్వరరావు లు పాల్గొన్నారు.

సిద్ధిపేట జిల్లా దళిత జర్నలిస్ట్ ఫోరమ్ ప్రధాన కార్యదర్శిగా పాకాల జాకబ్

- తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు కాశపోగు జాన్,
- తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంకూరి డేవిడ్
- సిద్ధిపేట జిల్లా అధ్యక్షులు కర్రోళ్ల నవజీవన్





మద్దూరు నవంబర్19, ప్రజా వాణి,సంగారెడ్డి పట్టణంలోని జిల్లా పరిషత్ సమావేశపు మందిరంలో జరిగిన దళిత జర్నలిస్ట్ ఫోరమ్ రాష్ట్ర మహా సభలో దళిత జర్నలిస్ట్ ఫోరమ్ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శిగా రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు కాశపోగు జాన్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంకూరి డేవిడ్ ఆదేశాల మేరకు మద్దూరు మండలంలోని లద్నూర్ గ్రామానికి చెందిన జర్నలిస్ట్ పాకాల జాకబ్ ను నియమించినట్లు జిల్లా అధ్యక్షులు కర్రోళ్ల నవజీవన్ తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన పాకాల జాకబ్ మాట్లాడుతూ నా ఎన్నికకు కృషి చేసిన రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు జాన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంకూరి డేవిడ్, జిల్లా అధ్యక్షులు కర్రోళ్ల నవజీవన్ లకు కృతజ్ఞతలు తెలిపారు. దళిత జర్నలిస్ట్ ఫోరమ్ సంఘం బలోపేతానికి ఎల్లవేళల కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు.. పలుచోట్ల నివాళులర్పించిన బండి రమేష్

- దేశ సమగ్రత, పేద ప్రజల సంక్షేమానికి ఇందిరాగాంధీ చేసిన సేవలు చిరస్మరణీయం -- బండి రమేష్





కూకట్‌పల్లి: నవంబర్ 19 (ప్రజావాణి)భారత మాజీ ప్రధానమంత్రి, భారతరత్న, ఉక్కు మహిళ స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి వేడుకలను కూకట్‌పల్లి నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొని ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అల్లాపూర్ డివిజన్‌లో డివిజన్ అధ్యక్షుడు వాజిద్ పాషా ఆధ్వర్యంలో, మూసాపేట్ విలేజ్ సమీపంలో డివిజన్ అధ్యక్షుడు సంతోష్ ఆధ్వర్యంలో, ఐజీ పురంలో అజీజ్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రిగా ఇందిరాగాంధీ దేశానికి అందించిన సేవలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు.
దేశ సమగ్రత, సమైక్యతను కాపాడటంతో పాటు పేద ప్రజల సంక్షేమం కోసం ఆమె తీసుకున్న సాహసోపేత నిర్ణయాలు దేశ చరిత్రలో ప్రత్యేక గుర్తింపు పొందాయని పేర్కొన్నారు. బ్యాంకుల జాతీయీకరణ, పేదరిక నిర్మూలన వంటి కీలక కార్యక్రమాలతో దేశ అభివృద్ధికి ఆమె చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు. ఇందిరాగాంధీ ఆశయాలు, ఆదర్శాలే స్ఫూర్తిగా కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమం, ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగుతోందని తెలిపారు.ఈ కార్యక్రమాల్లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, యువజన నాయకులు, మహిళా నాయకురాళ్లు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఇందిరాగాంధీకి ఘనంగా నివాళులర్పించారు.

నాగల్ గావ్ పాఠశాలలో బాలల దినోత్సవ ఘనంగా వేడుకలు స్వయం పాలన దినోత్సవం..

- గ్రామ సర్పంచ్ సునంద విజయ్ పటేల్ ఆధ్వర్యంలో



మన ప్రజావాణి జుక్కల్ ఆర్ సి ప్రతినిధి నవంబర్ 19కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలంలోని నాగల్గవ్ గ్రామ ప్రాథమిక పాఠశాలలో బుధవారం రోజున బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని స్వయం పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.. సర్పంచ్ సునంద విజయ్ పటేల్ అధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో చిన్నారులతో కలిసి బాలల దినోత్సవ వేడుకల్లో పాల్గొని, వారి సమస్యలు, అవసరాలు మరియు అభిప్రాయాలను అడిగి తెలుసుకోవడం జరిగింది.పిల్లల హక్కులు, విద్య, ఆరోగ్యం మరియు వారి ఉజ్వల భవిష్యత్తు కోసం గ్రామ పంచాయతీ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని సర్పంచ్ సునంద విజయ్ పటేల్ తెలియజేయడం జరిగింది. సర్పంచ్ సునంద విజయ్ పటేల్ చేతుల మీదుగా అనంతరం చిన్నారులకు బిస్కెట్ ప్యాకెట్లు మరియు చాక్లెట్లు పంపిణీ చేయడం జరిగింది. పిల్లల ముఖాల్లో చిరునవ్వులు చూడటం ఎంతో ఆనందంగా అనిపించింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సునంద విజయ్ పటేల్ మాట్లాడుతూ...నేటి బాలలే రేపటి భారత పౌరులు. వారి అభివృద్ధే మన గ్రామ అభివృద్ధి! బాలలందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు!సర్పంచ్ సునంద విజయ్ పటేల్ ఆర్థిక శుభాకాంక్షలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు.. అనిల్, ప్రధానోపాధ్యాయులు కోటగిరి బాలచంద్రం తదితరులు ఉపాధ్యాయుల బృందం విద్యార్థులు పాల్గొన్నారు..

ఆరుతడి పంటల సాగుపై రైతులకు అవగాహన

- నీటి లభ్యతకు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి: మండల వ్యవసాయ అధికారి శ్రీధర్





చిలుకూరు, నవంబర్ 19(ప్రజావాణి): చిలుకూరు మండలంలోని జెర్రిపోతులగూడెం, ఆచార్యులగూడెం గ్రామ పంచాయతీల పరిధిలో గురువారం మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో క్రాప్ డైవర్సిఫికేషన్ (పంటల వైవిధ్యీకరణ)పై రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి శ్రీధర్ మాట్లాడుతూ.. ఎల్‌నినో ప్రభావంతో లోటు వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నందున రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నీటి వనరులపై ఒత్తిడిని తగ్గించేందుకు వరి సాగు విస్తీర్ణాన్ని తగ్గించి, తక్కువ నీటితో పండించే పప్పుధాన్యాలు, నూనెగింజలు, చిరుధాన్యాల వంటి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని కోరారు.వ్యవసాయ విస్తరణ అధికారి చంద్రశేఖర్ మాట్లాడుతూ.. రైతులు ఒకే పంటపై ఆధారపడకుండా భూమి స్వభావం, నీటి లభ్యత, మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకోవాలని తెలిపారు. పంటల వైవిధ్యీకరణ, పంట మార్పిడి విధానాలను పాటించడం ద్వారా సాగు ఖర్చులు తగ్గించుకోవడంతో పాటు నేల సారాన్ని కాపాడుకోవచ్చని, తద్వారా మెరుగైన ఆదాయం పొందవచ్చని వివరించారు.రానున్న సాగు కాలంలో నీటిని పొదుపుగా వినియోగిస్తూ, ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులు ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులు సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి సంతోష్ రాముడు, ఉపసర్పంచ్ ఉద్దండు నారాయణ, రైతులు బొడ్డుపల్లి బిక్షం, సుదర్శన్ రెడ్డి, రామిరెడ్డి, శంకర్, మైలార్గెట్టి భద్రమ్మ, నారాయణమ్మ, మైలార్గెట్టి వీరయ్య, పెరబోయిన సక్కుబాయి, దుస్సా పున్నమ్మ, బొడ్డుపల్లి అక్కమ్మ, పరెల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ సేవలు చిరస్మరణీయం.. ఘనంగా 109వ జయంతి వేడుకలు

- కూకట్‌పల్లి బస్‌స్టాప్‌లో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు.. ప్రజలు, చిన్నారులు, పారిశుద్ధ్య కార్మికులకు మిఠాయిల పంపిణీ



కూకట్‌పల్లి, నవంబర్ 19:(ప్రజావాణి) భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రి, ఉక్కు మహిళ శ్రీమతి ఇందిరా గాంధీ 109వ జయంతి వేడుకలను కూకట్‌పల్లిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. కూకట్‌పల్లి బస్‌స్టాప్ వద్ద 249వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కావేటి నాగార్జున ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా బస్‌స్టాప్ వద్ద ప్రజలకు, సమీపంలోని పాఠశాల చిన్నారులకు మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం జీహెచ్ఎంసీ పారిశుద్ధ్య కార్మికులకు మిఠాయిలు అందజేసి వారి సేవలను అభినందించారు.
ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. దేశ ఐక్యత, సమగ్రత, అభివృద్ధి కోసం ఇందిరా గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ధైర్యసాహసాలతో ఎన్నో సవాళ్లను ఎదుర్కొని దేశానికి నాయకత్వం వహించిన ఆమె జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ప్రజాసేవ పట్ల ఆమెకు ఉన్న నిబద్ధత, దేశం కోసం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని అన్నారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వరరావు (జీవీఆర్), గొట్టుముక్కల జశ్వంత్ రావు, గూడెపు నాగరాజు, జ్యోతి, కృష్ణవేణి, గండి మల్లేష్, మేకల మహేష్, కొమ్ము బబ్బు, రాజు, సతీష్, వినయ్ గౌడ్, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.
కావేటి నాగార్జున అధ్యక్షుడు, 249వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ, కూకట్‌పల్లి.

అనుమతి తప్పనిసరి: ఎఫ్ఆర్ఓ ప్రతిమ..



పరిగి, నవంబర్ 19.(ప్రజావాణి): పరిగి నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులలో భాగంగా, రేడియల్ రోడ్డు విస్తరణ సమయంలో రహదారికి ఇరువైపులా ఉన్న చెట్లను తొలగించాలంటే అటవీ శాఖ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ (ఎఫ్ఆర్ఓ) ప్రతిమ స్పష్టం చేశారు. ఈ మేరకు గురువారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. ?పట్టా పంట పొలాల్లోనైనా, ప్రైవేట్ పరిసరాల్లోనైనా, మరే ఇతర ప్రాంతాల్లోనైనా అలాగే ప్రభుత్వ, అటవీ భూములలో ముందస్తు అనుమతులు లేకుండా చెట్లను నరికివేయడం అటవీ చట్టం ప్రకారం తీవ్రమైన నేరమని ఆమె హెచ్చరించారు. నిబంధనలకు విరుద్ధంగా, అనుమతులు లేకుండా చెట్లను తొలగించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు భారీ జరిమానా విధించడం జరుగుతుందని ఎఫ్ఆర్ఓ ప్రతిమ తెలియజేశారు. కాబట్టి సంబంధిత కాంట్రాక్టర్లు, ప్రజలు అటవీ శాఖ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని ఆమె సూచించారు.

చిన్నారి గుండెలపై పెనుభారం.. ఆదుకున్న అర్వనపల్లి!

- అనారోగ్యంతో తండ్రి మృతి.. అనాథలుగా మారిన ఇద్దరు చిన్నారులు.
- మానవత్వం చాటుకున్న గ్రామస్తులు.. 50 వేల విరాళం సేకరణ.
- చిన్నారుల పేరిట ఫిక్స్‌డ్ డిపాజిట్.. ప్రభుత్వ సాయం కోసం ఎదురుచూపులు.









కేసముద్రం నవంబర్ 19,ప్రజావాణి.ఆ ఇంట్లో నిన్నటి వరకు తండ్రి నీడ ఉండేది.. రెక్కాడితే కానీ డొక్కాడని నిరుపేద కుటుంబమైనా, ఆ తండ్రి ప్రేమలో ఆ ఇద్దరు చిన్నారులు ఎంతో ఆనందంగా ఉండేవారు. కానీ విధి ఆ చిన్నారి మనసులపై కక్ష గట్టింది. గత కొద్దికాలంగా అనారోగ్యంతో పోరాడుతున్న అర్వనపల్లి గ్రామానికి చెందిన తిరునగిరి శ్రీధర్ స్వామి, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఈ నెల 17వ తేదీ రాత్రి తుదిశ్వాస విడిచారు. ఇంటి పెద్ద దిక్కు కోల్పోవడంతో ఆ కుటుంబం ఒక్కసారిగా రోడ్డున పడింది.
కన్నీరు పెట్టించిన చిన్నారుల రోదన!
తండ్రి మరణ వార్త విని కుమార్తె లహరిక, కుమారుడు శివశర్మ గుండెలవిసేలా రోదించడం చూసి గ్రామస్తుల కళ్లు చెమర్చాయి. ఏం జరిగిందో పూర్తిగా తెలియని ఆ పసిప్రాయంలోనే తండ్రిని కోల్పోయిన ఆ చిన్నారుల భవిష్యత్తు ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది. కనీసం అంత్యక్రియలు కూడా నిర్వహించలేని దయనీయ స్థితిలో ఆ కుటుంబం ఉండటం గ్రామస్తులను తీవ్రంగా కలచివేసింది.
కులమతాలకు అతీతంగా కదిలిన మానవత్వం!
ఈ విషాద సమయంలో ఆ నిరుపేద కుటుంబానికి అండగా నిలవాలని అర్వనపల్లి గ్రామ పెద్దలు, యువకులు, స్థానికులు కులమతాలకు అతీతంగా ఒక్కటయ్యారు. శ్రీధర్ స్వామి అంతిమయాత్రకు పెద్ద ఎత్తున తరలిరావడమే కాకుండా, ఇంటింటికీ తిరిగి ఆర్థిక సాయం సేకరించారు. గ్రామస్తులంతా తమకు తోచినంత సాయం చేయడంతో మొత్తం 50,000 నగదు సమకూరింది. ఈ మొత్తాన్ని ఆ ఇద్దరు చిన్నారుల (లహరిక, శివశర్మ) భవిష్యత్తు అవసరాల కోసం వారి పేర్ల మీద బ్యాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయాలని గ్రామస్తులు గొప్ప నిర్ణయం తీసుకున్నారు.గ్రామస్తులు తమ వంతు బాధ్యతగా 50 వేలు అందించి మానవత్వం చాటుకున్నప్పటికీ, ఆ ఇద్దరు చిన్నారుల చదువు, పోషణకు ఇది ఏమాత్రం సరిపోదు. కావున జిల్లా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ఈ నిరుపేద కుటుంబానికి ప్రభుత్వ పరంగా అందాల్సిన సంక్షేమ పథకాలు, ఆర్థిక భరోసా కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు. అలాగే మనసున్న దాతలు ముందుకొచ్చి ఆ చిన్నారుల భవిష్యత్తుకు అండగా నిలవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

శాయంపేట మండల కేంద్రంలో ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

● కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి



ప్రజావాణి శాయంపేట మాజీ ప్రధానమంత్రి, ఉక్కు మహిళ, భారతరత్న ఇందిరా గాంధీ ఆశయాలు నేటికీ దేశ ప్రజలకు స్ఫూర్తిదాయకం ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకుని గురువారం శాయంపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బుచ్చిరెడ్డి మాట్లాడుతూ.. దేశ సమగ్రత, సమైక్యత, అభివృద్ధి కోసం ఇందిరా గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఆమె తీసుకున్న నిర్ణయాలు దేశ చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నాయని పేర్కొన్నారు. దేశంలో ఎన్నో సవాళ్లు ఎదురైనా ధైర్యంగా నిర్ణయాలు తీసుకుంటూ భారతదేశాన్ని ప్రపంచ దేశాల వరసన నిలబెట్టేందుకు కృషి చేసిన గొప్ప నాయకురాలు ఇందిరా గాంధీ అని అన్నారు. ఆమె చూపిన మార్గంలో నేటి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పయనిస్తూ ప్రజాసేవకు అంకితం కావాలని పిలుపునిచ్చారు. ఇందిరమ్మ స్ఫూర్తితో కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులుబికుసుమ శరత్ బాసనీ ప్రకాష్ చిందం రవి నిమ్మల రమేష్ మారపల్లి కట్టయ్య శంకరాచారి మారేపల్లి రాజు ఏరుకొండ శంకర్ రఫీ బూర రమేష్ బాసని రవి ప్రపంచ రెడ్డి రాజేందర్ కోల శీను పత్తి శీను తదితరులు పాల్గొన్నారు

యువత ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడంతో పాటు నైపుణ్యాలతో స్వయం ఉపాధి పొందాలి

● ఐటీడీఏ పీఓ లెనిన్ వత్సల్ టోప్పో

ఏటూరునాగారం, నవంబర్ 19,ప్రజావాణి:



గిరిజన, గ్రామీణ ప్రాంతాల యువతకు ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలతో పాటు నైపుణ్యాభివృద్ధి ద్వారా స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఐటీడీఏ ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఐటీడీఏ పీఓ లెనిన్ వత్సల్ టోప్పో తెలిపారు. గురువారం ఏటూరునాగారం మండల కేంద్రంలోని యూత్ ట్రైనింగ్ సెంటర్ ను ఆకస్మికంగా సందర్శించిన ఆయన, అక్కడ నిర్వహిస్తున్న పోటీ పరీక్షల శిక్షణ, స్కిల్ ట్రైనింగ్ కోర్సులను పరిశీలించారు.

పిసి ఎస్సై అభ్యర్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ:

వై టి సి లో పోలీస్ కానిస్టేబుల్ సబ్ ఇన్‌స్పెక్టర్ ప్రిలిమినరీ పరీక్షలకు శిక్షణ పొందుతున్న అభ్యర్థులతో పీఓ ముఖాముఖి నిర్వహించారు. వారి పరీక్షల సన్నద్ధత, శిక్షణ విధానం, చదువులో పురోగతి గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పోటీ పరీక్షలకు సంబంధించిన స్టడీ మెటీరియల్‌ను అభ్యర్థులకు పంపిణీ చేశారు.

అభ్యర్థులు స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకొని పట్టుదలతో చదవాలని, ప్రభుత్వ ఉద్యోగాలు సాధించేందుకు నిరంతర సాధన చేయాలని సూచించారు. పోటీ పరీక్షల్లో విజయం సాధించాలంటే క్రమశిక్షణ, సమయపాలన, ఆత్మవిశ్వాసం ఎంతో అవసరమని పేర్కొన్నారు. సమయాన్ని వృథా చేయకుండా చదువుపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రభుత్వ ఉద్యోగం సాధించడం ద్వారా తల్లిదండ్రుల కలలను నిజం చేయాలని అభ్యర్థులకు పీఓ సూచించారు.

స్కిల్ ట్రైనింగ్ కోర్సుల పరిశీలన:

అనంతరం వై టి సి లో నిర్వహిస్తున్న నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను పీఓ పరిశీలించారు. డొమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్, సి ఆర్ ఎం బ్యూటీషియన్, టైలరింగ్ కోర్సులకు సంబంధించిన శిక్షణ తరగతులను సందర్శించి, శిక్షణ పొందుతున్న యువతీ యువకులతో మాట్లాడారు. వారి శిక్షణ, అభ్యాస విధానం, ప్రాయోగిక పరిజ్ఞానం గురించి వివరాలు తెలుసుకున్నారు.

శిక్షణార్థులు తమకు అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని నైపుణ్యాలను పెంపొందించుకోవాలని, శిక్షణ పూర్తయిన అనంతరం ఉద్యోగ, స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. శిక్షణ కార్యక్రమాలు కేవలం తరగతులకే పరిమితం కాకుండా, అభ్యర్థులకు వృత్తిపరమైన నైపుణ్యాలు, ఉపాధి సాధించే సామర్థ్యాన్ని పెంపొందించేలా ఉండాలని సంబంధిత సిబ్బందికి సూచించారు.

గ్రామీణ, గిరిజన ప్రాంతాల యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం అవసరమైన ప్రోత్సాహం అందిస్తోందని పీఓ తెలిపారు. యువతలో ఉన్న ప్రతిభను గుర్తించి, వారికి సరైన శిక్షణ, మార్గదర్శకత్వం అందించడం ద్వారా ఆర్థిక స్వావలంబన దిశగా ముందుకు తీసుకెళ్లేందుకు వైటిసి కీలక వేదికగా నిలవాలని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జేడీఎం కొండలరావు, ఏటీడీఓ అజయ్, వైటిసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నారాయణపురం,పాలేన్నారంలో భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమం

నారాయణపురం,నవంబర్ 19(ప్రజావాణి):



చిలుకూరు మండలం నారాయణపురం గ్రామం లోని రామాలయంలో అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమం గురువారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. వీరభద్రయ్య గురుస్వామి, మహాలక్ష్మయ్య గురూజీ ఆధ్వర్యంలో మొత్తం 74 మంది అయ్యప్ప స్వాములు ఇరుముడులు ధరించి స్వామివారి దీక్షా నియమాలను పాటిస్తూ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు అయ్యప్ప స్వాములకు ఆశీర్వాదాలు అందించగా,స్వాముల కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. భక్తి పాటలు, స్వామివారి నామస్మరణ, దేవుని ప్రసాదాల పంపిణీతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక సందడిని సంతరించుకున్నాయి. భక్తుల జయజయధ్వానాల మధ్య ఇరుముడి కార్యక్రమం వైభవంగా సాగింది.

ప్రజా సేవలో ఆదర్శం.. సర్పంచ్ రవినాయక్!

■ బిచ్యనాయక్ తండాలో లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ.

■ ప్రభుత్వ పథకాలను గడపగడ పకూ చేరవేస్తున్న సర్పంచ్ వాంగుడోతు రవి నాయక్ .

■ ఇలాంటి నాయకుడు మా అదృష్టమంటున్న గ్రామస్తులు.

కేసముద్రం నవంబర్, 19.ప్రజావాణి.



అధికారం అంటే కేవలం హోదా కాదు, ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకునే బాధ్యత అని నిరూపిస్తున్నారు కేసముద్రం మండలంలోని బిచ్యనాయక్ తండా గ్రామపంచాయతీ సర్పంచ్ రవినాయక్ వాంకుడోత్. గ్రామాభివృద్ధితో పాటు పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ఆయన, తాజాగా గ్రామపంచాయతీ పరిధిలోని అర్హులైన లబ్ధిదారులకు సామాజిక భద్రతా పింఛన్లను స్వయంగా పంపిణీ చేశారు.

ప్రభుత్వ సంక్షేమమే లక్ష్యంగా..!

ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి ఒక్క పథకం, సహాయం అర్హులైన పేదలకు నేరుగా అందేలా రవినాయక్ నిరంతరం కృషి చేస్తున్నారు. పింఛన్ల పంపిణీ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గ్రామంలోని వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు ఏ ఒక్కరూ ఇబ్బంది పడకూడదన్నదే నా లక్ష్యం. ప్రభుత్వం అందిస్తున్న ప్రతి సహాయాన్ని ప్రజల దృష్టికి తీసుకెళ్లి, వారికి అండగా నిలబడతాను అని భరోసా ఇచ్చారు.నిత్యం ప్రజల మధ్యే ఉంటూ, వారి బాగోగులు చూసుకుంటున్న సర్పంచ్ తీరుపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఏ సమస్య వచ్చినా తమ ఇంటి బిడ్డలా స్పందిస్తూ పరిష్కరిస్తున్నారని కొనియాడారు. ఇలాంటి మంచి మనసున్న సర్పంచ్ మా గ్రామానికి దొరకడం మా అదృష్టం అంటూ లబ్ధిదారులు ఆనందంతో దీవించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు మరియు స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పాఠశాల విద్యార్థులకు సీపీఆర్‌పై అవగాహన కార్యక్రమం



ఆచార్యులగూడెం,నవంబర్ 19 (ప్రజావాణి): చిలుకూరు మండలంలోని జెడ్పీహెచ్ఎస్ ఆచార్లగూడెం పాఠశాలలో గురువారం విద్యార్థులకు సీపీఆర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గుండె అకస్మాత్తుగా పనిచేయడం ఆగిపోయినప్పుడు బాధితులకు అందించాల్సిన అత్యవసర ప్రథమ చికిత్సపై విద్యార్థులకు వివరించారు. సీపీఆర్ చేసే విధానం, అత్యవసర సమయాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. ప్రత్యేకంగా రూపొందించిన నమూనా బొమ్మ (మానికిన్) సహాయంతో సీపీఆర్ చేసే విధానాన్ని శిక్షకురాలు ప్రాయోగికంగా ప్రదర్శించారు.విద్యార్థులు ఆసక్తిగా పాల్గొని ప్రాణాలను కాపాడే ఈ ముఖ్యమైన నైపుణ్యంపై అవగాహన పొందారు. సకాలంలో స్పందించి సరైన ప్రథమ చికిత్స అందించడం ద్వారా విలువైన ప్రాణాలను కాపాడవచ్చని నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు హనుమంతరావు మాట్లాడుతూ.. “సకాలంలో స్పందన -- ఒక నిండు ప్రాణానికి రక్షణ” అని పేర్కొన్నారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సామాజిక బాధ్యత, సేవాభావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. కార్యక్రమంలో శిక్షకురాలు విజయదుర్గ, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

బ్యాంకులు జాతీయం ఇందిరా గాంధీ ఘనత

● కాంగ్రెస్ మండల అధ్యక్షులు అశోక్ గౌడ్

ప్రజావాణి,ఇనుగుర్తి: అధిక వడ్డీల అప్పుల నుంచి పేదలను కాపాడడానికి ఇందిరాగాంధీ బ్యాంకులను జాతీయకరణ చేసిందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బైరు అశోక్ గౌడ్ అన్నారు.మండల కేంద్రం ఇనుగుర్తిలో ఇందిరా గాంధీ జయంతి వేడుక కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ తొలి ప్రధానిగా దేశాన్ని ఎన్నో సమస్యల నుంచి గట్టెక్కించిన ఘనత ఇందిరాగాంధీదేనన్నారు.భారతదేశ అభివృద్ధికి నిరంతరం కృషి చేశారని కొనియాడారు.ఇందిరమ్మ రాజ్యం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో ఎన్నో ప్రజాసంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు.



ఇందిర కుటుంబ బీమా హర్షనీయం..

స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జన్మదినం పురస్కరించుకొని ప్రభుత్వం ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రారంభించడం హర్షనీయమని అశోక్ గౌడ్ అన్నారు.ఈ పథకంతో కుటుంబంలో మరణం సంభవిస్తే రూ.5 లక్షలు అందుతాయన్నారు.గతంలో కేవలం రైతు బీమా పేరుతో రైతులకే వర్తించే పథకాన్ని ముఖ్యమంత్రి రైతులతో పాటు భూమిలేని పేదలు,వ్యవసాయ కూలీలు ఉపాధి కూలీలు బడుగు బలహీన వర్గాల వారందరికీ వర్తించేలా పథకాన్ని ప్రవేశపెట్టడం సంతోషదాయకమన్నారు. కార్యక్రమంలో సర్పంచి ల ఫోరం మండల అధ్యక్షులు తమ్మడపల్లి కుమార్, వివిధ గ్రామాల సర్పంచులు చిన్ని వెంకన్న,భూక్య లక్ష్మీ వెంకన్న,రావుల మల్లేశం గౌడ్,కూరెల్లి సతీష్, గంజి రాజేందర్ రెడ్డి,జనార్ధన్,ఏఎంసి డైరెక్టర్ కొట్టం రాము,కొనతం ప్రభాకర్,నడ్దునూరి ప్రశాంత్, నాగెల్లి సుదీర్,చీకటి అశోక్,సలీం రామ్ తదితరులు పాల్గొన్నారు.

కీతవారిగూడెంకు 79 పింఛన్లు మంజూరు

● మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రత్యేక చొరవతో అర్హులకు ఆర్థిక భరోసా

● లబ్ధిదారులకు పింఛన్ మంజూరు పత్రాల పంపిణీ



గరిడేపల్లి, నవంబర్ 19 (ప్రజావాణి): పేదల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అర్హులైన పేదలకు అండగా నిలుస్తోందని మరోసారి నిరూపించింది. రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రత్యేక చొరవతో గరిడేపల్లి మండలం కీతవారిగూడెం గ్రామానికి 79 ఆసరా, చేయూత పింఛన్లు మంజూరయ్యాయి.

భారత మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా హుజూర్‌నగర్ పట్టణంలోని కౌండిన్య ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, తాటి గీత కార్మికులు తదితర అర్హులైన లబ్ధిదారులకు పింఛన్ మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్వయంగా పలువురు లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు.కీతవారిగూడెం గ్రామానికి మంజూరైన 79 పింఛన్లలో కొంతమంది లబ్ధిదారులకు మంత్రి చేతుల మీదుగా పత్రాలు అందగా, మిగిలిన వారికి గరిడేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్.కె. చాంద్ మియా చేతుల మీదుగా పంపిణీ చేశారు. గ్రామానికి ఒకేసారి 79 పింఛన్లు మంజూరు కావడంతో లబ్ధిదారులు, గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ ప్రధాన కార్యదర్శి నరసింగ్ వెంకటేశ్వర్లు, గుండు శ్రీను, ఎస్.కె. మస్తాన్, గ్రామ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ తమకు పింఛన్లు మంజూరు చేయడంలో ప్రత్యేక చొరవ చూపిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి, పంపిణీ కార్యక్రమంలో సహకరించిన ఎస్.కె. చాంద్ మియాకు కృతజ్ఞతలు తెలిపారు.పింఛన్ అనేది కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదు.. వృద్ధాప్యంలో ఉన్నవారికి భరోసా, వితంతువులకు అండ, దివ్యాంగులకు ఆత్మగౌరవంతో జీవించే అవకాశం. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఈ కార్యక్రమం చాటిచెప్పింది.

మంగపేట పుష్కర ఘాట్ అభివృద్ధి పనులు నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత గడువులో పూర్తి చేయాలి: ఐటీడీఏ పీఓ లెనిన్ వత్సల్ టోప్పో

● గోదావరి పుష్కర ఘాట్‌ను సందర్శించి ప్రతిపాదిత అభివృద్ధి, భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన పీవో.

ఏటూరునాగారం, నవంబర్ 19,ప్రజావాణి:మంగపేట గోదావరి పుష్కర ఘాట్ వద్ద చేపట్టనున్న అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్దేశిత ప్రభుత్వ షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయాలని ఐటీడీఏ పీఓ లెనిన్ వత్సల్ టోప్పో సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం మంగపేట పుష్కర ఘాట్‌ను సందర్శించిన ఆయన, అక్కడ చేపట్టాల్సిన పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులతో సమీక్షించారు.

ఈ సందర్భంగా పుష్కర ఘాట్ వద్ద పాత ట్యాపులు, పంపులు, 25 హెచ్‌పీ మోటార్లు, విద్యుత్ పరికరాలు, పైప్‌లైన్ల తొలగింపు, అవసరమైన కొత్త ఏర్పాట్లు, ఇన్‌ఫిల్ట్రేషన్ బావుల నిర్మాణం, ఇసుక తొలగింపు, బోట్లకు ఆన్‌లైన్ క్లోరినేషన్, ఘాట్ పరిసరాల్లో క్లోరినేషన్ వంటి పనుల వివరాలను పరిశీలించారు.

అలాగే మహిళల కోసం తాత్కాలిక దుస్తులు మార్చుకునే గదుల ఏర్పాటు, నది ఎగువ, దిగువ ప్రాంతాల్లో చెక్క బారికేడ్లు, ఐరన్ మెష్ బారికేడ్ల ఏర్పాటు, గోదావరి నదిపై క్రాస్ బండ్ నిర్మాణం వంటి పనులను పరిశీలించి, వాటి అమలు ప్రణాళికపై సంబంధిత అధికారులతో చర్చించారు.



పుష్కర ఘాట్‌కు వచ్చే భక్తులు, సందర్శకుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని పీఓ సూచించారు. తాగునీరు, పరిశుభ్రత, క్లోరినేషన్, బారికేడ్లు, మహిళలకు అవసరమైన సౌకర్యాల ఏర్పాటులో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు. ప్రతి పనిలో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ, ప్రభుత్వ షెడ్యూల్ ప్రకారం నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని, పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు ఆదేశించారు.



పుష్కర ఘాట్ అభివృద్ధి పనులు ప్రజలకు, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేలా ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని పీఓ లెనిన్ వత్సల్ టోప్పో సూచించారు.

రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయం

● నడికూడలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి





నడికూడ: రైతుల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. గురువారం నడికూడ మండల కేంద్రంలో మాదారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో రైతులకు కల్పించిన సౌకర్యాలను పరిశీలించారు. ధాన్యం విక్రయించేందుకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని, కొనుగోళ్ల ప్రక్రియను పారదర్శకంగా, సజావుగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తోందని తెలిపారు. సన్న వడ్లకు క్వింటాలుకు రూ.500 చొప్పున అదనపు బోనస్ అందిస్తూ రైతులకు ఆర్థిక భరోసా కల్పిస్తోందని పేర్కొన్నారు. రైతుల కష్టానికి తగిన ప్రతిఫలం అందించడంతో పాటు వ్యవసాయ రంగ అభివృద్ధికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని అన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ట్రక్ పార్క్ భూముల అమ్మకాన్ని నిలిపే వరకు పోరాటం ఆగదు!

- ప్రజా ప్రయోజనాల కోసం అన్ని రాజకీయ, వామపక్ష పార్టీల ఐక్య పోరాటం
- ఈ నెల 22, 23 తేదీల్లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు శాంతియుత నిరాహార దీక్ష





కూకట్‌పల్లి, నవంబర్ 19 (ప్రజావాణి):
కూకట్‌పల్లి ట్రక్ పార్క్ భూముల అమ్మకాన్ని నిలిపివేసే వరకు తమ పోరాటం ఆగదని వివిధ రాజకీయ పార్టీల నాయకులు స్పష్టం చేశారు. ప్రజల భవిష్యత్తు అవసరాల కోసం కేటాయించిన విలువైన భూములను వేలం వేయాలన్న కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.
గురువారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో సీపీఐ, సీపీఎం, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ, సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా, ఇతర రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో మేధ్చల్--మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి పి. సత్యం అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మాజీ మంత్రి హరీశ్ రావు, ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హాజరై ట్రక్ పార్క్ భూముల అమ్మకంపై తమ అభిప్రాయాలను వెల్లడించారు.ఈ సందర్భంగా సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గోవర్ధన్, సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సదానందం, సీపీఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్, సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఐలాపురం, రాజశేఖర్, జిల్లా కమిటీ సభ్యులు శంకర్, సంతోష్, లింగస్వామి, విజయ, సీపీఐ నాయకులు కృష్ణ, సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ నాయకులు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ, గతంలో రైతుల నుంచి సేకరించిన భూములను ప్రజా అవసరాల కోసం కేటాయించారని, ఇప్పుడు వాటిని వేలం వేయడం ఎంతమాత్రం సమంజసం కాదని ఆవేదన వ్యక్తం చేశారు. కూకట్‌పల్లి ప్రాంతంలో జనాభా రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో భవిష్యత్తు తరాలకు పార్కులు, మౌలిక సదుపాయాలు, ఇతర ప్రజా అవసరాల కోసం ఈ భూములు ఎంతో కీలకమని పేర్కొన్నారు.ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకుని ట్రక్ పార్క్ భూములను ప్రజా ప్రయోజనాలకే వినియోగించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 22, 23 తేదీల్లో శాంతియుత నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు మాధవరం కృష్ణారావు ప్రకటించారు. ఈ పోరాటానికి సీపీఎం, సీపీఐ, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ, సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా తదితర పార్టీలు మద్దతుగా నిలవనున్నాయి.ట్రక్ పార్క్ భూములు ఎవరి వ్యక్తిగత ప్రయోజనాల కోసమో కాదని, ప్రజల భవిష్యత్తు అవసరాల కోసం కాపాడాల్సిన ఆస్తులని నాయకులు పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రజాభిప్రాయాన్ని గౌరవించి భూముల వేలం ప్రక్రియను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ప్రజా ప్రయోజనాల కోసం అన్ని పార్టీలు ఐక్యంగా ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తాయని, భూముల అమ్మకాన్ని అడ్డుకునే వరకు పోరాటం కొనసాగిస్తామని నాయకులు స్పష్టం చేశారు.

ఇథనాల్ ఫ్యాక్టరీ రద్దు కోరితే అరెస్టులా?

- ప్రజల సమస్యను సీఎం దృష్టికి తీసుకెళ్లకుండా అడ్డుకోవడం సరికాదు
- సీపిఎం మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్



బెజ్జంకి,నవంబర్ 19 (ప్ర జా వాణి) ఇథ నాల్ ఫ్యాక్టరీని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిద్దిపేటలో సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభకు నిరసన తెలిపేందుకు బయలుదేరిన సీపీఎం నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. గురువారం బెజ్జంకి నుంచి బయలుదేరిన నాయకులను రేగులపల్లి రాజీవ్ రహదారి వద్ద పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఇథనాల్ ఫ్యాక్టరీ రద్దు కోసం మండల ప్రజలు కొంతకాలంగా నిరసనలు, ధర్నాలు చేస్తున్నా ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. సీఎం సభలో ప్రజల సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలనే ఉద్దేశంతో నిరసనకు బయలుదేరినట్లు తెలిపారు.శాంతియుత నిరసనకు వెళ్తున్న నాయకులను అరెస్టు చేయడం సరికాదని, ఈ చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. వెంటనే ఇథనాల్ ఫ్యాక్టరీ ప్రతిపాదనను రద్దు చేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు బొమ్మిడి సాయికృష్ణ, భువనగిరి లింగం తదితరులు పాల్గొన్నారు.

హంగర్గ ఫారంలో ఘనంగా వాలీబాల్ టోర్నమెంట్

- యువతలో క్రీడా స్ఫూర్తికి నిషా డెకరేషన్ ప్రోత్సాహం.
- నాలుగు మండలాల యువకులతో హంగర్గ ఫారంలో హోరాహోరీ వాలీబాల్ పోటీలు.
- వాలీబాల్ ఫైనల్‌లో ఆసిఫ్ స్టార్ జట్టు విజయకేతనం.
- క్రీడలతో యువతలో సోదరభావం పెంపొందించాలి.
- సర్పంచ్ రజియా బేగం (ఫెరోజ్)



కోటగిరి/ప్రజావాణి:-గ్రామీణ ప్రాంత యువకులలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు,యువకుల మధ్య సోదరభావాన్ని పెంచే లక్ష్యంతో నిషా డెకరేషన్ సౌజన్యంతో నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజకవర్గంలోని పోతంగల్ మండలం హంగర్గ ఫారం గ్రామంలో గత రెండు రోజులుగా వాలీబాల్ టోర్నమెంట్ ను నైట్ సమయంలో విద్యుత్ కాంతుల మధ్య ఘనంగా నిర్వహించారు.ఈ పోటీల్లో కోటగిరి,పోతంగల్,రుద్రూర్,బీర్కూర్ మండలాలకు చెందిన యువకులు పెద్ద సంఖ్యలో టీముల వారిగా ఉత్సాహంగా పాల్గొన్నారు.రెండు రోజుల పాటు కొనసాగిన ఈ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ మంగళవారం ఉత్కంఠ భరితంగా సాగింది.ఫైనల్‌లో ఆసిఫ్ స్టార్ టీమ్,షారుక్ టీమ్ తలపడగా ఆసిఫ్ స్టార్ టీమ్ విజేతగా నిలిచింది.విజేత జట్టుకు రూ. 10 వేల నగదు బహుమతితో పాటు ట్రోఫీ, రన్నరప్ జట్టుకు రూ. 5 వేల నగదు బహుమతితో పాటు ట్రోఫీని అందజేశారు.ఈ సందర్భంగా హంగర్గ గ్రామ సర్పంచ్,నిషా డెకరేషన్ కరస్పాండెంట్ రజియా బేగం (ఫెరోజ్),కారేగాం సర్పంచ్ నరహరి సునీల్ మాట్లాడుతూ. గ్రామీణ ప్రాంత యువకుల్లో క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించేందుకు ఇలాంటి టోర్నమెంట్లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.క్రీడల ద్వారా యువత శారీరక దృఢత్వంతో పాటు క్రీడా నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవచ్చన్నారు. వివిధ మండలాల యువకులు ఒకే వేదికపై పోటీపడటం వల్ల పరస్పర పరిచయాలు,సోదర భావంపెంపొందుతాయని పేర్కొన్నారు. టోర్నమెంట్ విజయవంతానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కారేగాం సర్పంచ్ నరహరి సునీల్,హంగర్గ ఫారం గ్రామ ఉపసర్పంచ్ షేక్ గౌస్ పాషా,పోతంగల్ మండల కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షులు చాంద్ పాషా,వార్డు సభ్యులు బాబురావు,షాదుల్, మహబూబ్, టోర్నమెంట్ నిర్వాహకులు ఖలీద్,ఇస్మాయిల్ పటేల్, ఇఫ్తేకార్,జలీల్,జమీర్,గ్రామ పెద్దలు,వాలీబాల్ క్రీడాకారులు ,యువకులు,గ్రామస్థులు పాల్గొన్నారు

కార్యకర్తల కుటుంబాలను పరామర్శించిన డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు





నడికూడ: పార్టీ కార్యకర్తలకు, వారి కుటుంబాలకు అండగా ఉంటూ భరోసా కల్పించడమే నిజమైన నాయకత్వమని పరకాల నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ శాసనసభ అభ్యర్థి డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు అన్నారు.నడికూడ మండలంలోని వివిధ గ్రామాల్లో ఆయన పర్యటించి పార్టీ కార్యకర్తల కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. కష్టసుఖాల్లో పార్టీ కార్యకర్తలకు, వారి కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా కల్పిస్తూ వారికి మనోధైర్యాన్ని నింపారు.పార్టీ బలోపేతానికి కార్యకర్తలు చేస్తున్న కృషి అభినందనీయమని, కార్యకర్తలే పార్టీకి వెన్నెముక అని పేర్కొన్నారు. కార్యకర్తల సంక్షేమం, వారి కుటుంబాల బాగోగుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపడం ప్రతి నాయకుడి బాధ్యత అని తెలిపారు.ఈ కార్యక్రమంలో నడికూడ మండల అధ్యక్షుడు ఎరుకల దివాకర్, జాల ఇంద్రసేన రెడ్డి, సలుపల సురేష్, చెన్న రాజ్ కుమార్, డెంగు రఘు, డెంగు శివకృష్ణ, వెంగళ మనోజ్, పులిగిల్ల గ్రామానికి చెందిన కొండా సందీప్ తదితరులు పాల్గొన్నారు.

మడికొండ బాలికల గురుకులంలో ఘనంగా జోన్--4 స్థాయి సైన్స్ ప్రదర్శన ముగింపు

- విద్యార్థుల ఆవిష్కరణలు అద్భుతం -- జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పేయ్







మడికొండ, నవంబర్ 19 (ప్రజావాణి):
విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసి, శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని పెంపొందించడమే లక్ష్యంగా మడికొండలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, జూనియర్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన జోన్--4 స్థాయి మూడు రోజుల విజ్ఞాన ప్రదర్శన 'బ్రెయిన్ రైన్--2026' గురువారం ఘనంగా ముగిసింది.
పాఠశాల ప్రిన్సిపాల్ జి. జయశ్రీ ఆధ్వర్యంలో నవంబర్ 17 నుంచి 19 వరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాలకు చెందిన పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. ఆరు విభిన్న అంశాల్లో విద్యార్థులు రూపొందించిన వినూత్న నమూనాలు, శాస్త్రీయ ప్రయోగాలు, సాంకేతిక ఆవిష్కరణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పేయ్ విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులను పరిశీలించి వారి ప్రతిభను అభినందించారు. విద్యార్థుల ఆలోచనా విధానం, ప్రాజెక్టుల నాణ్యత పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. పర్యావరణ పరిరక్షణ, వాతావరణ మార్పులు, ఇంధన వనరుల పొదుపు వంటి అంశాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా సమాజానికి ఉపయోగపడే నూతన ఆవిష్కరణలు చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.
ఈ ప్రదర్శనలో కృత్రిమ మేధస్సు, రోబోటిక్స్, గణిత శాస్త్రంలోని రహస్యాలు, ఆధునిక ప్రపంచంలో గణితం వినియోగం, ఇంధన వనరుల పరిరక్షణ, భూమి పరిరక్షణ, సుస్థిర నగరాల నిర్మాణం వంటి అంశాలపై విద్యార్థులు తమ నమూనాలను ప్రదర్శించారు. వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు అతిథులు ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు.
ముగింపు వేడుకల్లో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. నృత్యాలు, కళా ప్రదర్శనలతో పాఠశాల ప్రాంగణం సందడిగా మారింది.
ఈ కార్యక్రమంలో డీఎస్ అరుణకుమారి, జోనల్ అధికారి అపర్ణ, పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయురాలు సంధ్యారాణి, పీఆర్‌టీయూ సంఘం అధ్యక్షులు మానకొండ రెడ్డి, వివిధ పాఠశాలల ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.మూడు రోజుల పాటు విజ్ఞాన వేదికగా సాగిన ఈ కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ జి. జయశ్రీ సమన్వయంతో విజయవంతంగా నిర్వహించడం పట్ల పలువురు అభినందించారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి, భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా ఎదిగేందుకు స్ఫూర్తినిచ్చిన ఈ విజ్ఞాన ప్రదర్శన విజయవంతంగా ముగిసింది.

చెక్ పోస్ట్ వద్ద ధాన్యం యొక్క ఫీజు చెల్లించాలి



కమాన్ పూర్, మన సమగ్ర ప్రజావాణి నవంబర్ 19. కమాన్ పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో గొల్లపల్లి వద్ద ఏర్పాటుచేసిన చెక్ పోస్ట్ వద్ద వరి,పత్తి గానీ వ్యవసాయ ఉత్పత్తులు తీసుకువెళ్లే తప్పకుండా ఫీజు చెల్లించి రసీదు తీసుకోవాలని ఏఎంసి కార్యదర్శి ఈర్ల సురేందర్ కోరారు.ఈ మేరకు గురువారం గొల్లపల్లి చెక్‌పోస్ట్ వద్ద పలు వాహనాలను ఆపి ఫీజును వసూలు చేశారు.కమాన్ పూర్, రామగిరి,ముత్తారం కు చెందిన రైతులు పత్తిని, మరియు వారి ధాన్యాన్ని పెద్దపల్లి జిల్లా కేంద్రానికి తరలించడం జరుగుతుందని వారు తప్పకుండా గొల్లపల్లి చెక్‌పోస్ట్ వద్ద ఫీజు చెల్లించి రసీదు పొందాలని సూచించారు.అలాగే రైతులు దళారులకు ఎటువంటి ధాన్యం ఇవ్వకూడదని ప్రభుత్వపరంగా కొనుగోలు చేసే వారికే ధాన్యం గాని పత్తి గానీ విక్రయించాలని సూచించారు. లారీల్లో వ్యాన్లలో టాటా ఏసీల్లో వరి కానీ పత్తి కానీ తీసుకెళ్లేవారు తప్పకుండా గొల్లపల్లి వద్ద ఆపి దాని యొక్క బరువు ప్రకారంగా ఫీజు చెల్లించాలని సూచించారు.రైతులకు గొల్లపల్లి పత్తి మిల్లులో సిసిఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని రైతులు అక్కడనే పత్తిని విక్రయించాలని ప్రభుత్వ మద్దతు ధర లభిస్తుందని సూచించారు.ఆయన వెంట జడల శ్రీనివాస్ ఉన్నారు.

స్వర్ణోత్సవ పోస్టర్ ఆవిష్కరణ.



కమాన్ పూర్,మన సమగ్ర ప్రజావాణి నవంబర్ 19.కమాన్ పూర్ మండల కేంద్రంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఈనెల 22 తారీకు ఆదివారం నాడు పెద్దపల్లి జిల్లాలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం 50 సంవత్సరాల స్వర్ణోత్సవాలు పోస్టర్ను కమాన్ పూర్ మండల కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్వర్ణోత్సవాల కమిటీ చైర్మన్ మామిడిపల్లి బాపయ్య, బొంకూరి మధు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మైస రాజేష్ స్వర్ణోత్సవాల కమిటీ కన్వీనర్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ పాల రాజేశం,కన్వీనర్ కుక్క అశోక్,స్వర్ణోత్సవాల సమన్వయకర్త పొన్నగంటి రాజనర్సు,కో కన్వీనర్ నక్క శంకర్,జిల్లా నాయకులు కమాన్ పూర్ మండల ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు దాసం సురేందర్,ప్రెసిడెంట్ భూపెల్లి మల్లేష్,ప్రధాన కార్యదర్శి గోశికి లింగయ్య, సలహాదారుడు కాసిపేట ఉపేందర్ మరియు దామెర దేవయ్య ఉపాధ్యక్షులు నీలకంఠ కుమార్ దాసరి రామచందర్ దెబ్బేట రాయలింగు,దాసరి మొగిలి,గోడిశేలస్వామి, మట్ట శంకర్,చిన్న రాయుడు,రణవేణ లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకై కమాన్ పూర్ మండల కేంద్రంలోని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం కమిటీ సభ్యులు, అంబేద్కర్ వాదులు జిల్లాకు తరలివచ్చి విజయవంతం చేయాలని నాయకులు కోరారు.

ఎరుకలగూడెం హనుమాన్ ఆలయ సుందరీకరణ పనులకు శ్రీకారం


- రూ.20 లక్షలతో అభివృద్ధి పనులు ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్





మంథని, నవంబర్ 19, ప్రజావాణి:మంథని మున్సిపాలిటీ పరిధిలోని ఎరుకలగూడెం హనుమాన్ దేవాలయ సుందరీకరణ పనులకు గురువారం శ్రీకారం చుట్టారు. రూ.20 లక్షల వ్యయంతో చేపట్టనున్న ఈ అభివృద్ధి పనులను మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు నూకల కమల్, పెంటరి రాజు, ఎల్లంకి వంశీధర్ కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా స్థానిక ప్రజలు చైర్మన్, వైస్ చైర్మన్‌తో పాటు పాలకవర్గ సభ్యులను శాలువాలతో ఘనంగా సత్కరించారు.అనంతరం చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో మంథని మున్సిపాలిటీ పరిధిలో దేవాలయాల అభివృద్ధి, సుందరీకరణతో పాటు మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజల ఆధ్యాత్మిక అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఆలయాల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తున్నామని, మంథని పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎరుకలగూడెం స్థానిక ప్రజలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలిసిన ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి.. అభివృద్ధి పనులపై వినతి



ఆర్మూర్ టౌన్ నవంబర్ 19(మన సమగ్ర ప్రజావాణి): హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న 87వ ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్ (ఐఆర్‌సీ) సదస్సులో పాల్గొనేందుకు వచ్చిన కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆర్మూర్ నియోజకవర్గంలో చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులకు సంబంధించి వినతిపత్రాన్ని కేంద్రమంత్రికి అందజేశారు. ఆర్మూర్ పట్టణంలో రోజురోజుకూ పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యను ఎమ్మెల్యే కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. పట్టణంలో వాహనాల రద్దీ కారణంగా ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ఆర్మూర్ పట్టణం చుట్టూ రింగ్ రోడ్డు నిర్మాణంతో పాటు, ప్రధాన కూడళ్లలో ఫ్లైఓవర్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. అలాగే ఆర్మూర్ నుంచి కరీంనగర్ వరకు చేపడుతున్న రహదారి విస్తరణ పనులను వేగవంతం చేసి, వీలైనంత త్వరగా పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ రహదారి పనులు పూర్తయితే ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు ప్రయాణ సమయం కూడా తగ్గుతుందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే అందించిన వినతులపై కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ సానుకూలంగా స్పందించి, సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి వెల్లడించారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి మరో ముందడుగు.



ప్రజా వాణి, వికారాబాద్ జిల్లా,నవంబర్19: వికారాబాద్ పట్టణంలోని రామయ్య గూడా ఆటో స్టాండ్ వద్ద ప్రజలు, వాహనదారులు,స్థానిక వార్డు ప్రజలు మరియు షాపు వ్యాపారస్తులు ఎదుర్కొంటున్న మురుగునీటి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని కొత్తగా అండర్ డ్రైనేజ్ పైప్‌లైన్ పనులు చేపట్టడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి,వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్,చైరవతో,మున్సిపల్ వైర్ పర్సన్. గడ్డం అనన్య సహకారంతో,స్థానిక కౌన్సిలర్ శశిరేఖ మధుకర్,ఆధ్వర్యంలో చేపట్టిన ఈ పనులను మున్సిపల్ వైస్ చైర్మన్,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అర్థ సుధాకర్ రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి,మాట్లాడుతూ.స్పీకర్ ప్రసాద్ కుమార్ వికారాబాద్ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని,చైర్ పర్సన్ అనన్య నాయకత్వంలో పట్టణంలో అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మెరుగైన పారిశుధ్యం, సౌకర్యవంతమైన రాకపోకలు కల్పించడమే తమ లక్ష్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో.కౌన్సిలర్ వినోద్ కుమార్,మాజీ కౌన్సిలర్ మురళి,శ్రీకాంత్,స్థానిక నాయకులు, వ్యాపారస్తులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో కన్నెస్వామి పడిపూజ మహోత్సవం..

- **ముఖ్య అతిథిగా పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు గురుస్వామి**





కూకట్‌పల్లి: నవంబర్ 19 (ప్రజావాణి) ఖైతలాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీహరి నగర్‌లో యేరపత్ని ధనరాజు, మోహన్ రావు స్వాముల ఆధ్వర్యంలో కన్నెస్వామి పడిపూజ మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. గురుస్వామి హరిణాధ్ రెడ్డి గారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పవిత్ర కార్యక్రమానికి నిర్వాహకుల ఆహ్వానం మేరకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు గురుస్వామి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా అయ్యప్ప స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. భక్తులతో కలిసి ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగిన పడిపూజ మహోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం నిర్వాహకులు ధనరాజు, మోహన్ రావు స్వాములు వడ్డేపల్లి రాజేశ్వరరావు గురుస్వామిని శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఖైతలాపూర్ డివిజన్ అధ్యక్షులు తిరుపతిరెడ్డి, జిల్లా ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధి కోడిచెర్ల వినోద్, పలువురు అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొన్నారు.స్వామియే శరణం అయ్యప్ప!

కల్మలచెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆకస్మిక తనిఖీ

- **విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు, బోధనా పద్ధతులపై అకాడమిక్ ప్యానెల్ బృందం సమీక్ష**



గరిడేపల్లి, నవంబర్ 19 (ప్రజావాణి):గరిడేపల్లి మండలంలోని కల్మలచెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గురువారం డిస్ట్రిక్ట్ అకాడమిక్ ప్యానెల్ ఇన్‌స్పెక్షన్ బృందం ఆకస్మికంగా తనిఖీ చేసింది. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యా ప్రమాణాలు, బోధనా విధానాలు, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను బృందం సమగ్రంగా పరిశీలించింది.

తనిఖీలో భాగంగా అభ్యసన ఉన్నతి కార్యక్రమాల అమలు తీరు, విద్యార్థుల సామర్థ్యాలు, అకాడమిక్ నిర్వహణ, డిజిటల్ నిర్వహణ, ఫార్మేటివ్ అసెస్‌మెంట్, సమ్మేటివ్ అసెస్‌మెంట్‌లతో పాటు పాఠశాలకు సంబంధించిన పలు కీలక అంశాలను పరిశీలించారు.

విద్యార్థుల విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరిచేందుకు ఉపాధ్యాయులు అనుసరించాల్సిన బోధనా పద్ధతులు, అభ్యసన సామర్థ్యాల పెంపునకు తీసుకోవాల్సిన చర్యలపై ఉపాధ్యాయులకు బృందం తగిన సూచనలు, సలహాలు అందజేసింది.ఈ కార్యక్రమంలో ప్యానెల్ టీం ఇన్‌చార్జి, నోడల్ అధికారి మండవ ఉపేందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పిడుమర్తి వీరబాబు, బృంద సభ్యులు జాఫర్, బూర వెంకటేశ్వర్లు, సైదులు, జానకిరాములు, మండవ సైదులు, ఆనంద్ భాస్కర్‌తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వసతి గృహాల్లో విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలి...!

- **జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**





ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి వసతీగృహాల్లో విద్యార్థులకు మెరుగైన విద్యతోపాటు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.

గురువారం వైరాలోని తెలంగాణ వెనుకబడిన తరగతుల వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న వసతులను,భోజన ఏర్పాట్లను, వంటశాలను పరిశీలించారు. విద్యార్థులకు భోజనం వడ్డించే విధానం, వంటశాలలో పాటిస్తున్న పరిశుభ్రత, వంటకు ఉపయోగిస్తున్న ఆహార పదార్థాల నాణ్యతపై ఆరా తీశారు. అనంతరం స్టోర్ రూమ్‌ను తనిఖీ చేసి నిల్వ ఉంచిన కూరగాయలు, బియ్యం, ఇతర నిత్యావసర సరుకులు,పండ్లు, ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. ఆహార పదార్థాలను ఎంతకాలం నిల్వ ఉంచుతు న్నారు,వాటి నాణ్యతను ఏ విధంగా పర్యవేక్షిస్తున్నారు అనే విషయాలను సంబంధిత సిబ్బందిని నుంచి తెలుసుకున్నారు. అక్కడే ఉన్న విద్యార్థులతో నేరుగా మాట్లాడి భోజనం నాణ్యత, రుచి, మెనూ ప్రకారం ఆహారం అందిస్తున్నారా.. ప్రతిరోజూ నిర్ణీత సమయానికి భోజనం పెడుతున్నారా అనే వివరాలను ఆరా తీసారు.

విద్యార్థులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనంతో పాటు సాయంత్రం అందిస్తున్న స్నాక్స్, నిర్దేశించిన మెనూను తప్పనిసరిగా అమలు చేయాలని, విద్యార్థులకు ప్రతిరోజూ సమతుల్యమైన, పౌష్టిక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని సూచించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యం, సంక్షేమం విషయంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. వంటశాల పరిసరాలు, ఆహార పదార్థాల నిల్వ గదులను నిరంతరం పరిశుభ్రంగా ఉంచాలని, వంటకు తాజా కాయకురాలు, నాణ్యమైన ఆహార పదార్థాలను మాత్రమే వినియోగించాలని ఆదేశించారు. ఆహార పదార్థాలను అపరిశుభ్రమైన వాతావరణంలో నిల్వ చేయకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, వంట చేసే సమయంలోనూ, భోజనం వడ్డించే సమయంలోనూ పరిశుభ్రత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. కలుషిత ఆహారం కారణంగా విద్యార్థులు అనారోగ్యానికి గురికాకుండా, ఫుడ్ పాయిజనింగ్ వంటి ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

అదేవిధంగా విద్యార్థులకు నిరంతరం శుభ్రమైన, సురక్షితమైన తాగునీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.విద్యార్థులకు అందించే ఆహారం, తాగునీరు, వసతి సౌకర్యాల విషయంలో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉండాలని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత అధికారులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్యం, సంక్షేమం, విద్యా ప్రమాణాల మెరుగుదలకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం వసతి గృహంలో విద్యార్థులతో మాట్లాడుతూ సబ్జెక్టులో ప్రావీణ్యం పెంపొందించుకోవాలని, పట్టుదలతో ప్రణాళిక బద్ధంగా చదువుకోవాలని సూచించారు. అదేవిధంగా క్రీడల్లో ప్రాతినిధ్యం వహించేలా రాణించాలని జిల్లా కలెక్టర్ విద్యార్థులకు తెలిపారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట జిల్లా బీసీ అభివృద్ధి అధికారిణి జి.జ్యోతి, వైరా తహసీల్దారు సురేష్, సంబంధిత అధికారులు తదితరులు తదితరులు పాల్గొన్నారు.

బడుగుల బతుకుల్లో వెలుగులు నింపిన మహోన్నత శక్తి ఇందిరమ్మ!

- **నిరుపేదల గుండెల్లో చెరగని ముద్ర వేసిన ఉక్కు మహిళ.**
- **కేసముద్రం మండలం కాల్వలలో ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు.. గండ శ్రీనివాస్.**



కేసముద్రం నవంబర్ 19,ప్రజావాణి.ఆకలితో అలమటిస్తున్న పేదవాడి కడుపు నింపి, అట్టడుగు వర్గాల ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన నిజమైన పేదల పెన్నిధి మాజీ ప్రధాని దివంగత ఇందిరా గాంధీ అని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గండ శ్రీనివాస్ కొనియాడారు. గురువారం కేసముద్రం మండలంలోని కల్వల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరమ్మ జయంతి వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఇందిరా గాంధీ చిత్రపటానికి నేతలు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.అనంతరం గండ శ్రీనివాస్ మాట్లాడుతూ.. దేశ సమగ్రతను కాపాడుతూనే, పేదరిక నిర్మూలనకు ఇందిరమ్మ చేసిన కృషి చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగినదని పేర్కొన్నారు.గుడిసెలో ఉండే ప్రతి పేదవాడికి సొంతిల్లు, పట్టెడన్నం అందించాలన్న ఆమె సంకల్పమే నేటికీ ప్రజల గుండెల్లో ఆమెను సజీవంగా నిలిపింది. ఇందిరమ్మ చూపిన బాటలో నడవడమే మనం ఆమెకు అర్పించే నిజమైన నివాళి అని ఆయన ఉద్వేగభరితంగా ప్రసంగించారు.గ్రామ సర్పంచ్ వేల్పుల సుజాత రామచంద్ర అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు గంట బాలకృష్ణ రెడ్డి, ఓరిగంటి వెంకన్న, బొగ్గుల చంద్రం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళా విభాగం సభ్యులు, యువకులు మరియు గ్రామస్థులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఇందిరమ్మకు ఘనంగా నివాళులర్పించారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి ఆసరా పెన్షన్లు అందజేస్తాం

- **రైతుల సాగునీరు, ప్రజల తాగునీరు, గ్రామీణ కుటుంబాల జీవనోపాధి కోసం నీటి హక్కులను పరిరక్షిస్తాం.**
- **రాబోయే వేసవిలో తాగునీటి అవన రాలను దృష్టిలో పెట్టుకుని నీటి సంరక్షణపై దృష్టి పెడతాం.**
- **మేడిగడ్డ, అన్నారం బ్యారేజీల సమస్యలను సరిదిద్ది సాగునీటి వనరులను సమర్థంగా వినియోగిస్తాం.**
- **రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి.**







హుజూర్ నగర్ నవంబర్ 19 (ప్రజావాణి)

అర్హులైన ప్రతి ఒక్కరికి ఆసరా పెన్షన్లు అందజేస్తామని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం హుజూర్‌నగర్ పట్టణంలోని కౌండిన్య ఫంక్షన్ హాల్‌లో హుజూర్నగర్ నియోజక వర్గ పరిధిలో నూతనంగా మంజూరైన చేయూత పెన్షన్లు, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు, కల్యాణలక్ష్మి ఉ షాదీ ముబారక్ చెక్కులను లబ్ధి దారులకు పంపిణీ అందజేశారు.

ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ చేయూత పింఛన్ల పథకం క్రింద అర్హులైన వృద్దులకు, వితంతువులకు, చేనేత కార్మికులకు, కల్లు గీతకార్మికులకు, ఒంటరి మహిళలకు, బీడికార్మికులకు, హెచ్.ఐ.వి. పైలేరియా, డయాలసిస్ మొదలగు వారికి నెలకు రూ. 2016/- చొప్పున మరియు వికలాంగులకు నెలకు రూ.4016/- చొప్పున హుజూర్ నగర్ నియజకవర్గంలో మొత్తం 43,113 మంది లబ్దిదారులకు నెల ఒక్కంటికి రూ.11కోట్ల 13 లక్షల రూపాయల చొప్పున ప్రతి ఆర్థిక సంవత్సరములో రూ. 133 కోట్ల 56 లక్షల రూపాయలు చెల్లించడం జరుగుచున్నదని సూర్యాపేట జిల్లాకు పాత పింఛన్లు 1,41,256 లబ్దిదారులకు నెలకు రూ.35 కోట్ల 74 లక్షల రూపాయలు మరియు క్రొత్త పింఛన్లు 18,573 లబ్దిదారులకు నెలకు రూ.4 కోట్ల 49 లక్షల రూపాయలు చెల్లించడం జరుగుచున్నది. సూర్యాపేట జిల్లాకు మొత్తం పింఛన్లు 1,59,829 లబ్దిదారులకు నెల ఒక్కంటికి రూ.40 కోట్ల 23 లక్షల రూపాయలు చొప్పున ప్రతి ఆర్థిక సంవత్సరములో రూ.482 కోట్ల 76 లక్షల రూపాయలు చెల్లించడం ద్వారా వారికి జీవనాధారము కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వము సహాయ సహకారాలు అందిస్తున్నదని మంత్రి అన్నారు. హుజూర్నగర్ నియోజకవర్గంలోని 7 మండలాలకు చెందిన లబ్ధిదారులకు షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేశారు. అర్హత ఉండి పింఛన్లు రాకపోతే మరల దరఖాస్తు చేసుకుంటే పింఛన్ మంజూరు చేస్తామని తెల్ల రేషన్ కార్డు కలిగిన కుటుంబంలోని ప్రతి మనిషికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని, హుజూర్నగర్ రామస్వామి గుట్ట వద్ద 2,160 సింగిల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం పూర్తయినదని ఇప్పటికే 1500 మంది లబ్ధిదారులను గుర్తించి వారిని అర్హులుగా చేర్చడం జరిగిందని, మిగిలిన వారు ఎవరైనా అర్హులు ఉంటే దరఖాస్తు చేసుకుంటే దరఖాస్తులను పరిశీలించి అర్హత ఉంటే ఇండ్లు కేటాయిస్తామని, ఎవరైనా అన్హరులు ఉంటే తొలగించడం జరుగుతుందని డిసెంబర్ రెండో వారంలో లబ్ధిదారులకు పట్టాలు అందజేసి ప్రారంభించుకోవడం జరుగుతుందని, ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల లోపు ఉచిత కరెంటు అందిస్తున్నామని, ఈ రోజు నుంచి మరో కొత్త పథకమునకు నాంది పలుకుతున్నామని రాష్ట్రంలోని ప్రతి కుటుంబంలో ఒకరిని ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పరిధిలోకి తెస్తున్నామని, ఈ పథకంలో భాగంగా 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల వయసు కలిగిన కుటుంబంలోని ఎంపిక చేసుకున్న లబ్ధిదారునికి జీవిత బీమా అందిస్తున్నామని ఈ కుటుంబ జీవిత బీమా పథకంలో లబ్ధిదారులు ఒక్క పైసా చెల్లించకుండా పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుందని ఈ పథకంలో భాగంగా బీమా చేయబడిన వ్యక్తి మరణించినచో 5 లక్షల రూపాయల అందించడం జరుగుతుందని ఈ సందర్భంగా మంత్రి అన్నారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ జిల్లాలో అమలవుతున్న ఆసరా పెన్షన్లు, షాదీ ముబారక్, కళ్యాణ్ లక్ష్మి, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల వివరాలను చదివి వినిపించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర పేరిక కార్పొరేషన్ చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లు, జిల్లా ఎస్పీ సరసింహ, దివ్యాంగుల కమిషన్ చైర్మన్ ముత్తి వీరయ్య, మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్, మార్కెట్ చైర్మన్ రాధిక అరుణ్ దేశ్ముఖ్, జిల్లా గ్రంథాలయం చైర్మన్ పంగవీటి రామారావు, డిసిసి అధ్యక్షులు గుడిపాటి నరసయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున్, హుజూర్నగర్ ఆర్డీవో శ్రీనివాసులు, డి ఆర్ డి ఓ పి డి సన్యాసయ్య, మహిళా సమక్ష సభ్యులు, ఆశా కార్యకర్తలు, దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

పసర నాగారంలో విద్యార్థుల చేతిలో నిఘంటువులు... భవిష్యత్తుకు బాటలు



గోవిందరావుపేట/ములుగు ప్రతినిధి (ప్రజావాణి):-గోవిందరావుపేట మండలం పసర నాగారం జడ్పీహెచ్ఎస్ లో గురువారం విద్యార్థులకు నిఘంటువుల పండగ.రాష్ట్ర ప్రభుత్వం అందించిన 250 రూపాయల విలువ చేసే 136 శంకరాచార్య నిఘంటువులను విద్యార్థినీ, విద్యార్థులకు అందజేశారు.ప్రధానోపాధ్యాయులు శ్రీ కె. సమేశ్వరరావు చేతుల మీదుగా... ఉపాధ్యాయుల సమక్షంలో ఈ పంపిణీ కార్యక్రమం జరిగింది.ఒక్కో విద్యార్థి చేతిలో నిఘంటువు... ఒక్కో భవిష్యత్తుకు తాళం చెవి.నిఘంటువు అంటే కేవలం పుస్తకం కాదు... పదాలకు అర్థం చెప్పే గురువు! ఈ పుస్తకంతో పిల్లల్లో తెలుగు భాషపై ప్రేమ పెరుగుతుంది... చదువుపై ఆసక్తి రెట్టింపు అవుతుంది.పిల్లల ముఖంలో ఆనందం... ఉపాధ్యాయుల ముఖంలో సంతృప్తి.ప్రభుత్వం అందించిన ఈ సాయం... పిల్లల చదువుకు ఎంతో ఉపయోగపడుతుందని ప్రధానోపాధ్యాయులు తెలిపారు.

ట్రాక్టర్ ఉన్నా చెత్త ఎత్తరు.. నిప్పంటిస్తారు!

- పంచాయతీ సిబ్బంది నిర్లక్ష్యంపై గ్రామస్థుల ఆగ్రహం
- విషపూరిత పొగతో ఉక్కిరిబిక్కిరవుతున్న ప్రజలు
- పలుమార్లు చెప్పినా తీరు మారలేదని స్థానికుల ఆవేదన

వెంకటాపురం (నూగురు), నవంబర్ 19 (ప్రజావాణి): గ్రామంలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచాల్సిన గ్రామ పంచాయతీ సిబ్బందే బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారని వెంకటాపురం గ్రామస్థులు మండిపడుతున్నారు. చెత్త సేకరణ పేరుతో ట్రాక్టర్‌ను వీధుల్లోకి తీసుకొస్తున్న సిబ్బంది, చెత్తను అందులో నింపి డంపింగ్ యార్డుకు తరలించకుండా రోడ్ల పక్కనే కుప్పలుగా వేసి నిప్పు పెడుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.



చెత్తకు నిప్పు పెట్టవద్దని సిబ్బందికి పలుమార్లు విజ్ఞప్తి చేసినా వారి తీరులో ఏమాత్రం మార్పు రాలేదని గ్రామస్థులు వాపోతున్నారు. ప్రజల మాటలను ఏమాత్రం పట్టించుకోకుండా ట్రాక్టర్ అందుబాటులో ఉన్నా ఇలా నిర్లక్ష్యంగా వ్యవహరించడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చెత్తను, ముఖ్యంగా ప్లాస్టిక్ వ్యర్థాలను కాల్చడం వల్ల వెలువడుతున్న విషపూరిత పొగతో గాలి పూర్తిగా కలుషితమవుతోంది. దీనివల్ల చిన్నపిల్లలు, వృద్ధులు తీవ్రమైన శ్వాస సంబంధిత ఇబ్బందులకు గురవుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా, రోడ్ల పక్కన పెడుతున్న మంటలు సమీపంలోని ఇళ్లకు, చెట్లకు వ్యాపించే ప్రమాదం పొంచి ఉందని భయాందోళన చెందుతున్నారు.ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన సిబ్బందే అనారోగ్యానికి కారణమవుతున్నారని గ్రామస్థులు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా మండల స్థాయి అధికారులు స్పందించి, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సిబ్బందిపై తగు చర్యలు తీసుకోవాలని, ట్రాక్టర్ ద్వారా క్రమం తప్పకుండా చెత్తను సేకరించి డంపింగ్ యార్డుకు తరలించేలా చూడాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

విద్యార్థులకు కెరీర్ గైడెన్స్‌పై అవగాహన



బీర్కూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇండియా లిటరసీ ప్రాజెక్ట్ (ఐఎల్‌పీ) ఆధ్వర్యంలో విద్యార్థులకు కెరీర్ గైడెన్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కామారెడ్డి జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయాలనే లక్ష్యంతో జిల్లా విద్యాశాఖ అధికారి మల్లికార్జున్ గారి సూచనల మేరకు, సమన్వయకర్త వేణు పర్యవేక్షణలో కార్యక్రమాలు కొనసాగుతున్నాయని బీర్కూర్ మండల విద్యాశాఖ అధికారి వెంకన్న గారు తెలిపారు. విద్యార్థులు తమ అభిరుచులు, సామర్థ్యాలు, ఆసక్తులు గుర్తించి లక్ష్యాలకు అనుగుణంగా ప్రణాళిక రూపొందించుకోవాలని, అందుకు కెరీర్ గైడెన్స్ ఉపయోగపడుతుందని చెప్పారు. ఇండియా లిటరసీ ప్రాజెక్ట్ ఫెసిలిటేటర్ సాయిగణేశ్ విద్యార్థులకు వివిధ కెరీర్ అవకాశాలు, ఉన్నత విద్యా కోర్సులు, భవిష్యత్తు ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించారు. అనంతరం సైకోమెట్రిక్ టెస్ట్ సమాచారం అందించారు. కెరీర్ హ్యాండ్‌బుక్స్, కెరీర్ వర్క్‌బుక్స్, కెరీర్ బ్యానర్‌ను పాఠశాలకు అందజేశారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో కెరీర్‌పై అవగాహన పెంచి, భవిష్యత్తు లక్ష్యాలను చేరుకోవడానికి దోహదపడుతుందని ప్రధానోపాధ్యాయులు అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఇండియా లిటరసీ ప్రాజెక్ట్ హైదరాబాద్ చాప్టర్ డైరెక్టర్ డి. రమేష్, టీమ్ కోఆర్డినేటర్ కరుణాకర్ పర్యవేక్షిస్తున్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తూ, సరైన కెరీర్ ఎంపిక దిశగా మార్గనిర్దేశం చేయడమే కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని కరుణాకర్ పేర్కొన్నారు.

శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో “చదువుకో తెలంగాణ” చేయూత కార్యక్రమం

- విద్యార్థినీ విద్యార్థులు బాధ్యతగా చదువుకొని, అనుకున్న లక్ష్యాలు సాధించాలి..
- పిల్లల చదువుకు ఆర్థికంగా చేయూత అందించడం అభినందనీయం..
- ఐటీడీఏ పీవో బి.రాహుల్

భద్రాచలం, నవంబర్ 19 (మన ప్రజావాణి): ప్రతి విద్యార్థికి చదువు అనేది చాలా ముఖ్యమని, జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలంటే కష్టపడి చదివి అనుకున్న గోల్ సాధించుకునే వరకు విశ్రమించకూడదని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ విద్యార్థినీ విద్యార్థులకు సూచించారు. గురువారం రోజు ఐటీడీఏ సమావేశ మందిరంలో శ్రీరామ లైఫ్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో “చదువుకో తెలంగాణ” కార్యక్రమాన్ని పురస్కరించుకొని జిల్లాలోని అన్ని మండలాలలోని జిల్లా పరిషత్ పాఠశాలల్లో పదో తరగతి పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతుల ప్రధానోత్సవం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు చదువు అనేది ఎంతో గొప్ప స్థితికి తీసుకొని వెళుతుందని, పిల్లలు పదవ తరగతి ఫలితాలలో అత్యుత్తమ మార్కులతో పాస్ అయితే ఈ మార్కులే డిగ్రీ, ఎంటెక్, బిటెక్ పై చదువులు చదవడానికి ఎంతో దోహదం చేస్తాయని, ఆ దిశగా విద్యార్థిని విద్యార్థులు కష్టపడి చదివి మీ తల్లిదండ్రులకు, మీ గురువులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకొని రావాలని అన్నారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో వివిధ పాఠశాలల్లో చదువుతున్న 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులు పదవ తరగతి పరీక్షలలో



అత్యుత్తమ మార్కులు సాధించిన వారికి, విద్యాభ్యాసంపరంగా శ్రీరామ లైఫ్ ఇన్సూరెన్స్ వారు చేయూత అందించడం చాలా అభినంద నియమని అన్నారు. విద్యార్థినీ విద్యార్థులు తప్పనిసరిగా వీరు అందించిన ఆర్థిక సహాయాన్ని వృధా చేయకుండా మీ చదువులకే ఉపయోగించుకొని వృద్ధిలోకి రావాలని, తల్లిదండ్రులు కూడా ప్రత్యేక బాధ్యత తీసుకొని పిల్లలను బాగా చదివించి, వారిని ప్రయోజకులుగా తీర్చిదిద్దే బాధ్యత తీసుకోవాలని అన్నారు. జడ్పీ పాఠశాలల పిల్లలకే కాకుండా ఆశ్రమ పాఠశాలలో కూడా 10వ తరగతి పరీక్షలలో ఉత్తమ ర్యాంకులు సాధిస్తున్నారని, వారికి కూడా ఇటువంటి ఆర్థిక ప్రోత్సాహకాలు అందిస్తే, వారి విద్యాభివృద్ధికి కూడా తోడ్పాటు అందించిన వారు అవుతారని శ్రీరామ లైఫ్ ఇన్సూరెన్స్ వారికి సూచించారు.

అనంతరం నియోజకవర్గం, మండలాల టాపర్లకు నగదు పురస్కారాలు అందించారు. నియోజకవర్గ టాపర్లు అశ్వారావుపేట కందుకూరు పూజిత, పినపాక గొంజి జేష్మ రమణిక, కొత్తగూడెం చానకుల లక్ష్మీ రమణికకు లక్ష రూపాయల చొప్పున, అలాగే 23 మండలాల టాపర్లకు పదివేల రూపాయల చొప్పున నగదు





పురస్కారాలు అందించారు. వచ్చే సంవత్సరం జిల్లా పరిషత్, గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులకు 10వ తరగతి పరీక్షలలో అత్యుత్తమ మార్కులు సాధించే విద్యార్థిని విద్యార్థులకు నగదు పురస్కారాలు అందించడం కొరకు సంబంధించిన వాల్పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని చందన, జేడియం హరికృష్ణ, శ్రీరామ లైఫ్ ఇన్సూరెన్స్ డీజీఎం సతీష్, ఏరియా మేనేజర్ ఉపేందర్, సిబ్బంది అరుణ్ కుమార్, ఆనంద్ కుమార్, నవీన్, కిరణ్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

భీమాతో ప్రతి ఒక్కరి జీవితనికి ధీమా : కాంగ్రెస్ నాయకులు కే ప్రసాద్ రెడ్డి

- ఇందిరమ్మ భీమాతో అన్నీ వర్గాలకు న్యాయం జరుగుతుంది
- తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబనికి 5 లక్షల భీమా

జహీరాబాద్, నవంబర్ 18 (ప్రజావాణి): భీమాతో ప్రతి ఒక్కరి జీవితానికి ధీమా అని, గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి ఉండగా కుటుంబంలో పెద్ద చనిపోతే ఆఫద్బందు పేరిట నిధులు ఇచ్చేవరని, తదుపరి వచ్చిన ప్రభుత్వంలో అ పధకన్ని నిలిపివేశారాని, పేదల కష్టలు, నష్టలను గుర్తించి కులామతాలకు అతితంగా కుటుంబంలో ఎవరైనా చనిపోతే 5 లక్షల రూపాయల రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ భీమా పేరిట అందిస్తున్నరాని, భీమతో ప్రతి ఒక్కరి జీవితానికి ధీమా అని సీనియర్ కాంగ్రెస్ అసెంబ్లీ నాయకులు, ప్రముఖ పరిశ్రమిక వేత్త కుడిముస్కుల ప్రసాద్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్క కుటుంబం 5 లక్షల భీమాకి అర్హులని, 18 సం రాల నుండి 59 సం రాలు నిండిన వారు భీమకి అర్హులని, నేడు సిద్దిపేట పట్టణంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అట్టహసంగా ప్రారంభించానున్నారని ప్రసాద్ రెడ్డి అన్నారు.

110 మందికి ప్రమాద బీమా ప్రీమియం సొంత ఖర్చులతో చెల్లించిన సర్పంచ్

- బంధనకల్ గ్రామ సర్పంచ్ చిగురు నరేష్ ఔదార్యం.. ప్రజల మన్ననలు

ముస్తాబాద్, ప్రజావాణి:ప్రజా సేవలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు చాటుకుంటూ బంధనకల్ గ్రామ సర్పంచ్ చిగురు నరేష్ ఔదార్యాన్ని చాటుకున్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన (PMSBY) పథకం కింద గ్రామానికి చెందిన 110 మందికి ప్రమాద బీమా ప్రీమియాన్ని తన సొంత ఖర్చులతో చెల్లించి బీమా సౌకర్యం కల్పించారు.సంవత్సరానికి కేవలం రూ.20 ప్రీమియంతో అందుబాటులో ఉండే ప్రమాద బీమా పథకాన్ని గ్రామ ప్రజలకు అందించేందుకు సర్పంచ్ ముందుకు రావడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల భద్రత, సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని తన సొంత డబ్బులతో బీమా ప్రీమియం చెల్లించడం అభినందనీయమని పలువురు కొనియాడుతున్నారు. ప్రజాప్రతినిధిగా బాధ్యతలు నిర్వర్తించడమే కాకుండా, ప్రజల సంక్షేమం కోసం తన వంతు సహకారం అందిస్తూ సేవాభావాన్ని చాటుకోవడం పట్ల గ్రామస్థులు సర్పంచ్‌ను అభినందిస్తున్నారు. అలాగే ఈ పథకంపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పిస్తూ, ఇంకా బీమా చేయించుకోని వారు కూడా పథకంలో చేరేందుకు తనను సంప్రదించాలని సర్పంచ్ చిగురు నరేష్ కోరారు.ప్రజల కష్టసుఖాల్లో అండగా నిలుస్తూ, గ్రామ సంక్షేమం కోసం సేవా కార్యక్రమాలు చేపడుతున్న సర్పంచ్ చిగురు నరేష్‌పై గ్రామ ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు.



కమలాపూర్‌లో రాష్ట్ర స్థాయి బ్యాడ్మింటన్ పోటీలు

- ఈ నెల 22 నుంచి 24 వరకు క్రీడా సంబరాలు
- ముఖ్య అతిథిగా ఎంపీ ఈటల రాజేందర్

ప్రజావాణి నవంబర్ 19

హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలో రాష్ట్ర స్థాయి బ్యాడ్మింటన్ పోటీల నిర్వహణకు ఏర్పాట్లు సిద్ధమవుతున్నాయి. రాష్ట్ర బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కమలాపూర్‌లోని మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల ఆవరణలో ఈ నెల 22 నుంచి 24వ తేదీ వరకు రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు

పోటీల ప్రారంభ కార్యక్రమానికి మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ ముఖ్య అతిథిగా హాజరుకానుండగా జిల్లా స్థాయి అధికారులు సైతం పాల్గొననున్నారు రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల నిర్వహణకు కమలాపూర్ గూడూరు గ్రామాలను వేదికలుగా ఎంపిక చేసిన రాష్ట్ర బ్యాడ్మింటన్ అసోసియేషన్‌కు నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ పోటీల నిర్వహణకు చొరవ చూపిన రాష్ట్ర కార్యదర్శి రమణ ఎర్రగట్టు స్వామి సిరికొండ



సుదర్శన్‌లను అభినందించారు. అలాగే పోటీల నిర్వహణకు ఆర్థిక సహకారం అందించిన ఎంపీ ఈటల రాజేందర్‌తో పాటు క్రీడాభిమానులకు ధన్యవాదాలు తెలియజేశారు

గ్రామీణ క్రీడలకు ప్రోత్సాహం

కనుమరుగవుతున్న గ్రామీణ క్రీడలకు పునర్వైభవం తీసుకురావడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన క్రీడాకారులకు రాష్ట్ర స్థాయిలో తమ ప్రతిభను చాటుకునే అవకాశం కల్పించడమే ఈ పోటీల ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు పేర్కొన్నారు క్రీడల్లో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించేందుకు కృషి చేస్తున్న క్రీడాకారులను వారు అభినందించారు ఈ క్రీడా కార్యక్రమానికి గ్రామస్తుల తరపున సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు


ఖేలో ఇండియాలో బ్యాడ్మింటన్‌కు గుర్తింపు కల్పించాలి

బ్యాడ్మింటన్ క్రీడకు మరింత ప్రోత్సాహం అందించేందుకు పాఠశాల స్థాయి క్రీడా పోటీలతో పాటు ఖేలో ఇండియా కార్యక్రమంలోనూ తగిన ప్రాధాన్యత కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు ఈ నెల 22 నుంచి 24 వరకు జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీలను విజయవంతం చేసేందుకు క్రీడాకారులు ప్రజాప్రతినిధులు యువత క్రీడాభిమానులు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని నిర్వాహకులు కోరారు

ఈ సమావేశంలో కమలాపూర్ గ్రామ సర్పంచ్ పబ్బు సతీష్ బండి కళాధర్ బాలసాని రమేష్ రవి రామకృష్ణ ప్రతాప్ మార్క అశోక్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

నూతనంగా రిషిక మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రారంభం

- అడ్వాన్స్‌డ్ లాప్రోస్కోపీ లేజర్ సర్జరీ వైద్య సేవలు ప్రారంభించిన
- మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్
- ప్రతి మంగళవారం జమ్మికుంటలో అందుబాటులో ఉండనున్న డాక్టర్ కూరపాటి రమేష్



జమ్మికుంట నవంబర్ 19 (ప్రజావాణి)జమ్మికుంట పట్టణ ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా జమ్మికుంట పట్టణంలోని డాక్టర్ బి. రమేష్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన రిషిక మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారుఈ కార్యక్రమానికి హాజరైన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ ఆసుపత్రిని ప్రారంభించారుఈ సందర్భంగా హనుమకొండలోని కూరపాటి ఆసుపత్రికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ కూరపాటి రమేష్ ఆధ్వర్యంలో అడ్వాన్స్‌డ్ లాప్రోస్కోపీ, లేజర్ సర్జరీ వైద్య సేవలను కూడా ప్రారంభించారు ఇకపై ప్రతి మంగళవారం డాక్టర్ కూరపాటి రమేష్ జమ్మికుంటలోని రిషిక మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో అందుబాటులో ఉండి రోగులకు వైద్యసేవలుఅందించనున్నారుఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ మాట్లాడుతూ జమ్మికుంట పట్టణంతో పాటు పరిసర గ్రామాల ప్రజలకు నాణ్యమైన ఆధునిక వైద్య సేవలు స్థానికంగానే అందుబాటులోకి రావడం సంతోషకరమన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించేందుకు ముందుకొచ్చిన ఆసుపత్రి యాజమాన్యాన్ని అభినందించారుఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ మాచర్ల రాజు ఆసుపత్రి నిర్వాహకులు వైద్యులు సిబ్బంది పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు

అశ్వాపురం ఆలయం చోరీ కేసును ఛేదించిన పోలీసులు..

- ముగ్గురు నిందితుల అరెస్ట్..
- రూ.7.54 లక్షల విలువైన బంగారు, వెండి ఆభరణాలు స్వాధీనం.

భద్రాద్రి జిల్లా బ్యూరో, నవంబర్ 19 (మన ప్రజావాణి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓం శక్తి ఆలయం, సాయిబాబా ఆలయాల్లో జరిగిన చోరీ కేసును పోలీసులు ఛేదించి, ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి చోరీకి గురైన బంగారు, వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు భద్రాచలం డిఎస్పి / ఇన్‌చార్జ్ మణుగూరు డిఎస్పి అరుణ్ కుమార్ తెలిపారు. ఈ నెల 12, 13 తేదీల మధ్య అర్ధరాత్రి సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు ఆలయాల తాళాలు పగలగొట్టి అమ్మవారి మెడలోని మూడు బంగారు పుస్తెల తాళ్లను (105 గ్రాములు), వెండి కిరీటాలు, చేతులు, పాదాలు, శఠగోపం తదితర వెండి వస్తువులను దొంగిలించారు. మొత్తం 7 కిలోల 900 గ్రాముల వెండి వస్తువులతో పాటు బంగారు ఆభరణాల విలువ సుమారు రూ.7,54,000 ఉంటుందని ఆలయ సూపర్‌వైజర్ రామకృష్ణన్ సురేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అశ్వాపురం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు



చేపట్టారు.జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు, డిఎస్పి పర్యవేక్షణలో సిసిఎస్ బృందం, అశ్వాపురం పోలీసులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా విశ్వసనీయ సమాచారం మేరకు, గురువారం రోజు ఉదయం గొల్లగూడెం శివారులోని సీతారామ కెనాల్ బ్రిడ్జి వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా, అనుమానాస్పదంగా కనిపించిన ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించారు. విచారణలో వారు అశ్వాపురంలోని ఓం శక్తి, సాయిబాబా ఆలయాల్లో చోరీకి పాల్పడినట్లు అంగీకరించారు. వారి వద్ద నుంచి చోరీకి గురైన బంగారు, వెండి ఆభరణాలను పోలీసులు స్వాధీనం చేసుకుని ముగ్గురిని అరెస్ట్ చేశారు.

అరెస్టయిన నిందితులు షేక్ జానీ ఏ జానీ షరీఫ్ -- నవభారత్, పాల్వంచ (స్వస్థలం: రెడ్డిపాలెం, బూర్గంపహాడ్ మండలం); సప్మా కాంతారావు -- కమ్మరిగూడెం గ్రామం, వేలేరుపాడు మండలం, ఏలూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్; ఊర లింగయ్య -- కొత్తపేట గ్రామం, కేతపల్లి మండలం, నల్గొండ జిల్లా. విచారణలో భాగంగా నిందితుల గత నేర చరిత్రను పరిశీలించగా, షేక్ జానీపై 11, సప్మా కాంతారావుపై 14, ఊర లింగయ్యపై 8 చోరీ కేసులు ఉన్నట్లు వెల్లడైంది. అరెస్టు చేసిన నిందితులను న్యాయస్థానంలో హాజరుపరచనున్నట్లు డిఎస్పి అరుణ్ కుమార్ తెలిపారు. ఈ కేసును త్వరితగతిన ఛేదించి, నిందితులను అరెస్ట్ చేసి, చోరీ సొత్తును రికవరీ చేసిన అశ్వాపురం పోలీస్ సిబ్బంది, సిసిఎస్ బృందాన్ని డిఎస్పి ప్రత్యేకంగా అభినందించారు.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at SRI VENKATESWARA PRINTING SOLUTIONS, peerzadi guda, GHMC, medchal malkaj giri AND PUBLICATIONS, , Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONSContact No : 9440032006. MAIL ID : prajavaani006@gmail.comepaper.prajavaani.net

గ్రామీణ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తా



● ఎంపీడీఓ సుభాష్ చంద్రగౌడ్

కంగ్టి నవంబర్ 19, (ప్రజావాణి)కంగ్టి మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా గురువారం (ఎంపీడీఓ) సుభాష్ చంద్రగౌడ్ బాధ్యతలు స్వీకరించారు.ఇదివరకు తెలంగాణ గ్రామీణ అభివృద్ధి సంస్థలో ఫ్యాకల్టీగా విధులు నిర్వహించిన ఆయన బదిలీపై కంగ్టి మండలానికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రజలకు అందేలా కృషి చేస్తానన్నారు. గ్రామపంచాయతీల సమస్యల పరిష్కారానికి, అభివృద్ధి కార్యక్రమాల అమలుకు సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతో ముందుకు సాగుతానని పేర్కొన్నారు.

మహిళా సంఘాల భవనాలు ప్రారంభించిన వొడితల ప్రణవ్

- మహిళ సంఘాలకు కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో సముచిత స్థానం కల్పిస్తున్నాం
- గడ్డివాని పల్లి,భోగంపాడు గ్రామాల్లో నూతన్ వివో బిల్డింగ్ లను ప్రారంభించిన ప్రణవ్
- మహిళల చుట్టే కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు
- గడ్డివానపల్లి సర్పంచ్ గడ్డి శ్రీనివాస్ భోగంపాడు గ్రామ సర్పంచ్





జమ్మికుంట నవంబర్ 19 (ప్రజావాణి) కరీంనగర్ .జిల్లాఇల్లంతకుంట మండలాల్లోని పలుగ్రామాల్లో మహిళ సంఘాలవారికి, వారిసమావేశాలకు ఇబ్బందులు కలగకుండా వివోబిల్డింగ్. లుచాలా ఉపయోగపడతాయని,ఇందిరమ్మ పుట్టిన రోజు సందర్భంగా గ్రామాల్లో మహిళా సంఘాల భవనాలు ప్రారంభించడం సంతోషంగా ఉందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.గురువారం రోజున ఇల్లందకుంట మండల పరిధిలోనిగడ్డివానిపల్లి,భోగంపాడు గ్రామాల్లో నూతనంగా నిర్మించిన వివో భవనాలను కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు.అనంతరం మహిళసంఘాలనాయకురాల్లతో ముచ్చటించారు.కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు మహిళల ప్రాధాన్యతగా ఇస్తున్నామని,సంక్షేమంతో పాటు అభివృద్ధికి నిధులు కేటాయిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు,గ్రామ సర్పంచులు,ఇల్లందకుంట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,నాయకురాల్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రామస్వామి గుట్ట వద్ద ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి, పలు సూచనలు చేసిన రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదుల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి.





హుజూర్నగర్ నవంబర్ 19 (ప్రజావాణి) హుజుర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని రామస్వామి గుట్టవద్ద 110 ఎకరాలలో నిర్మిస్తున్న 2,160 ఇందిరమ్మ ఇండ్ల మోడల్ హౌసింగ్ కాలనీని త్వరలో ప్రారంభించనున్నట్లు రాష్ట్ర పౌరసరఫరాలు మరియు నీటి పారుదుల శాఖ మంత్రి కెప్టెన్ నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం హుజూర్నగర్ నియోజకవర్గ కేంద్రంలోనీ రామస్వామి గుట్ట వద్ద నిర్మించిన మోడల్ హౌసింగ్ కాలనీని, ఎలక్ట్రిసిటీ, స్ట్రీట్ లైట్, గ్రీనరీ, త్రాగునీరు, పైలాన్ స్తూపం, సభాస్థలి పరిశీలించి మిగిలి పోయిన పనులను త్వరితగతిన నాణ్యతతో పూర్తి చేయాలని, గ్రీనరీలో నాటిన మొక్కలకు నీరు అందించి మొక్కలు ఎండిపోకుండా చూడాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా ఉండాలని, అత్యంత అర్హులైన వారికి ప్రాధాన్యం ఇచ్చి, సూక్ష్మంగా పరిశీలించి ఎటువంటి అవకతవకలకు తావు లేకుండా ఈ ప్రక్రియ చేపడుతున్నట్లు ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ఎస్పీ కే నరసింహ, ఆర్డీవో శ్రీనివాసులు, మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాసులు, వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున్, సంబంధిత శాఖల అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, గుత్తేదారులు తదితరులు పాల్గొన్నారు.

మంచాల మండల బీజేపీ వివిధ మోర్చాల అధ్యక్షుల నియామకం

● మంచాల మండలంలో బీజేపీ అనుబంధ మోర్చాలకు అధ్యక్షుల వివరాలు ప్రకటింపు



ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నవంబర్ 19 ప్రజావాణి):మంచాల మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో వివిధ మోర్చాల అధ్యక్షుల పేర్లను ప్రకటించారు. ఈ మేరకు 2026 నవంబర్ 18న విడుదల చేసిన జాబితాలో ఆరుగురికి బాధ్యతలు కేటాయించారు.
నియమితులైన అధ్యక్షుల వివరాలు:
1. బీజేవైఎం అధ్యక్షుడు: ఒరుగంటి పూర్ణచంద్ గౌడ్ -- మంచాల గ్రామం.
2. ఎస్సీ మోర్చా అధ్యక్షుడు: కొప్పు మహేష్ -- కాగజ్ఘాట్ గ్రామం.
3. ఎస్టీ మోర్చా అధ్యక్షుడు: గొర్రెపాటి వినోద్ -- చన్నారెడ్డిగూడ గ్రామం.
4. ఓబీసీ మోర్చా అధ్యక్షుడు: ముక్కముల్ల ఇలయ్య -- తాళ్లపల్లి గూడ గ్రామం.
5. మహిళా మోర్చా అధ్యక్షురాలు: నంపల్లి ధనలక్ష్మి -- చిట్టాపూర్ గ్రామం.
6. కిసాన్ మోర్చా అధ్యక్షుడు: సురిగళ్ల రవీందర్ -- తిప్పాయిగూడ గ్రామం.
మండలంలో పార్టీ అనుబంధ మోర్చాలను బలోపేతం చేస్తూ, ఆయా విభాగాల ద్వారా ప్రజలకు మరింత చేరువ కావాలనే లక్ష్యంతో ఈ బాధ్యతలు అప్పగించినట్లు జాబితాలో పేర్కొన్నారు.

మియాపూర్ సర్వే నంబర్ 100 భూముల వివాదంపై ఆందోళన వద్దు.. బాధితులకు అండగా ఉంటా!

● సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో కాలనీవాసులకు PAC చైర్మన్ ఆరెకపూడి గాంధీ భరోసా







కూకట్పల్లి, నవంబర్ 19 (ప్రజావాణి): మియాపూర్ సర్వే నంబర్ 100 భూములకు సంబంధించి సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో ప్రశాంత్ నగర్, ఎంఏ నగర్, స్టాలిన్ నగర్ కాలనీల ప్రజల్లో నెలకొన్న ఆందోళనను తొలగించి, వారికి భరోసా కల్పించేందుకు PAC చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ రంగంలోకి దిగారు. గురువారం తాజా మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్‌తో కలిసి ఆయా కాలనీల్లో పర్యటించి, నివాసితులతో సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.
ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ.. ఎన్నో సంవత్సరాలుగా తాము ఈ ప్రాంతాల్లో నివసిస్తున్నామని, సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో తమ భవిష్యత్తుపై తీవ్ర ఆందోళనకు గురవుతున్నామని తెలిపారు. తమ సమస్యను మానవతా దృక్పథంతో రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని, తమకు అండగా నిలవాలని గాంధీని కోరారు. గతంలో ఆయన హయాంలో కాలనీల్లో రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు వంటి మౌలిక వసతులు కల్పించి ఆదర్శవంతమైన కాలనీలుగా తీర్చిదిద్దారని కృతజ్ఞతలు తెలిపారు.
ఈ సందర్భంగా PAC చైర్మన్ ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ.. న్యాయస్థానాల తీర్పులను గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని స్పష్టం చేశారు. అయితే ఈ వ్యవహారంలో అమాయక కుటుంబాలకు న్యాయం జరిగేలా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రశాంత్ నగర్, ఎంఏ నగర్, స్టాలిన్ నగర్ కాలనీవాసుల సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కలెక్టర్‌తో పాటు ప్రభుత్వ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.ప్రజలు ఎవరూ అధైర్యపడవద్దని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. రాజకీయ ప్రయోజనాల కోసం కొందరు తప్పుడు ప్రచారాలు చేస్తూ, లేనిపోని అపోహలు సృష్టించి ప్రజల్లో గందరగోళం కలిగించే ప్రయత్నం చేస్తారని, అలాంటి వదంతులను నమ్మవద్దని సూచించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్య పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తానని స్పష్టం చేశారు.అదేవిధంగా ప్రశాంత్ నగర్, ఎంఏ నగర్, స్టాలిన్ నగర్, పీఏ నగర్ కాలనీల్లో గతంలో రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు తదితర మౌలిక సదుపాయాలను కల్పించి అభివృద్ధి చేసినట్లు గాంధీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు, నివాసితులు తదితరులు పాల్గొన్నారు.

మంచాలలో ఘనంగా స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

● పేద ప్రజలకు ఇందిరాగాంధీ చేసిన సేవలు మరువలేనివి: కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎడ్మ నరేందర్ రెడ్డి ఐకాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు నీల కృష్ణ ముదిరాజ్. ఆధ్వర్యంలో ఇందిరా గాంధీకి చిత్రపటానికి పూలమాలలు వేయడం జరిగింది.





మంచాల, నవంబర్ 19 (ప్రజావాణి):మంచాల మండల కేంద్రంలో స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మంచాల గ్రామ శాఖ అధ్యక్షుడు నీల కృష్ణ ముదిరాజ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎడ్మ నరేందర్ రెడ్డి, మంచాల గ్రామ సర్పంచ్ ఏర్పుల మానస వినయ్, ఉపసర్పంచ్ పందుగుల లింగంగౌడ్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.
ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎడ్మ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. స్వర్గీయ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ దేశ ప్రజలకు, ముఖ్యంగా పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు చేసిన సేవలు మరువలేనివని అన్నారు. ఆనాడే 'గరీబీ హటావో' నినాదంతో పేద ప్రజల అభ్యున్నతికి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిన గొప్ప నాయకురాలు ఇందిరాగాంధీ అని కొనియాడారు. నేడు తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలకు ఇందిరాగాంధీ పేరు పెట్టడం ఆమె ఆశయాలకు ఇస్తున్న గౌరవమని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదలకు సొంతింటి కల నెరవేర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఇందిరాగాంధీ అడుగుజాడల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతోందని అన్నారు.అనంతరం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన ఆసరా పింఛన్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

చలో మేడారం పోస్టర్ ఆవిష్కరణ ఉద్యమకారుల హక్కుల సాధనకు మరో పోరుబాట

- సమ్మక్క సారలమ్మ సాక్షిగా మేడారంలో మహాపాదయాత్ర
- కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి
- ఈనెల 22న జరిగే మహాపాదయాత్రను విజయవంతం చేయండి
- తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర సెక్రటేరి జనరల్ ఎక్కటీ సంజీవరెడ్డి పిలుపు





జమ్మికుంట నవంబర్ 19 (ప్రజావాణి)జమ్మికుంటతెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎన్నో త్యాగాలు చేసి అలుపెరుగని పోరాటాలు సాగించిన ఉద్యమకారుల హక్కుల సాధన కోసం మరో పోరాటానికిసిద్ధమవుతున్నామని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర సెక్రెటరీ జనరల్ ఎక్కడి సంజీవరెడ్డి అన్నారు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు ఈనెల 22న మేడారంలో నిర్వహించనున్న 'సమ్మక్కసారలమ్మ చలో మేడారం మహాపాదయాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారుఈ సందర్భంగా చలోమేడారంమహాపాదయాత్రకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం సంజీవరెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమకారులు తమ కుటుంబాలను వ్యక్తిగత జీవితాలను సైతం పక్కనపెట్టి ఉద్యమంలో పాల్గొన్నారని గుర్తు చేశారువారి త్యాగాలు పోరాటాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్ర కల సాకారమైందని పేర్కొన్నారు అలాంటి ఉద్యమకారులకు నేటికీ తగిన గుర్తింపు గౌరవం ప్రభుత్వపరమైన భరోసా కల్పించాల్సిన అవసరం ఉందన్నారుఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో తెలంగాణ ఉద్యమకారులకు పలు హామీలు ఇచ్చిందని, ఆ హామీలను అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను కేవలం ప్రకటనలకే పరిమితం చేయకుండా వాటి అమలు ప్రక్రియను తక్షణమే ప్రారంభించాలని డిమాండ్ చేశారుఉద్యమకారుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు హక్కుల సాధన కోసం ఈనెల 22వ తేదీ ఆదివారం ఉదయం 11 గంటలకు మేడారంలో మహాపాదయాత్ర చేపడుతున్నట్లు తెలిపారు మేడారంలోని జంపన్న వాగు నుంచి ప్రారంభమై సమ్మక్క--సారలమ్మ గద్దెల వరకు ఈ మహాపాదయాత్ర కొనసాగుతుందని వివరించారుసమ్మక్క--సారలమ్మల పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని తెలంగాణ ఉద్యమకారుల న్యాయమైన హక్కుల సాధన కోసం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు తెలంగాణ రాష్ట్ర సాధనలో భాగస్వాములైన ప్రతి ఉద్యమకారుడు ఈ మహాపాదయాత్రలో పాల్గొని ఐక్యతను చాటాలని కోరారు ఉద్యమకారుల సమస్యల పరిష్కారం, మేనిఫెస్టో హామీల అమలు లక్ష్యంగా చేపడుతున్న ఈ కార్యక్రమానికి ఉద్యమ సంఘాలు, ప్రజాసంఘాలు తెలంగాణ అభిమానులు మద్దతుగా నిలవాలని విజ్ఞప్తి చేశారుఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ ములుగు జిల్లా కమిటీ రాష్ట్ర కమిటీల ఆధ్వర్యంలో ఈ మహాపాదయాత్ర నిర్వహించనున్నట్లు సంజీవరెడ్డి వెల్లడించారుతెలంగాణ కోసం పోరాడిన ఉద్యమకారులకు న్యాయం జరగాలివారి త్యాగాలకు తగిన గుర్తింపు లభించాలి ఇచ్చిన హామీలు అమలులోకి రావాలిఅనే లక్ష్యంతో చేపడుతున్న చలో మేడారం మహాపాదయాత్రను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో రాష్ట్ర సెక్రెటరీ జనరల్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఎక్కడ సంజీవరెడ్డి కరీంనగర్ జిల్లా ప్రెసిడెంట్ అధ్యక్షులు మూడేడ్ల కుమారస్వామి హుజురాబాద్ నియోజకవర్గం ఇన్చార్జి ఆరే రమేష్ రెడ్డి మోతే స్వామి పాతకాల ఓదెలు బిట్ల శ్రీనివాస్ ఇల్లందుల శ్రీనివాస్ ఎజ్జ తిరుపతి. పోచం వెంకన్న కన్నూరి శ్రీనివాసుగడ్డి కొమురయ్య గడ్డి రాములు తోడేటి జితేందర్. యమ శ్రీనివాసుఅన్నారపు వీరస్వామిగాజ రాజయ్య అబ్బీడి శ్రీపాల్ రెడ్డి దాసరి తిరుపతిరెడ్డి బండి మల్లయ్య ఉప్పుల మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు

కంఠమహేశ్వర స్వామికి ఘనంగా జలాభిషేకం

● కోనాపురంలో భక్తిశ్రద్ధలతో గౌడ సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు



చెన్నారావుపేట నవంబర్ 19 ప్రజావాణి మండలంలోని కోనాపురం గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ కంఠమహేశ్వర స్వామి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా గురువారం స్వామివారికి గౌడ కులస్తులు భక్తిశ్రద్ధలతో జలాభిషేకం నిర్వహించారు.ముందుగా గ్రామ దేవతకు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం గౌడన్నలు, మహిళలు, యువకులు జలబిందెలతో గ్రామంలో ఊరేగింపుగా బయలుదేరారు. భక్తుల కోలాహలం, జయజయధ్వానాల నడుమ ఊరేగింపు శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయం సమీపంలోని కంఠమహేశ్వర స్వామి ఆలయానికి చేరుకుంది. అక్కడ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి జలాభిషేకం చేశారు.గౌడ కులస్తుల ఆధ్యాత్మిక సంప్రదాయాలకు, ఐక్యతకు ప్రతీకగా ఈ ఉత్సవాలు నిలుస్తున్నాయని గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గీత కార్మికులు, గౌడ సంఘం పెద్దలు, మహిళలు, యువకులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే జారె.... అర్హులకు సంక్షేమ పథకాల అందజేత

- రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన
- రాజీవ్ గాంధీ, ఇందిరా గాంధీ నూతన విగ్రహాల ఆవిష్కరణ
- 76 మంది లబ్ధిదారులకు రూ.57.71 లక్షలకు పైగా ఆర్థిక సాయం అందజేత





ప్రజావాణి భద్రాద్రి జిల్లా ప్రతినిధి నవంబర్ 19 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంలో. ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు ముందుగా రింగ్ రోడ్డు సెంటర్‌లో రోడ్డు విస్తరణ పనులకు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు పట్టణంలో పెరుగుతున్న రాకపోకలకు అనుగుణంగా రహదారుల విస్తరణతో ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కలుగుతాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు అనంతరం అదే సెంటర్‌లో భారత మాజీ ప్రధానులు రాజీవ్ గాంధీ. ఇందిరా గాంధీ. నూతన విగ్రహాలను ఆవిష్కరించారు దేశ అభివృద్ధికి వారు చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు తదుపరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వివిధ సంక్షేమ పథకాల కింద మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 31 మంది లబ్ధిదారులకు రూ.9,66,400 విలువైన చెక్కులు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాల ద్వారా 48 మంది లబ్ధిదారులకు రూ.48,05,568 విలువైన చెక్కులను పంపిణీ చేశారు మొత్తం 76 మంది లబ్ధిదారులకు రూ.57,71,968 ఆర్థిక సాయం అందజేశారు అనారోగ్యంతో బాధపడుతున్న సామాన్య కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఆర్థిక భరోసాగా నిలుస్తుండగా ఆడపిల్లల వివాహాలకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలు అండగా నిలుస్తున్నాయని తెలిపారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జూపల్లి శశికళ. వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు. జూపల్లి ప్రమోద్. కౌన్సిలర్లు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు,

సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఎమ్మెల్యే సాంబశివరావునీ, మర్యాద పూర్వకంగా కలిసిన కుంజా కవిత



భద్రాద్రి జిల్లా బ్యూరో, నవంబర్ 19 (మన ప్రజావాణి): హైదరాబాద్ లోని సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మగ్దూం భవన్లో గురువారం రోజు కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావునీ మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ ఎమ్మెల్యే కుంజా బిక్షం కుమార్తె కుంజా కవిత, ఈ సందర్భంగా సాంబశివరావుకి బిక్షంకు మధ్య ఉన్న సాన్నిహిత్యం కోసం చర్చించుకుని, పరస్పరం ఆత్మీయంగా మాట్లాడుకున్నారు. నా జీవిత ప్రయాణంలో అతని అనుభవాలు, సహాయసహకారాలు ఎప్పుడూ అందించాలని కోరారని ఆమె తెలిపారు.

బాలికపై లైంగిక దాడి కేసులో నిందితుడికి ఏడేళ్ల జైలు



మెదక్, నవంబర్ 19 (ప్రజావాణి) ప్రతినిధి బాలరాజు: పెద్ద శంకరంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో 17 ఏళ్ల బాలికపై లైంగిక దాడికి పాల్పడిన కేసులో నిందితుడు వడ్య సురేష్ కు ఫాస్ట్ ట్రాక్ పోక్సో న్యాయస్థానం ఏడేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.20 వేల జరిమానా విధించింది.
ఈ వివరాలను మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్ తెలిపారు.
నిందితుడు సురేష్ బాలికను ప్రేమిస్తున్నానని వెంటపడి, పెళ్లి చేసుకుంటానని నమ్మించి లైంగిక దాడికి పాల్పడ్డాడు. అనంతరం హైదరాబాద్ కు వెళ్లిపోయి ఫోన్ లో మాట్లాడుతూ వచ్చాడు. 12.03.2022న పెళ్లి చేసుకుంటానని నమ్మించి హైదరాబాద్ కు రావాలని కోరాడు. దీంతో బాలిక శంకరంపేట-ఎ నుంచి అద్దె ఆటోలో హైదరాబాద్ కు బయలుదేరింది.
బాలిక ఒంటరిగా ప్రయాణిస్తుండటంపై అనుమానం వచ్చిన ఆటో డ్రైవర్ ఆమెను జోగిపేట పోలీస్ స్టేషన్ లో అప్పగించాడు. పోలీసులు బాలికను ఇంటి వద్దకు చేర్చారు. నిందితుడు పెళ్లికి నిరాకరిస్తున్నాడని బాలిక తల్లికి తెలపడంతో, ఆమె ఫిర్యాదు మేరకు 23.03.2022న శంకరంపేట-ఎ పోలీస్ స్టేషన్ లో ఏఎస్ఐ అశోక్ కుమార్ కేసు నమోదు చేశారు.
ఈ కేసులో అప్పటి దర్యాప్తు అధికారి సీఐ జార్జ్ విచారణ చేపట్టి సాక్ష్యాధారాలను సేకరించి న్యాయస్థానంలో సమర్పించారు. స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ బాలయ్య సమర్థవంతంగా వాదనలు వినిపించారు. ఇరుపక్షాల వాదనలు, సాక్ష్యాధారాలను పరిశీలించిన ఫాస్ట్ ట్రాక్ పోక్సో న్యాయమూర్తి ఆర్.ఎం. సుభాషిణి నిందితుడికి ఏడేళ్ల కఠిన కారాగార శిక్ష, రూ.20 వేల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు.ఈ కేసులో నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన ఐఓ సీఐ జార్జ్, పీపీ బాలయ్య, శంకరంపేట ఎస్సై ప్రవీణ్ రెడ్డి, కోర్టు లైజన్ అధికారులు ఎస్సై విఠల్, కానిస్టేబుల్ కృష్ణ గౌడ్, సీడీఓ విటోబాలను జిల్లా ఎస్పీ అభినందించారు.

మురసు తుఫాను ప్రభావంతో నష్టపోయిన పంట పొలాలను పరిశీలించిన బి ఆర్ ఎస్ నాయకులు

- అశ్వారావుపేటలో బి ఆర్ ఎస్ నేతల క్షేత్రస్థాయి పర్యటన..
- రైతులకు ఎకరానికి రూ.50 వేల పరిహారం ఇవ్వాలి
- తెగిన రోడ్లు, చెరువులకు తక్షణ మరమ్మతులు చేపట్టాలి





ప్రజావాణి భద్రాద్రిజిల్లా ప్రతినిధి నవంబర్ 19

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మురసు తుఫాన్ సృష్టించిన బీభత్సంతో అశ్వారావుపేట మండలంలో రైతులు, సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండల బీఆర్ఎస్ నాయకులు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రజల కష్టాలు తెలుసుకునేందుకు క్షేత్రస్థాయిలో పర్యటించిన బీఆర్ఎస్ నాయకులు దెబ్బతిన్న రహదారులు, తెగిపోయిన చెరువుల కట్టలు, నీట మునిగి నష్టపోయిన పంట పొలాలను పరిశీలించారు.
తెగిన రోడ్లు.. ప్రయాణికులకు నరకం
ముందుగా గుర్రాలచెరువు -- ముద్దలగూడెం గ్రామాల మధ్య దెబ్బతిన్న రహదారి కల్వర్టును పరిశీలించారు. తుఫాన్ ప్రభావంతో రహదారులు దెబ్బతినడంతో గ్రామాల మధ్య రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడిందని, ప్రయాణికులు, వాహనదారులు నిత్యం ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అనంతరం అచ్యుతాపురం సాగారం చెరువు, ఉట్లపల్లి అంకమ్మ చెరువు తెగిపోయిన కట్టను పరిశీలించారు. చెరువుల కట్టలు తెగిపోవడం వల్ల సాగునీటి వనరులకు నష్టం వాటిల్లడమే కాకుండా పరిసర ప్రాంతాల్లోని రైతుల పరిస్థితి ఆందోళనకరంగా మారిందన్నారు.తుఫాన్ కారణంగా పంటలు దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయారని, పెట్టుబడులు పెట్టి పంట చేతికొచ్చే సమయంలో ప్రకృతి విపత్తు రైతులను అప్పుల ఊబిలోకి నెట్టిందని బీఆర్ఎస్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల కన్నీళ్లు తుడవాల్సిన ప్రభుత్వం నష్టాలపై ఇప్పటివరకు సరైన చర్యలు తీసుకోకపోవడం దారుణమని విమర్శించారు.
కాంగ్రెస్ ప్రభుత్వానికి బి ఆర్ ఎస్ డిమాండ్లు
తుఫాన్ కారణంగా పంటలు నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.50 వేల చొప్పున తక్షణ పరిహారం అందించాలి.రైతుల బ్యాంకు రుణాలను పూర్తిగా రద్దు చేయాలి.తెగిపోయిన రహదారులను యుద్ధప్రాతిపదికన పునరుద్ధరించాలి. దెబ్బతిన్న చెరువుల కట్టలకు తక్షణ మరమ్మతులు చేపట్టాలి.
పంట నష్టాలపై సమగ్ర సర్వే నిర్వహించి బాధిత రైతులందరికీ న్యాయం చేయాలి.ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని, కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో సహాయక చర్యలు చేపట్టాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు.
ప్రజల పక్షాన.. రైతుల కోసం బి ఆర్ ఎస్ పోరాటం
అధికారంలో ఉన్నా లేకపోయినా ప్రజల కష్టాల్లో అండగా నిలవడమే తమ బాధ్యత అని బీఆర్ఎస్ నాయకులు స్పష్టం చేశారు. దెబ్బతిన్న రోడ్లు, చెరువులు, పంట పొలాల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ డాక్టర్ ఉదయ జ్యోతి, డాక్టర్ ప్రసాద్, సత్యవరపు సంపూర్ణ, గుడవర్తి వెంకటేశ్వరరావు, జుజ్జరపు శ్రీరామ్ మూర్తి, మోటూరి మోహన్, మాజీ సర్పంచ్ లు సోని శివశంకర్ ప్రసాద్, రామలక్ష్మియ్య, మరియమ్మ,కానసోత్ నవీన్, శెట్టిపల్లి రఘురాం, తగరం జగన్నాథం, నార్లపాటి చిన్న అబ్బాయి, ఈదర్ రాంబాబు, సోమ్లా, ముత్యలరావు,చెన్నాపురం, లక్షణ్ రావుతో పాటు బీఆర్ఎస్ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిళా సాధికారతకు మరో ముందడుగు

సిరిసేడులో మహిళా సమాఖ్య భవనం ప్రారంభం

- గ్రామ సర్పంచ్ రేణుకుంట్ల శ్యామల కుమార్ ప్రారంభించారు





జమ్మికుంట నవంబర్ 19 (ప్రజావాణి) కరీంనగర్ జిల్లాఇల్లందకుంట మండలంలోని సిరిసేడు గ్రామంలో మహిళా సమాఖ్య భవనాన్ని గ్రామ సర్పంచ్ రేణుకుంట్ల శ్యామల కుమార్ ప్రారంభించారుగతంలో మహిళా సంఘాల సభ్యులు చెట్ల కింద సమావేశాలు నిర్వహిస్తూ ఇబ్బందులు ఎదుర్కొనేవారని నూతన భవనం వారికి ఎంతో ఉపయోగకరంగా నిలుస్తుందని తెలిపారు మహిళల ఆర్థిక సామాజిక అభివృద్ధితో పాటు స్వయం సహాయక సంఘాల కార్యకలాపాలకు ఈ భవనం దోహదపడనుంది కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు మహిళా సంఘాల సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు

పీ.ఎం.శ్రీ గడ్డిపల్లి మోడల్ జూనియర్ కళాశాలను సందర్శించిన డీఐఈఓ

- విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి -- జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి బి. సులోచన రాణి



గరిడేపల్లి, నవంబర్ 19 (ప్రజావాణి):సూర్యాపేట జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారిగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన బి. సులోచన రాణి పీ.ఎం.శ్రీ గడ్డిపల్లి మోడల్ జూనియర్ కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాలలో విద్యా బోధన, విద్యార్థుల ప్రగతి, పరీక్షల సన్నద్ధత తదితర అంశాలను పరిశీలించారు.ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం నూతన సిలబస్‌లో చేసిన మార్పులు, ప్రాక్టికల్ పరీక్షల నిర్వహణపై అధ్యాపకులకు పలు సూచనలు చేశారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ పరీక్షల సమయం సమీపిస్తున్నందున ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో, ప్రణాళికాబద్ధంగా చదువుకోవాలని సూచించారు. 100 శాతం ఉత్తీర్ణత సాధించి కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, మనోధైర్యాన్ని నింపారు.అనంతరం కళాశాలలోని ప్రయోగశాలలను సందర్శించి ప్రాక్టికల్ సౌకర్యాలను పరిశీలించారు. ప్రయోగశాలల నిర్వహణ చాలా బాగుందని ప్రశంసించారు. విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడంతో పాటు ఉత్తమ ఫలితాలు సాధించేలా అధ్యాపకులు సమష్టిగా కృషి చేయాలని సూచించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె. ప్రసన్నకుమారి జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి బి. సులోచన రాణికి శుభాకాంక్షలు తెలిపారు. ఆమె అందించిన సూచనలను పాటిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి, ఈ విద్యా సంవత్సరంలో మెరుగైన ఫలితాలు సాధిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డి. నాగరాజు, సతీష్ కుమార్, శైలజ, వీరభద్రం, వెంకటేశ్వర్లు, చిన్న బాలయ్య, విష్ణువర్ధన్, శ్రవణ్ కుమార్, శాంతి ప్రియ, డాక్టర్ కందుల శివకృష్ణ, దామ్లా, మల్లికార్జున్ రెడ్డి, అనిల్, రాజేష్, శ్రీనుతో పాటు కళాశాల అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఆటో యూనియన్ సభ్యులు.. రూ. 10 వేల ఆర్థిక సహాయం అందజేత



చెన్నారావుపేట నవంబర్ 19 ప్రజావాణి చెన్నారావుపేట మండల కేంద్రానికి చెందిన ఆటో యూనియన్ సభ్యుడు సూర తిరుపతి ఇటీవల మరణించగా, ఆయన దశ దిన కర్మ సందర్భంగా ఆటో యూనియన్ సభ్యులు కుటుంబాన్ని పరామర్శించారు. యూనియన్ తరఫున తిరుపతి కుటుంబానికి రూ. 10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.అనంతరం ఆటో యూనియన్ అధ్యక్షుడు సిద్ద ఉపేందర్ తిరుపతి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు.ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ ఉపాధ్యక్షుడు కరెడ్ల శివ, ప్రధాన కార్యదర్శి చిన్నయ్య, క్యాషియర్ ఉప్పుల రాజు, సహాయ కార్యదర్శి నసుమాస గవాస్కర్, జాయింట్ సెక్రటరీ బత్తిని కుమారస్వామి, సభ్యులు కందగట్ల కుమారస్వామి, జంపాల భాస్కర్, మాజీ ఆటో డ్రైవర్లు బొంత శ్రీను, బొంత కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి ఏవియేషన్ ఒలింపియాడ్‌కు విద్యార్థుల ఎంపిక

- కేజీబీవీ తంగళ్లపల్లి విద్యార్థినులకు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అభినందన



రాజన్న సిరిసిల్ల.ప్రజావాణి జాతీయ స్థాయి ఏవియేషన్ ఒలింపియాడ్‌కు జిల్లాలోని ఇద్దరు కేజీబీవీ విద్యార్థులు ఎంపిక కాగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ వారిని అభినందించారు.
ఈ ఏడాది జాతీయ స్థాయి ఏవియేషన్ ఒలింపియాడ్‌లో దేశవ్యాప్తంగా 12,440కు పైగా పాఠశాలల నుంచి మొత్తం 2,09,280 మంది విద్యార్థులు హాజరుకాగా, జాతీయ స్థాయి ఫైనల్ పోటీలకు దేశవ్యాప్తంగా 145 మంది ప్రతిభావంతులైన విద్యార్థులు మాత్రమే అర్హత సాధించారు.
రాష్ట్రం నుంచి మొత్తం ఐదుగురు విద్యార్థులు జాతీయ స్థాయి ఫైనల్‌కు ఎంపిక కాగా, వారిలో ఇద్దరు విద్యార్థినులు తంగళ్లపల్లి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయానికి చెందిన అలూరి స్మిత -- 9వ తరగతి, తోంటి రితీష -- 10వ తరగతి విద్యార్థులు ఒలింపియాడ్‌లో నిర్వహించిన మూడు దశల పోటీలను విజయవంతంగా అధిగమించి జాతీయ స్థాయి ఫైనల్‌కు అర్హత సాధించగా, వారిని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో గురువారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అభినందించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. జిల్లా విద్యార్థినులు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికవడం గర్వకారణమని కొనియాడారు.ఈ సందర్భంగా విద్యార్థినులు న్యూఢిల్లీలో పాల్గొననున్న కేజీబీవీ తంగళ్లపల్లి విద్యార్థినుల ప్రతిభను ప్రశంసిస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు .కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి విజయ సాగర్, జీ సీ డీ ఓ పద్మజ తదితరులు ఉన్నారు.

ఆరుతడి పంటల సాగుపై రైతులకు అవగాహన

- తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించాలి
- నీటి వనరులను బట్టి పంటల ఎంపిక
- ప్రభుత్వ సబ్సిడీ పథకాలను వినియోగించుకోవాలి



పెంచికల్‌పేట్, (ప్రజావాణి): రైతులు సంప్రదాయ వరి సాగుకు ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలని మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ సూచించారు. మండలంలోని కొండపల్లి, పెంచికల్‌పేట్ గ్రామాల్లో రైతులకు సాగు విధానాలపై అవగాహన కల్పించారు. జొన్న, సజ్జ, కందులు వంటి పంటల సాగుతో నీటి వినియోగాన్ని తగ్గించడంతో పాటు పెట్టుబడి వ్యయాన్ని నియంత్రించుకోవచ్చని తెలిపారు. వ్యవసాయ శాఖ అందించే సబ్సిడీ విత్తనాలు, బిందు సేద్యం, నేల పరీక్షల సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆధునిక సాగు పద్ధతులపై వ్యవసాయ అధికారుల సలహాలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఈఓలు శ్రీవిద్య, శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు

ఘట్‌కేసర్ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరా అంతరాయం....

● నిర్వహణ పనులకు వినియోగదారులు సహకరించాలి: ఇన్చార్జి ప్రసన్నాంజనేయులు

ఘట్‌కేసర్, నవంబర్ 19: సబ్‌స్టేషన్ నిర్వహణ పనుల కారణంగా నవంబర్ 20వ తేదీ శుక్రవారం ఘట్‌కేసర్ పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనుందని విద్యుత్ శాఖ ఇన్చార్జి ప్రసన్నాంజనేయులు తెలిపారు.ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు వెల్లడించారు.

విద్యుత్ సరఫరా నిలిచిపోయే ప్రాంతాల్లో అంబేద్కర్ నగర్, ఫకీర్ తకియా, ఘనాపురం, లింగాపూర్, మైసమ్మ గుట్ట, పద్మశాలిగూడ, పోతరాజుగూడ, శివారెడ్డిగూడ, యాంనంపేట్, ఐ.కె.గూడ, హెచ్‌పీసీఎల్, బీపీసీఎల్ కంపెనీలతో పాటు ఘట్‌కేసర్ పట్టణంలోని గాంధీనగర్, గీతామందిర్, జగదాంబ థియేటర్, కుమ్మరిబస్తీ, మూడు గుళ్లు, సాయిబాబా టెంపుల్, సాయిరాం నగర్, శాంతినగర్, టీచర్స్ కాలనీ, టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ పరిసర ప్రాంతాలు, వివేకానంద ఈడబ్ల్యూఎస్ కాలనీ, బ్రూక్‌బాండ్ కాలనీ, బుగ్గనగర్, గురుకుల్ ప్రాంతం, మారుతీనగర్, ఎస్సీ బస్తీ, బాలాజీనగర్ తదితర ప్రాంతాలు ఉన్నాయి.నిర్వహణ పనులను నిర్దిష్ట సమయంలో పూర్తి చేసి వీలైనంత త్వరగా విద్యుత్ సరఫరాను పునరుద్ధరించేందుకు సిబ్బంది కృషి చేస్తారని పేర్కొన్నారు. విద్యుత్ అంతరాయం వల్ల కలిగే అసౌకర్యానికి చింతిస్తున్నామని, వినియోగదారులు విద్యుత్ శాఖకు సహకరించాలని ప్రసన్నాంజనేయులు విజ్ఞప్తి చేశారు.

ప్రముఖ పారిశ్రామికవేత్త, సమాజ సేవకులు

● అల్లం స్వప్న దేవి జన్మదిన వేడుకలు



నవంబర్ 19.ప్రజావాణి న్యూస్ /సంగెం సంగెం మండల కేంద్రంలోని టీమ్ ఏబీఆర్ సభ్యులు రేవంత్ రాథోడ్,బోడ హరి నాయక్,బాదావత్ లాల్ సింగ్ ఆధ్వర్యంలో సంగెం మండల కేంద్రంలో ఘనంగా కేక్ కటింగ్, పండ్ల పంపిణీ కార్యక్రమం ప్రముఖ పారిశ్రామికవేత్త సమాజ సేవకులు అల్లం బాలకిషోర్ రెడ్డి సతీమణి, అల్లం బాలకిషోర్ రెడ్డి ఫౌండేషన్ చైర్మన్ అల్లం స్వప్న దేవి జన్మదినాన్ని పురస్కరించుకుని సంగెం మండల కేంద్రంలో టీమ్ ఏబీఆర్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారుసందర్భంగా కేక్ కట్ చేసి అల్లం స్వప్న దేవి జన్మదిన వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు అనంతరం ప్రజలకు పండ్లు పంపిణీ చేసి తమ అభిమానాన్నిఆప్యాయతను చాటుకున్నారు.జన్మదిన వేడుకలను కేవలం సంబరాలకే పరిమితం చేయకుండా సేవా కార్యక్రమాలతో నిర్వహించడం ద్వారా టీమ్ ఏబీఆర్ సభ్యులు తమ సామాజిక బాధ్యతను చాటుకున్నారు.ఈ సందర్భంగా టీమ్ ఏబీఆర్ సభ్యులు రేవంత్ రాథోడ్ మాట్లాడుతూ అల్లం బాలకిషోర్ రెడ్డి నాయకత్వాన్ని సంగెం మండల ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. ఎంతోమంది పేదలు ఆపదలో ఉన్నవారు ఆయనను సంప్రదించినప్పుడు ఒక్క క్షణం కూడా ఆలోచించకుండా వారి సమస్యలను పరిష్కరించేందుకు అన్ని విధాలుగా ప్రయత్నిస్తూ అండగా నిలుస్తారని ఆపదలో ఉన్నవారికి సహాయం చేయడమే తన బాధ్యతగా భావించే గొప్ప మనస్తత్వం ఆయనదని కొనియాడారు.త్వరలోనే సంగెం మండలంలో కూడా అల్లం బాలకిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయని తెలిపారు.ఇప్పటికే మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు ఆయన నాయకత్వం రావాలని తమ ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షిస్తున్నారని పేర్కొన్నారు.అల్లం బాలకిషోర్ రెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ ఆయన సేవా కార్యక్రమాల్లో భాగస్వామిగా ఉంటూ సామాజిక సంక్షేమానికి అంకితమవుతున్న ఆయన సతీమణి అల్లం స్వప్న దేవి గా జన్మదిన వేడుకలను సంగెం మండల కేంద్రంలో నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని రేవంత్ రాథోడ్ తెలిపారు. అల్లం స్వప్నదేవి ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని మరెన్నో సేవా కార్యక్రమాలకు స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో దేవన్నపేట హనుమకొండ ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్ చైర్మన్ బానోతు మోహన్ నాయక్ గ్రామ పార్టీ అధ్యక్షులు వెలుపల కుమారస్వామి చింతల సమ్మయ్య మాజీ వార్డు మెంబర్ బానోతు మహేందర్,ధరావత్ రాజు, అంగోతు శంకర్,అల్లెపు శ్యాంసుందర్,అల్లెపు సమ్మయ్య,గుండేటి సుశీల, కొండేటి రమడి, శాంతమ్మ, జిల్లాకాంగ్రెస్ పార్టీ ,మాజీ ఉపాధ్యక్షులు ఎస్సీ సెల్ నాయకులు మెట్టుపల్లి ఏలియా,మండల ప్రజలు మరియు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పైరవీలకు తావులేకుండా బాధితులకు న్యాయం: ఎస్పై పొన్నాల గోవర్ధన్



చెన్నారావుపేట నవంబర్ 19 ప్రజావాణి చట్టానికి లోబడి నడుచుకునే ప్రతి పౌరుడికి రక్షణ కల్పిస్తూ ప్రజల మన్ననలు పొందుతానని చెన్నారావుపేట నూతన ఎస్పై పొన్నాల గోవర్ధన్ స్పష్టం చేశారు. ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఆయనను సామాజిక, జాతీయవాద ఉద్యమ నేత, నర్సంపేట నియోజకవర్గ పోటీ అభ్యర్థి తెలంగాణ శ్రీనివాస్ నాయక్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎస్పైకి పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించి స్వీట్లు తినిపించారు. అనంతరం ఎస్పై మాట్లాడుతూ.. పోలీసులు శాంతికి మారుపేరని, స్టేషన్‌లో పైరవీలకు తావులేకుండా నేరుగా బాధితులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.తెలంగాణ శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ.. పోలీసులు జంక్షన్‌లో ట్రాఫిక్ సిగ్నల్ లాంటి వారని, వారి సేవలు లేనిదే ప్రజల సమస్యలు పరిష్కారం కావని అన్నారు. పోలీస్ వ్యవస్థపై అవగాహన లేకుండా కొందరు రాజకీయ నాయకులు ఇష్టానుసారంగా మాట్లాడటం తగదని, వారి త్యాగాలను గుర్తించి మసలుకోవాలని సూచించారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శ్యాంసుందర్, కానిస్టేబుళ్లు యాకయ్య, రమేష్, నాయకులు బాదావత్ రాజు, అనసూయ, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

పెద్ద ఏడ్గీ తాండలో ఇల్లు దగ్ధం..

● (25 వేల రూపాయలు నగదు లక్ష రూపాయలు ఆస్తి నష్టం)
● వెంటనే స్పందించిన గ్రామ సర్పంచ్ అనిల్ కుమార్, స్థానికులు కలిసి మంటలు ఆర్పివేత..



మన ప్రజావాణి జుక్కల్ ఆర్ సి ప్రతినిధి నవంబర్ 19కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలంలోని పెద్ద ఏడ్గీ తాండలో గురువారం మధ్యాహ్నం ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది.. ఈ ఘటనలో తాండకు చెందిన జాదవ్ గోపాల్ ఇల్లు దగ్ధమైంది. ఇంట్లోని దేవుని గుడిలో వెలుగుతున్న దీపం కారణంగా ఈ ప్రమాదం జరిగినట్లు తెలిసింది.. అగ్ని ప్రమాదం సంభవించగానే తాండవాసులు పెద్ద ఏడ్గీ గ్రామ సర్పంచ్ అనిల్ కుమార్ కు సమాచారం అందించారు.. దీంతో ఆయన హుటాహుటిగా తాండకు చేరుకొని వెంటనే ట్యాంకర్ ద్వారా నీళ్లు తెప్పించారు.. స్థానికుల సహకారంతో మంటలను ఆర్పి వేశారు.. అప్పటికే ఇల్లు సగభాగం కాలిపోయింది.. ఇంట్లో ఉన్న రూ..25000 వేల నగదు తో పాటు బియ్యం, పప్పులు, జొన్నలు, దుస్తులు, ఇతర గృహోపకరణాలు పూర్తిగా దగ్ధమయ్యాయని ఇంటి యజమాని జాదవ్ గోపాల్ తెలిపారు.. మొత్తం లక్ష రూపాయల ఆస్తి నష్టం జరిగినట్లు పేర్కొన్నారు.. ప్రభుత్వం తమకు నష్టపరిహారం అందించాలని ఆయన కోరారు.. సమాచారం అందుకున్న రెవెన్యూ అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని పంచనామ నిర్వహించారు.. బాధితుడికి నష్ట పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని రెవెన్యూ అధికారులు భరోసా ఇచ్చారు..



ఘనపురంలో ఘనంగా ఇందిరాగాంధీ 109వ జయంతి వేడుకలు



ఘట్‌కేసర్, నవంబర్ 19: మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ ఘట్‌కేసర్ సర్కిల్ పరిధిలోని ఎదులాబాద్ డివిజన్ ఔషాపూర్ బస్టాండ్ వద్ద భారత మాజీ ప్రధాని, ఉక్కు మహిళ ఇందిరాగాంధీ 109వ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వేముల మహేష్ గౌడ్, ఎదులాబాద్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు సామల అమర్ హాజరై ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశాభివృద్ధి, ఐక్యత కోసం ఇందిరాగాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆమె ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు.కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కందకట్ల సందీప్ రెడ్డి, నాయకులు డొంకని శంకర్ గౌడ్, తోటకూర శ్రీనివాస్ యాదవ్, డాకూరి నితీష్ రెడ్డి, కంచర్ల వెంకట్ రెడ్డి, కటికం లక్ష్మణ్, జవాజీ సత్తయ్య, మెట్టు రమేష్, షేక్ సల్మాన్, గంగి శంకర్, ఉదయ్ రెడ్డి తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఇందిరాగాంధీ అభిమానులు పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థులకు శ్రీరామ్ గ్రూప్ ప్రోత్సాహం

● మండల స్థాయి టాపర్లకు రూ.10 వేల పురస్కారాలు అందజేత



నవంబర్ 19.ప్రజావాణి న్యూస్/ సంగెం పదో తరగతి విద్యార్థుల్లో విద్యా నైపుణ్యాన్ని పెంపొందించి,మెరుగైన ఫలితాలు సాధించేలా ప్రోత్సహించేందుకు శ్రీరామ్ గ్రూప్ చేపట్టిన 'మిషన్ 10వ క్లాస్--చదువుకో తెలంగాణ'కార్యక్రమం అభినందనీయమని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య, విజయ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గీసుకొండ మండలం ధర్మారం ఉన్నత పాఠశాలలో చదువుతున్న రుద్రారపు అనన్య మండల స్థాయిలో పదో తరగతి టాపర్‌గా నిలవడంతో ఆమెకు రూ.10 వేల నగదు బహుమతి చెక్కును శ్రీరామ్ గ్రూప్ డీజీఎం పి.వి. లక్ష్మణ్ అందజేశారు.అదేవిధంగా సంగెం మండలం ముంద్రాయి ఉన్నత పాఠశాలకు చెందిన బండ విష్ణువర్ధన్ పదో తరగతిలో మండల టాపర్‌గా నిలవడంతో అతనికి కూడా రూ.10 వేల చెక్కును పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయ చేతుల మీదుగా అందజేశారు.శ్రీరామ్ గ్రూప్ రాష్ట్రవ్యాప్తంగా పదో తరగతి విద్యార్థుల కోసం మొత్తం రూ.2 కోట్ల నగదు బహుమతులతో ఈ ప్రత్యేక ప్రోత్సాహక కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది.ఇందులో రాష్ట్రస్థాయి మొదటి ర్యాంకు సాధించిన విద్యార్థికి రూ.5 లక్షలు, రెండో ర్యాంకు సాధించిన విద్యార్థికి రూ.3 లక్షలు, జిల్లా స్థాయి టాపర్‌కు రూ.2 లక్షలు, నియోజకవర్గ స్థాయి టాపర్‌కు రూ.1 లక్షమండల స్థాయి టాపర్లకు రూ.10 వేల చొప్పున నగదు బహుమతులు అందజేయనుంది.విద్యార్థుల్లో పోటీతత్వాన్ని పెంపొందించడంతోపాటు చదువుపై ఆసక్తిని కలిగించి, ఉన్నత లక్ష్యాలను సాధించే దిశగా ప్రోత్సహించే ఈ కార్యక్రమం ఎంతో అద్భుతమని ప్రధానోపాధ్యాయులు కొనియాడారు. విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసే ఇలాంటి కార్యక్రమాలను చేపడుతున్న శ్రీరామ్ గ్రూప్ సంస్థను వారు ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎస్‌డీఎం వర(ప్రసాద్,ఎస్ఎం రామకృష్ణ, సంస్థ డీఓ గాయపు రాజు రెడ్డి,పాఠశాలల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ఘనపురంలో ఘనంగా ఇందిరాగాంధీ 109వ జయంతి వేడుకలు



ఘట్‌కేసర్, నవంబర్ 19: ఘట్‌కేసర్ సర్కిల్ పరిధిలోని ఎదులాబాద్ 7వ డివిజన్ ఘనపురం గ్రామంలో భారత మాజీ ప్రధానమంత్రి, భారతరత్న, ఉక్కు మహిళ స్వర్గీయ ఇందిరాగాంధీ 109వ జయంతి వేడుకలను గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వేముల రాజు గౌడ్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వేముల మహేష్ గౌడ్ హాజరై ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు ఇందిరాగాంధీ దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఇటిక్యాల కృష్ణారెడ్డి, మాజీ ఉపసర్పంచులు వేముల సత్తయ్య గౌడ్, వేముల పరమేష్ గౌడ్, 7వ డివిజన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వేముల శంకర్ గౌడ్, మాజీ వార్డు సభ్యులు గుర్జకుంట నర్సింహా, నాయకులు లింగం తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం..ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

● అమీనాబాద్‌లో మహిళా సమాఖ్య భవనం ప్రారంభం
● గోదాంకు భూమిపూజ, తోపనగడ్డలో పంచాయతీ భవనం ప్రారంభోత్సవం



చెన్నారావుపేట నవంబర్ 19 ప్రజావాణి మహిళల ఆర్థిక బలోపేతం, గ్రామాల సమగ్ర అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మండలంలోని అమీనాబాద్‌లో రూ.10 లక్షలతో నిర్మించిన మహిళా సమాఖ్య భవనాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం స్థానిక రైతుల సౌకర్యార్థం రూ.30 లక్షల నిధులతో నిర్మించనున్న ధాన్యం నిల్వ గోదాం పనులకు భూమిపూజ చేశారు. అలాగే, తోపనగడ్డలో రూ.20 లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎన్నికల హామీలను ప్రభుత్వం ఒక్కొక్కటిగా అమలు చేస్తోందన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించడంతో పాటు, స్వయం సహాయక సంఘాలకు పెట్రోల్ బంకుల నిర్వహణ బాధ్యతలు అప్పగిస్తున్నామని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు వివరించారు. గత ప్రభుత్వం హామీలను విస్మరించిందని, నేటి ప్రజా ప్రభుత్వం విద్య, వైద్యం, రహదారులు, తాగునీటి వసతుల కల్పనకు పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు. అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యేకు గ్రామస్థులు, రైతులు, మహిళలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్, ఎంపీడీఓ, డీఈ, ఏఈ, ఏపీఎం, పంచాయతీరాజ్ అధికారులు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు, సొసైటీ చైర్మన్లు, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎంపీపీ, సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, మహిళా సమాఖ్య సభ్యులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.



రాజగోపాల్ రెడ్డి తీరుపై డిసిసి అధ్యక్షుడు కైలాష్ నేత గరం గరం



నల్గొండ జిల్లా ప్రతినిధి ప్రజావాణి మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి తీరుపై నల్గొండ డిసిసి అధ్యక్షులు పున్నా కైలాష్ నేత తీవ్రంగా మండిపడ్డారు. నల్గొండలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో ఆయన ఘాటు వ్యాఖ్యలు చేశారు. "రాజగోపాల్ రెడ్డి రాజీనామా చెయ్, కాంగ్రెస్ పార్టీని వీడి వెళ్ళిపో" అని సవాల్ విసిరారు. పేదలకు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం, ఆర్టీసీ ఉచిత ప్రయాణం, కొత్త పెన్షన్లు ప్రజలకు ఇవ్వడం ఇష్టం లేదా అని ప్రశ్నించారు. "ఖబర్దార్ రాజగోపాల్ రెడ్డి, దమ్ముంటే కొత్త పార్టీ పెట్టుకొని నీ దమ్ము చూపించు" అని హెచ్చరించారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్ని ప్రాజెక్టులు పూర్తవుతున్నాయని, రాష్ట్రం సంక్షేమంలో ముందుకు దూసుకుపోతోందని అన్నారు. 2014 నుండి కాంగ్రెస్ జెండాను కింద పడేశావని, ఎన్నడూ కాంగ్రెస్ పార్టీ కోసం, కార్యకర్తల భవిష్యత్తు కోసం మాట్లాడావా అని నిలదీశారు. నువ్వు వచ్చింది కేవలం ఎమ్మెల్యే పదవి, మంత్రి పదవి, కాంట్రాక్టర్ల కోసమేనా అని విమర్శించారు. మీ తీరు కాంగ్రెస్ పార్టీకి నష్టం కలిగించే విధంగా ఉందని, మీ మాటలు బీఆర్ఎస్, బీజేపీ కోసమేనా అని ప్రశ్నించారు. రాజగోపాల్ రెడ్డి తీరు మారకపోతే నష్టం మీకే అని, ఆయనపై చర్యలు అధిష్టానం తీసుకుంటుందని కైలాష్ నేత స్పష్టం చేశారు.

తెలంగాణ ఉద్యమకారుడు అచ్చ విద్యాసాగర్ మృతి ఓరుగల్లుకు తీరని లోటు

● ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి



వరంగల్ ప్రజావాణి నవంబర్ 19: తెలంగాణ ఉద్యమకారుడు, సీనియర్ నాయకులు అచ్చ విద్యాసాగర్ మృతి పట్ల ఉమ్మడి వరంగల్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ, శాసనమండలి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి, సంతాపం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో అచ్చ విద్యాసాగర్ కీలక పాత్ర పోషించారని, ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఉద్యమాన్ని ముందుండి నడిపించిన ఉద్యమకారుల్లో ఆయన ఒకరని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆయన చేసిన పోరాటం, అందించిన సేవలు చిరస్మరణీయంగా నిలిచిపోతాయని పేర్కొన్నారు.ప్రత్యేక తెలంగాణ సాధన కోసం ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొని ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న అచ్చ విద్యాసాగర్ మృతి తెలంగాణ ఉద్యమానికి, ఓరుగల్లు ప్రాంతానికి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన ఆశయాలు, ఉద్యమ స్ఫూర్తి భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు.అచ్చ విద్యాసాగర్ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఈ కష్ట సమయంలో వారికి మనోధైర్యం కలగాలని భగవంతుడిని ప్రార్థించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ నివాళులర్పించారు.– పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఉద్యమ సహచరుడు, ఎమ్మెల్సీ, ఉమ్మడి వరంగల్ జిల్లా స్థానిక సంస్థల శాసనమండలి డిప్యూటీ ఫ్లోర్ లీడర్.

ఘనంగా ఇందిరా గాంధీ 109వ జయంతి వేడుకలు

నవంబర్ 19.ప్రజావాణి న్యూస్/ గీసుకొండ గీసుగొండ మండలం గొర్రెకుంటలోని అంబేద్కర్ సెంటర్‌లో భారతదేశ మాజీ ప్రధానమంత్రి, భారతరత్న, ఉక్కు మహిళ శ్రీమతి ఇందిరాగాంధీ109వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.15వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కందుల అశోక్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, వృద్ధులకు,వికలాంగులకు పండ్లు పంపిణీ చేసి ఇందిరాగాంధీకి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా 15వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కందుల అశోక్ మాట్లాడుతూ, 1917 నవంబర్ 19న జన్మించిన ఇందిరాగాంధీ భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రిగా దేశానికి విశేష సేవలందించారని, 1966 నుంచి 1977 వరకు, తిరిగి 1980 నుంచి 1984 వరకు ప్రధానమంత్రిగా బాధ్యతలు నిర్వహించి దేశ రాజకీయ చరిత్రలో చెరగని ముద్ర వేశారని అన్నారు. దేశ ఆర్థిక,వ్యవసాయ, పారిశ్రామిక, రక్షణ రంగాల్లో ఆమె తీసుకున్న కీలక నిర్ణయాలు చిరస్మరణీయమని కొనియాడారు.జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ల్యాదల్ల సంపత్ మాట్లాడుతూ,1969 జూలై



19న 14 ప్రధాన ప్రైవేటు బ్యాంకులను జాతీయం చేయడం ద్వారా పేదలకు,రైతులకు, గ్రామీణ ప్రాంత ప్రజలకు బ్యాంకింగ్ సేవలను చేరువ చేయడానికి ఇందిరాగాంధీ చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారని పేర్కొన్నారు.గొర్రెకుంట మాజీ ఎంపీటీసీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ విభాగం ఉపాధ్యక్షులు పోలేపాక సుమన్ మాట్లాడుతూ, పేదరిక నిర్మూలన లక్ష్యంగా 'గరీబీ హటావో'నినాదంతో పేదలు,రైతులు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఆమె విశేష ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు.వ్యవసాయ ఉత్పత్తి పెంపు, అధిక దిగుబడినిచ్చే విత్తనాలు,సాగునీటి సదుపాయాలు, ఆహార ధాన్యాల ఉత్పత్తి పెంపునకు హరిత విప్లవాన్ని ప్రోత్సహించారని అన్నారు.భూసంస్కరణలు,ఉపాధి, గ్రామీణాభివృద్ధి, బలహీన వర్గాల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ దేశ అభివృద్ధికి కృషి చేశారని కొనియాడారు.
ఇందిరాగాంధీ దేశ సమగ్రత,సార్వభౌమత్వం,సామాజిక న్యాయం కోసం చేసిన సేవలు భావితరాలకు స్ఫూర్తిదాయకమని, ఆమె ఆశయాలను కొనసాగించడమే మనం అందించే నిజమైన నివాళి అని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ విభాగం ప్రచార కార్యదర్శి జన్ను నర్సయ్య, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

రేషన్ అక్రమాలకు అడ్డుకట్ట వేయాలి

- **ప్రతి దుకాణంలో అధికారుల నంబర్లతో బోర్డు ఏర్పాటు చేయాలి**
- **డీఎస్వో కిష్టయ్యకు విజిలెన్స్ కమిటీ సభ్యుడు విజయ్ కుమార్ వినతి**



వరంగల్ నవంబర్ 19 ప్రజావాణి జిల్లాలోని వరంగల్, నర్సంపేట డివిజన్ల పరిధిలో ఉన్న రేషన్ దుకాణాల్లో జరుగుతున్న అక్రమాలకు అడ్డుకట్ట వేసి నిరుపేదలకు న్యాయం చేయాలని జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు, అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ జిల్లా అధ్యక్షుడు పాలకుర్తి విజయ్ కుమార్ డిమాండ్ చేశారు. గురువారం జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి (డీఎస్వో) డి. కిష్టయ్యను ఆయన కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ.. రెండు డివిజన్ల పరిధిలోని పలువురు రేషన్ డీలర్లు బియ్యం తూకంలో కోత విధిస్తూ లబ్ధిదారులకు పూర్తిస్థాయిలో సరుకులు అందించడం లేదని ఆరోపించారు. పేదలకు అందాల్సిన రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టిస్తున్నారని, దీనివల్ల అర్హులైన పేదలు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రతి రేషన్ షాపు ఎదుట సమాచార హక్కు బోర్డును ఏర్పాటు చేసి, అందులో జిల్లా, మండల స్థాయి అధికారుల పేర్లు, ఫోన్ నంబర్లను స్పష్టంగా రాయించాలని కోరారు.దుకాణాలపై నిరంతర నిఘా ఉంచి, తూకంలో మోసాలకు మరియు బియ్యం అక్రమ తరలింపులకు పాల్పడే డీలర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

పదో తరగతి విద్యార్థులకు ఉచితంగా ఆల్ ఇన్ వన్ పుస్తకాల పంపిణీ

- **విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తే పోచంపల్లి ఫౌండేషన్ లక్ష్యం**

నడికూడ, నవంబర్ 19 (ప్రజావాణి):ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద, మధ్యతరగతి విద్యార్థులను ప్రోత్సహిస్తూ వారి విద్యాభివృద్ధికి అండగా నిలిచేందుకు పోచంపల్లి ఫౌండేషన్ ముందుకు వచ్చింది. శాసనమండలి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం నడికూడ మండలంలోని పలు ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్ పుస్తకాలను పంపిణీ చేశారు.
మండలంలోని రాయపర్తి, వరికోల్, నార్లాపూర్, చర్లపల్లి, కొకొండ, కంఠాత్మకూర్, నడికూడ గ్రామాల్లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల పదో తరగతి విద్యార్థులకు ఈ పుస్తకాలను అందజేశారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ పదో



తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలనే సంకల్పంతో పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఏ ఒక్క విద్యార్థి కూడా చదువుకు దూరం కాకూడదని, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు కార్పొరేట్ పాఠశాలల విద్యార్థులకు దీటుగా విద్యా రంగంలో రాణించాలన్నదే పోచంపల్లి ఫౌండేషన్ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.
విద్యార్థులకు అవసరమైన స్టడీ మెటీరియల్‌ను ఉచితంగా అందించడం ద్వారా పరీక్షల సమయంలో వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా పుస్తకాలు అందించిన పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డికి, ఫౌండేషన్ సభ్యులకు విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పోచంపల్లి ఫౌండేషన్ సభ్యులు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, నడికూడ మండల యువజన విభాగ నాయకులు, విద్యార్థులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

సంగెం మండలం కేంద్రంలో ఘనంగా ఇందిరాగాంధీ 109 జయంతి వేడుకలు

నవంబర్ 19.ప్రజావాణి న్యూస్/ సంగెం సంగెం మండల కేంద్రంలో దివంగత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలవేసి తొలి మహిళ ప్రధాని గా చేయడం చాలా గర్వకారణం తెలియ జేయడం జరిగింది.అదేవిధంగా ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం సంగెం మండల సెంటర్లో కరపత్రం విడుదల చేసి ప్రతి ఇంటి ఇంటికి వాడ వాడ ల తిరుగుతూ కరపత్రాలు పంచుకుంటూ ప్రతి కుటుంబాన్ని ఇందిరమ్మ జీవిత బీమా పథకంలో చేరే విధంగా వివరించడం జరిగింది.సంగెం మండలంలోని 33 గ్రామాల్లోఈరోజు నుండి ప్రతి గ్రామంలో



కరపత్రాలతో ప్రతి ఇంటింటికి ఇందిరమ్మ జీవిత బీమా పథకం చేరే విధంగా సర్పంచ్, ఉపసర్పంచ్లు,గ్రామ పార్టీ అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులందరూ పాల్గొనాలని పిలుపు నియ్యడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రవికుమార్, మాజీ అధ్యక్షులు చొల్లేటి మాధవరెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి కందకట్ల నరహరి,సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు కోడూరు శ్రీనివాసరావు,సంగెం ఉపసర్పంచ్ లఫోరం అధ్యక్షుడు ఆగపాటి రాజు,రామకృష్ణ, మడత కేశవులు, కిషోర్ యాదవ్,తిమ్మాపురం సర్పంచ్ వేల్పుల రాజు, ముమ్మడివరం సర్పంచ్ నాళం వీరస్వామి గారు మునుకుంట్ల శ్రీను జున్ను దేవేందర్. పెంతల ప్రతాప్ సంగెం వార్డ్ మెంబర్ లక్ష్మణ్, పులి వీరస్వామి,కోతి సాంబయ్య,యూత్ అధ్యక్షులు అనిరుద్ పరికి యాకయ్య, రాజ్ భరత్, కక్కర్ల సదానందం,బిఎల్ఏ రాజేష్,పవన్, కార్తీక్,ఉపసర్పంచ్ ఎన్నారెడ్డి, ఇంకా కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

ఎస్సీ ఎస్టీ ప్రత్యేక కోర్టుల ఏర్పాటుకు ప్రయత్నించిన

- **రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ బక్కి వెంకటయ్య కు దళిత సంఘాల సన్మానం.**

రాయపోల్ నవంబర్ 19 (ప్రజావాణి) తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీల అత్యాచార నిరోధక చట్టం లో నమోదైన కేసులను సత్వరమే పరిష్కరించడానికి రాష్ట్రవ్యాప్తంగా 33 ప్రత్యేక ఎస్సీ ఎస్టీ అట్రా సిటీ జిల్లా కోర్టులను ఏర్పాటు చేయాలని హై పవర్ కమిటీ సమావేశం లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒప్పించి కోర్టుల ఏర్పాటుకు ప్రయత్నం చేసిన రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ తాజా మాజీ చైర్మన్ బక్కి వెంకటయ్య ను దళిత సంఘాలు ఘనంగా సన్మానించాయి. గురువారం నాడు భూంపల్లి అక్బర్ పేటలో బక్కి వెంకటయ్యను ఘనంగా సన్మానించారు.
సందర్భంగా నాయకులు మాట్లాడుతూ
గత పది సంవత్సరాలు గా ఎస్సీ ఎస్టీ ప్రత్యేక కోర్టులను ఏర్పాటు చేయాలని ఒకవైపు దళిత సంఘాలు ప్రభుత్వంపై గుర్తింపు తీసుకురావడం మరోవైపు 13 సంవత్సరాల తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఎస్సీ ఎస్టీ హై పవర్ కమిటీ సమావేశంలో ప్రత్యేక కోర్టులను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ అప్పటి చైర్మన్ బక్కి వెంకటయ్య ముఖ్యమంత్రితో చర్చించిన ఒప్పించడంతో తెలంగాణ రాష్ట్ర న్యాయ శాఖ జీవో



నెంబర్ 59, 12 నవంబర్ 2026 ఉత్తర్వులు జారీ తెలిసిందని దళిత సంఘాల నాయకులు పేర్కొన్నారు. గతంలో ఉమ్మడి పది జిల్లాల్లో మాత్రమే ఈ ప్రత్యేక ఎస్సీ ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం కేసులు విచారణ పెండింగ్ లో ఉన్నాయన్నారు.మాజీ ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య సారధ్యంలో ఉమ్మడి 33 జిల్లాల్లో కేసుల పరిష్కారానికి సమీక్ష సమావేశాలు నిర్వహించారన్నా రు.వీటితో పాటు రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని అన్ని ప్రధాన కార్యాలయం లో కూడా సమీక్ష సమావేశాలు నిర్వహించారని గుర్తు చేశారు.గత సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ ఐ జి స్థాయి పోలీస్ ఉన్నతాధికారి ఆధ్వర్యం లో కూడా సమీక్ష సమావేశం నిర్వహించారన్నారు . ఈ సందర్భంగా కొత్తగా ఏర్పడ్డ జిల్లా సరిహద్దులు మారడంతో బాధితులు సంబంధిత ఉమ్మడి జిల్లా కోర్టులకు వెళ్లాలంటే సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సమక్షంలో నిర్వహించిన సమావేశంలో ఇవే అంశాలను నాటి ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి కేసుల పెండింగ్ అంశాలను తీసుకెళ్లారన్నారు . కేసులు సత్వరమే పరిష్కరింపబడి బాధితులకు తక్షణ సహాయం జరగాలంటే ప్రతి జిల్లాలో ప్రత్యేక కోర్టును ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారన్నారు. ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేయడం వల్ల బాధితులు సాక్షులకు రవాణా సమస్యలు తగ్గడంతో పాటు కేసుల విచారణ వేగవంతంగా పూర్తవుతాయని నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రికి, రాష్ట్ర ఎస్సీ ఎస్టి తాజా మాజీ చైర్మన్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా మాల జేఏసీ చైర్మన్ ఆస లక్ష్మణ్, దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి. శంకర్, సీనియర్ జర్నలిస్ట్ బండ నర్సింహులు,వివిధ సంఘాల నాయకులు ఆస బాబు, తౌడ శ్రీనివాస్, జక్కుల రాజయ్య, కనకయ్య,రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

13 ఏళ్లుగా పనిచేసినా ఉపాధికి భరోసా కరువు!

- **విధుల నుంచి తొలగించారంటూ పాఠశాల ఎదుట మహిళ నిరసన**



ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి జిల్లా:నవంబర్ 19పదమూడు సంవత్సరాలుగా పాఠశాలలో స్వీపర్‌గా పనిచేస్తున్న ఓ మహిళను ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా విధుల నుంచి తొలగించడంతో ఆమె న్యాయం కోసం పాఠశాల ఎదుట నిరసనకు దిగింది. పెద్దపల్లి మండలం పెద్దకల్వల గ్రామంలోని జెడ్పీఎస్ఎస్ యూపీఎస్ పాఠశాలలో గత 13 ఏళ్లుగా స్వీపర్‌గా విధులు నిర్వహిస్తున్న రేగుంట్ల వనితను ఉన్నట్టుండి విధుల నుంచి తొలగించారని బాధితురాలు ఆరోపించారు.ఏళ్ల తరబడి నమ్మకంగా పనిచేస్తున్న తనను కనీసం ముందస్తు సమాచారం కూడా ఇవ్వకుండా విధుల నుంచి తొలగించడం అన్యాయమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. తనకు తిరిగి ఉద్యోగ అవకాశం కల్పించి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ పాఠశాల ఎదుట నిరసన చేపట్టారు.అంగవైకల్యంతో బాధపడుతున్న కుమారుడిని పోషించుకుంటూ, ఈ ఉద్యోగం ద్వారా వచ్చే ఆదాయంపైనే కుటుంబాన్ని నెట్టుకొస్తున్నానని వనిత కన్నీటిపర్యంతమయ్యారు. అకస్మాత్తుగా ఉపాధి కోల్పోవడంతో కుటుంబ పోషణ భారంగా మారిందని, తన పరిస్థితిని అధికారులు అర్థం చేసుకుని న్యాయం చేయాలని వేడుకున్నారు.13 ఏళ్లుగా పనిచేస్తున్న మహిళను విధుల నుంచి తొలగించడంపై సంబంధిత అధికారులు స్పందించి, బాధితురాలికి న్యాయం చేయాలని స్థానికులు కోరుతున్నారు.

ఉక్కు మహిళ మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన శేరిలింగంపల్లి కాంగ్రెస్ నాయకులు

శేరిలింగంపల్లి. నవంబర్ 19:ఈ సందర్భంగా మాదాపూర్ డివిజన్ పరిధిలోని శిల్పారామం ఎదురుగా ఉన్న ఇందిరా గాంధీ విగ్రహం వద్ద మాదాపూర్ డివిజన్ అధ్యక్షులు నగేష్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి స్మారక కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ తో కలిసి మియాపూర్ కాంగ్రెస్ నాయకులు యలమంచి ఉదయ్ కిరణ్ పాల్గొని ఇందిరా గాంధీ కి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, దేశ సమగ్రత, సార్వభౌమత్వం, ప్రజాసంక్షేమం పట్ల అచంచలమైన నిబద్ధతతో భారత రాజకీయ చరిత్రలో చెరగని ముద్ర వేసిన మహానేత ఇందిరా గాంధీ ని కొనియాడారు. ఆమె ధైర్యసాహసాలు, దూరదృష్టితో కూడిన నాయకత్వం, దేశం పట్ల అంకితభావం, ప్రజాసేవ పట్ల నిబద్ధత నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.
భారత ప్రధానమంత్రిగా ఆమె అందించిన విశిష్ట సేవలను ఈ సందర్భంగా నాయకులు స్మరించుకున్నారు. 1971లో బంగ్లాదేశ్ విమోచన సమయంలో ఆమె ప్రదర్శించిన దృఢమైన నాయకత్వం, బ్యాంకుల జాతీయీకరణ, వ్యవసాయ రంగ అభివృద్ధికి ప్రోత్సాహం, పేదల సంక్షేమం కోసం చేపట్టిన పలు కీలక కార్యక్రమాలు భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయని తెలిపారు.దేశ ప్రయోజనాలను అత్యున్నతంగా భావించి, అంతర్జాతీయ వేదికపై భారతదేశానికి ప్రత్యేక గుర్తింపు తీసుకురావడంలో ఇందిరా గాంధీ కీలక పాత్ర పోషించారని అన్నారు. 1972లో భారతరత్న పురస్కారం అందుకున్న ఇందిరా గాంధీ భారత రాజకీయ చరిత్రలో తనదైన ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారని పేర్కొన్నారు.
మహిళా సాధికారత, పేదలు, రైతులు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఆమె అందించిన ప్రాధాన్యతను నాయకులు ప్రత్యేకంగా గుర్తుచేశారు. దేశ అత్యున్నత పదవిని అధిరోహించిన



తొలి మహిళా ప్రధానమంత్రిగా, ప్రపంచ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన ఇందిరా గాంధీ జీవితం మహిళలకు, యువతకు నేటికీ గొప్ప స్ఫూర్తిదాయకమని అన్నారు.
తెలంగాణలో పేదల సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు చేస్తోందని నాయకులు తెలిపారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజాసంక్షేమం, సామాజిక న్యాయం, పేదల అభ్యున్నతికి ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర లేబర్ సెల్ ఉపాధ్యక్షులు నల్ల సంజీవ రెడ్డి, నియోజకవర్గ నాయకులు సయ్యద్ గౌస్, వీరేందర్ గౌడ్, ప్రభాకర్ రెడ్డి, కనకమామిడి నరేందర్ గౌడ్, సేవాదళ్ అధ్యక్షులు నర్సింగ్ రావు, గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షులు భరత్ గౌడ్, మాదాపూర్ డివిజన్ అధ్యక్షులు నగేష్ నాయక్, భాష్పక యాదగిరి, కావూరి ప్రసాద్, కట్ల శేఖర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, శివ కుమార్, రాజేష్, ప్రసాద్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ శ్రీహరి, శంకర్ గౌడ్, వెంకటేష్, జగన్, బ్రహ్మానంద రెడ్డి, స్వామి, చెన్నై సాగర్, సురేష్ సాగర్, సందీప్ రెడ్డి, గోపాల్ నాయక్, సామ్రాట్, సంతోష్, మహిళా కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కల్పన ఏకాంత్ గౌడ్, శ్రీజ రెడ్డి,శశిరేఖ, అనిత్ గౌడ్, జయ, శాంత, నాజియా, రిజ్వాన్, రమేష్ నాయక్, యూత్ కాంగ్రెస్ నాయకులు శ్రీను నాయక్, సంజయ్, NSUI నాయకులు చంద్రమౌళి,ముజీబ్ తదితరులు పాల్గొన్నారు

లక్ష్మీనరసింహుడికి కోటి పుష్పార్చన...

- **ఘనంగా కోటి సహస్ర నామార్చన సేవ.**





యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి నవంబర్ 19 కార్తీక మాసోత్సవాల్లో భాగంగా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామివారి దివ్యక్షేత్రంలో నిర్వ హిస్తున్న కార్తీకోత్సవాల్లో భాగంగా కోటి పుష్పార్చన కార్యక్రమం శాస్త్రోక్తముగా ప్రారంభమైంది. శ్రీ స్వామి వారికి కోటి నామాలు, కోటి పుష్పాలతో అర్చన నిర్వహించే ఈ పవిత్ర కార్యక్రమాన్ని దేవస్థానం కార్యనిర్వహణాధికారి , వేద పండితులు , దేవ స్థాన అర్చక స్వాముల సమక్షంలో శాస్త్రోక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వేద పండితులు , దేవస్థాన అర్చక స్వాములు శ్రీ స్వామివారి సహస్ర నామావళిని పఠిస్తూ కోటి నామాలతో కోటి పుష్పార్చన నిర్వ హిస్తున్నారు. నేటి నుండి నిరంతరాయంగా శాస్త్రోక్త విధానంలో నామావళి పారాయణం చేస్తూ పుష్పార్చన కార్యక్రమాన్ని కొనసాగించనున్నారు. ఈ మహత్తర ఆధ్యాత్మిక కార్యక్రమం తేదీ 20 నవంబర్ 2026 మధ్యాహ్నం వరకు కొన సాగి సంపూర్ణం కానుంది. కార్తీక మాస పవిత్రతను, శ్రీ స్వామివారి దివ్య వైభవాన్ని చాటిచెప్పే ఈ కోటి పుష్పార్చన కార్య క్రమం యాదగిరిగుట్ట క్షేత్రంలో ప్రత్యేక ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.

శభాష్.. తొంట వెంకటేష్!

- నిజాయితీ ఇంకా బతికే ఉంది.. నిరూపించిన తొంట వెంకటేష్
- పర్సులోని రూ.3,540 నగదు, ఆధార్ కార్డుతో సహా యజమానికి అప్పగింత..
- నిజాయితీని చాటుకున్న వెంకటేష్‌ను శాలువాతో సన్మానించిన ఎస్సై విజయ్ కుమార్



ప్రజావాణి న్యూస్ //షాబాద్, నవంబర్ 19నిజాయితీకి మారుపేరుగా నిలిచి అందరి ప్రశంసలు అందుకున్నారు షాబాద్ గ్రామానికి చెందిన తొంట వెంకటేష్. షాబాద్ మండల పరిధిలోని దామాలపల్లి గ్రామానికి చెందిన ఇటిక యాదమ్మ షాబాద్ బస్టాండ్ సమీపంలో తన పర్సును పోగొట్టుకున్నారు. అదే సమయంలో అటుగా వెళ్తున్న తొంట వెంకటేష్‌కు ఆ పర్సు కనిపించడంతో ఏమాత్రం ఆలస్యం చేయకుండా షాబాద్ ఎస్సై విజయ్ కుమార్‌కు అప్పగించారు.పర్సులో ఉన్న ఆధార్ కార్డు ఆధారంగా పోలీసులు యాదమ్మను గుర్తించి, ఆమెకు పర్సును తిరిగి అందజేశారు. పర్సులో రూ.3,540 నగదుతో పాటు ఆధార్ కార్డు, ఇతర ముఖ్యమైన పత్రాలు ఉన్నాయి.దొరికిన సొమ్మును సొంతం చేసుకోకుండా బాధ్యతాయుతంగా పోలీసులకు అప్పగించిన తొంట వెంకటేష్ నిజాయితీని ఎస్సై విజయ్ కుమార్ అభినందించారు. ఈ సందర్భంగా వెంకటేష్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు.డబ్బు కంటే మానవత్వం, నిజాయితీ గొప్పవని తొంట వెంకటేష్ నిరూపించారని పలువురు ప్రశంసించారు. ఇలాంటి మంచి పనులు సమాజంలో ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు.

ఎల్నినో ప్రభావంపై రైతులకు అవగాహన కల్పించిన ప్రత్యేక గ్రామసభ

- యాసంగి 2026లో వరికి బదులుగా తక్కువ నీటితో పండించే పంటలు సాగు చేయాలి: వ్యవసాయ అధికారులు





రామాయంపేట, నవంబర్ 19 (ప్రజావాణి ప్రతినిధి: నరేష్ నాయక్):ఎల్నినో వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు లక్ష్మాపూర్, తొనిగండ్ల గ్రామాల రైతులకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక గ్రామసభ నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా భూగర్భ జలాలు అట్టడుగు స్థాయికి పడిపోతున్న నేపథ్యంలో రైతులు యాసంగి 2026లో వరి పంట సాగు చేయకుండా ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపాలని అధికారులు సూచించారు.వరి పంటకు అధికంగా నీరు అవసరమవుతుందని, నీటి కొరతను దృష్టిలో ఉంచుకొని తక్కువ నీటితో పండించే జొన్న, మొక్కజొన్న, సజ్జ, రాగి, ప్రొద్దుతిరుగుడు, నువ్వులు వంటి పంటలను సాగు చేయాలని రైతులకు వివరించారు. అలాగే మొక్కజొన్న, జొన్న విత్తనాలు రాయితీపై అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఆసక్తి గల రైతులు పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డుతో రామాయంపేట వ్యవసాయ కార్యాలయాన్ని సంప్రదించి విత్తనాలు పొందవచ్చని సూచించారు.అదేవిధంగా పామాయిల్ సాగు వల్ల కలిగే ప్రయోజనాలు, మొక్కల పంపిణీ, బిందుసేద్యం పరికరాలపై ప్రభుత్వం అందిస్తున్న రాయితీల గురించి రైతులకు వివరించారు. భవిష్యత్తులో నీటి ఎద్దడి సమస్యలు తలెత్తకుండా రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటూ ప్రత్యామ్నాయ పంటల సాగుకు సిద్ధం కావాలని అధికారులు కోరారు.ఈ ప్రత్యేక గ్రామసభలో లక్ష్మాపూర్ గ్రామ సర్పంచ్ నవీన్ గౌడ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, రైతులతో పాటు వ్యవసాయ శాఖ అధికారులు, డీటీ, ఎంపీడీఓ, పశువైద్యాధికారి, విద్యుత్ శాఖ ఏఈ, నీటిపారుదల శాఖ ఏఈ, గృహ నిర్మాణ శాఖ ఏఈ, ఎంపీఓ, ఏపీఓ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి చేతుల మీదుగా గ్రాండ్ శంకుస్థాపన

- ఇది కేవలం గోడ కాదు..!
- ఇది మన పిల్లల భవిష్యత్తుకు రక్షణ గోడ..!
- ఇది మన ఊరి అభివృద్ధికి నిదర్శనం..!





పెద్ద శంకరంపేట ప్రజావాణిన్యూస్ పెద్ద శంకరంపేట లోని చిన్నారుల చదువుకు భద్రత కల్పించడమే లక్ష్యంగా... తల్లిదండ్రుల ఎన్నో ఏళ్ల కల నెరవేరే రోజు వచ్చేసింది సీపీఎస్ పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణ పనులకుఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి శంకుస్థాపన చేసి ఘనంగా ప్రారంభించారుప్రహరీ లేక ఇన్నాళ్లు ఇబ్బంది పడుతున్న పిల్లలకు ఇక పూర్తి భద్రత. స్కూల్ ఆవరణలోకి అన్యులు రాకుండా, పిల్లలు ధైర్యంగా చదువుకునేలా ఈ నిర్మాణం ఎంతో ఉపయోగపడుతుంది. కార్యక్రమంలో సందడి...ఈ శంకుస్థాపన కార్యక్రమానికి జనం పోటెత్తారు. ఎంపీడీవో షాకిర్ అలీ, పేట సర్పంచ్ జంగం రేణుక, నాయకులు మధుసూదన్, మురళి పంతులు, దానం పల్లి నారా గౌడ్, సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు పెరమండ్ల గౌడ్, అన్ని గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, వందలాది మంది పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

శనిగరం గ్రామంలో లబ్ధిదారులకు పెన్షన్ పత్రాల పంపిణీ



ప్రజావాణి నవంబర్ 19 కమలాపూర్ మండలం శనిగరం గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు సర్పంచ్ కొత్తపల్లి రాజు పెన్షన్ పత్రాలను పంపిణీ చేశారు. గురువారం గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన నూతన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ వ్యాప్తంగా బుధవారం లబ్ధిదారులకు పెన్షన్ పత్రాలు అందజేశారు. అయితే వివిధ కారణాలతో ఆరోజు పత్రాలు పొందలేకపోయిన శనిగరం గ్రామానికి చెందిన లబ్ధిదారులకు గురువారం ప్రత్యేకంగా పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ కొత్తపల్లి రాజు మాట్లాడుతూ గ్రామంలోని ఒంటరి మహిళలు, వితంతువులు, తలసేమియా బాధితులు, దివ్యాంగులు, గీత కార్మికులు తదితర అర్హులైన వారికి పెన్షన్ పత్రాలు అందించినట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, పెన్షన్ లబ్ధిదారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

"ఇందిరమ్మ ఇళ్ల పథకం" పేదల సొంతింటి కల..

- పేదల కల సాకారం చేస్తోంది ప్రజా ప్రభుత్వం.. పొదెం వీరయ్య





భారత మాజీ ప్రధానమంత్రి, ఉక్కు మహిళ ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా, గురువారం రోజు దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ క్రియాశీల కార్యకర్త డింగి సందీప్ రెడ్డి నూతనంగా నిర్మించుకున్న, ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో భద్రాచలం మాజీ శాసనసభ్యులు పొదెం వీరయ్య పాల్గొని, కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటికి రిబ్బన్ కట్ చేసి, ప్రారంభించిన అనంతరం సందీప్ రెడ్డి కుటుంబ సభ్యులకు నూతన వస్త్రాలను బహుకరించి, అభినందనలు తెలిపారు. అనంతరం పొదెం వీరయ్య మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో ఇందిరా గాంధీకి ప్రత్యేక స్థానం ఉందని, పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఆమె చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఇందిరమ్మ పేరుతో పేదలకు సొంతింటి కలను సాకారం చేయడం ఆమె ఆశయాలకు నిజమైన నివాళి అని అన్నారు.

ఇందిరమ్మ రాజ్య స్థాపనే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోంది. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు కల్పించాలనే సంకల్పంతో, ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. పేదల ఆత్మగౌరవానికి, భద్రతకు, మెరుగైన జీవన ప్రమాణాలకు సొంత ఇల్లు ఎంతో అవసరమని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తెల్లం హరికృష్ణ, జిల్లా నాయకులు శ్రీరపు అప్పల రెడ్డి, వాసిరెడ్డి సాంబశివ రావు, నూగురు మార్కెట్ కమిటీ చైర్మన్ ఇర్ప శ్రీనివాసరావు, తమ్మళ్ల వెంకటేశ్వర్లు, లంక అబ్బులు, వీరమాచినేని వినిల్, వేమన రెడ్డి, కనుబుద్ది దేవ, కొలపూడి వరుణ్, బోర పెద్ది రెడ్డి, కాపుల శ్రీను, కురసం మారయ్య, కంగాల వెంకటేష్, రాంకుమార్, కల్తీ లక్ష్మయ్య, కోడి చంటి, ఇతర గ్రామస్తులు, కార్యకర్తలు, సందీప్ రెడ్డి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

హరిభక్తికి మహాపర్వం.. చాతుర్మాస్యానికి మంగళం పలికిన కార్తీక ఏకాదశి!

- శ్రీమహావిష్ణువు ఆరాధనతో ఆధ్యాత్మిక శోభ.. ప్రజలందరికీ సుఖసంతోషాలు కలగాలని మొలుగు ఆనంద్ రావు ఆకాంక్ష





కూకట్‌పల్లి, నవంబర్ 19 (ప్రజావాణి)హిందూ సంప్రదాయంలో అత్యంత పవిత్రమైన కార్తీక మాసంలో వచ్చే శుక్లపక్ష ఏకాదశికి విశేష ఆధ్యాత్మిక ప్రాధాన్యత ఉంది. దేవుత్థాన ఏకాదశి, ప్రబోధిని ఏకాదశిగా ప్రసిద్ధి చెందిన ఈ పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులు శ్రీమహావిష్ణువును భక్తిశ్రద్ధలతో ఆరాధిస్తారు.

పురాణాల ప్రకారం ఆషాఢ శుక్ల ఏకాదశి నుంచి యోగనిద్రలోకి వెళ్లిన శ్రీమహావిష్ణువు కార్తీక శుక్ల ఏకాదశి రోజున మేల్కొంటారని ప్రతీతి. దీంతో నాలుగు నెలల పాటు కొనసాగిన చాతుర్మాస్య వ్రతం ముగుస్తుంది. ఈ పవిత్ర దినం నుంచి వివాహాలు, ఇతర శుభకార్యాల నిర్వహణకు మళ్లీ శుభారంభం జరుగుతుంది.

విష్ణుమూర్తి ఆరాధనతో ఆధ్యాత్మిక ప్రశాంతత

ఈ పర్వదినాన భక్తులు తెల్లవారుజామునే పవిత్ర స్నానాలు ఆచరించి, తులసీదళాలు, పుష్పాలతో శ్రీమహావిష్ణువుకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఆలయాల్లో అభిషేకాలు, అర్చనలు, భజనలు, విష్ణు సహస్రనామ పారాయణాలు నిర్వహిస్తూ ఉపవాస దీక్షలు చేపడతారు. విష్ణుమూర్తిని ఆరాధించడం ద్వారా మానసిక ప్రశాంతత, ఆధ్యాత్మిక చైతన్యం లభిస్తాయని భక్తుల విశ్వాసం.

తులసి పూజకు విశేష ప్రాధాన్యత

దేవుత్థాన ఏకాదశి సందర్భంగా తులసి పూజకు ప్రత్యేక స్థానం ఉంది. తులసి మొక్కను లక్ష్మీదేవి స్వరూపంగా భావించి పూజించడం హిందూ సంప్రదాయంలో విశిష్టమైన ఆచారం. భక్తిశ్రద్ధలతో తులసి పూజలు నిర్వహించడం ద్వారా కుటుంబంలో సుఖశాంతులు, ఐశ్వర్యం వెల్లివిరుస్తాయని భక్తులు నమ్ముతారు.

భక్తి, సేవ, దానధర్మాలకు ప్రతీక కార్తీక మాసం

కార్తీక ఏకాదశి కేవలం పూజలకు పరిమితం కాకుండా మానవుల్లో భక్తిభావం, సేవాగుణం, దానధర్మాలు, సత్ప్రవర్తనను పెంపొందించే పవిత్ర పర్వదినం. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక మార్గంలో పయనిస్తూ సమాజంలో ప్రేమ, ఐక్యత, మానవత్వ విలువలను పెంపొందించాలని ఆధ్యాత్మిక పెద్దలు సూచిస్తున్నారు.ఈ సందర్భంగా కూకట్‌పల్లి శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్, బీఆర్ఎస్ నాయకులు మొలుగు ఆనంద్ రావు కార్తీక ఏకాదశి పర్వదినం ఆధ్యాత్మిక విశిష్టతను చాటుతూ, శ్రీమహావిష్ణువు కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరికీ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు.

లోకాః సమస్తాః సుఖినో భవంతు!

అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే జారె...

- అర్హులకు సంక్షేమ పథకాల అందజేత
- రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన.
- రాజీవ్ గాంధీ, ఇందిరా గాంధీ నూతన విగ్రహాల ఆవిష్కరణ..
- 76 మంది లబ్ధిదారులకు, రూ.57.71 లక్షలకు పైగా ఆర్థికసాయం అందజేత





భద్రాద్రి జిల్లా బ్యూరో, నవంబర్ 19 (మన ప్రజావాణి): అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంలో గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముందుగా రింగ్ రోడ్డు సెంటర్‌లో రోడ్డు విస్తరణ పనులకు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. పట్టణంలో పెరుగుతున్న రాకపోకలకు అనుగుణంగా రహదారుల విస్తరణతో, ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కలుగుతాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అనంతరం అదే సెంటర్‌లో భారత మాజీ ప్రధానులు రాజీవ్ గాంధీ, ఇందిరా గాంధీల నూతన విగ్రహాలను ఆవిష్కరించారు. దేశ అభివృద్ధికి వారు చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వివిధ సంక్షేమ పథకాల కింద మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 31 మంది లబ్ధిదారులకు రూ.9,66,400 విలువైన చెక్కులు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా 48 మంది లబ్ధిదారులకు రూ.48,05,568 విలువైన చెక్కులను పంపిణీ చేశారు. మొత్తం 76 మంది లబ్ధిదారులకు రూ.57,71,968 ఆర్థిక సాయం అందజేశారు.అనారోగ్యంతో బాధపడుతున్న సామాన్య కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఆర్థిక భరోసాగా నిలుస్తుండగా, ఆడపిల్లల వివాహాలకు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు అండగా నిలుస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమాలలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు, ప్రజాప్రతినిధులు, అనుబంధ శాఖల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

అధునాతన సైబర్ భద్రతపై గీతంలో ఐదు రోజుల శిక్షణ

- భారత ప్రభుత్వ నిధులు, ఐఐటీ రూర్కీ సహకారంతో
- నవంబర్ 23 నుంచి 27 వరకు అధ్యాపక వికాస కార్యక్రమం

పటాన్‌చెరువు, నవంబర్ 19 (ప్రజావాణి):మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా సైబర్ భద్రతా రంగంలో అధ్యాపకులు, పరిశోధకుల నైపుణ్యాలను పెంపొందించే లక్ష్యంతో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఐదు రోజుల అధ్యాపక వికాస కార్యక్రమాన్ని నిర్వహించనుంది. భారత ప్రభుత్వ ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ నిధులతో, ఐఐటీ రూర్కీ సహకారంతో నవంబర్ 23 నుంచి 27వ తేదీ వరకు ఈ కార్యక్రమం జరగనుంది.

'సైబర్ సెక్యూరిటీ కోసం పోస్ట్-క్వాంటం క్రిప్టోగ్రఫీ, ప్రామాణీకరణ, కృత్రిమ మేధస్సు' అనే అంశంపై ఈ శిక్షణ కార్యక్రమాన్ని రూపొందించారు. 5జీ, 6జీ నెట్‌వర్క్‌లు, క్లౌడ్ కంప్యూటింగ్, కృత్రిమ మేధస్సు, క్వాంటం కంప్యూటింగ్ వంటి అభివృద్ధి చెందుతున్న సాంకేతికతల నేపథ్యంలో ఎదురవుతున్న సైబర్ భద్రతా సవాళ్లను అధిగమించే మార్గాలపై ఇందులో అవగాహన కల్పించనున్నారు. క్వాంటం కంప్యూటింగ్ వల్ల సంప్రదాయ భద్రతా వ్యవస్థలకు ఎదురయ్యే ముప్పులను తట్టుకునే క్రిప్టోగ్రాఫిక్ విధానాలు, సురక్షిత సమాచార మార్పిడి, ప్రామాణీకరణ పద్ధతులు, ఏఐ ఆధారిత ముప్పుల గుర్తింపుపై ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారు.

ఆధునిక క్రిప్టోగ్రఫీ, పోస్ట్-క్వాంటం అల్గోరిథంలు, లాటిస్, కోడ్ ఆధారిత సాంకేతికతలు, వైర్‌లెస్ ప్రామాణీకరణ, నిజసమయంలో అసాధారణ కార్యకలాపాలు, మాల్వేర్ గుర్తింపు వంటి కీలక అంశాలను వివరించనున్నారు. నిపుణుల ఉపన్యాసాలు, సాంకేతిక చర్చలతో పాటు ప్రయోగాత్మక శిక్షణ నిర్వహించనున్నారు. తద్వారా సైబర్ భద్రతకు సంబంధించిన ఆధునిక పరిజ్ఞానాన్ని బోధన, పరిశోధన రంగాల్లో అన్వయించుకునే అవకాశం కల్పించనున్నారు.

ఈ కార్యక్రమంలో ఐఐటీ రూర్కీకి చెందిన డాక్టర్ రాఘవేంద్ర సింగ్ రోహిత్, ప్రొఫెసర్ మనోజ్ మిశ్రా, ప్రొఫెసర్ సుగతా గంగోపాధ్యాయ, ఐఐటీ జమ్ముకు చెందిన డాక్టర్ భూపేంద్ర సింగ్, ఐఐటీ వారణాసికి చెందిన డాక్టర్ అవనీష్ కుమార్ యాదవ్ తదితర ప్రముఖ నిపుణులు పాల్గొని వివిధ అంశాలపై శిక్షణ ఇవ్వనున్నారు.

ఏఐసీటీఈ, యూజీసీ గుర్తింపు పొందిన విద్యాసంస్థల్లో కంప్యూటర్ సైన్స్, సైబర్ సెక్యూరిటీ, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ తదితర అనుబంధ విభాగాలకు చెందిన అధ్యాపకులు, పరిశోధకులు, విద్యా నిపుణులు ఈ కార్యక్రమంలో పాల్గొనవచ్చు. నిర్ణీత హాజరు, మూల్యాంకనం, ప్రయోగాత్మక కార్యకలాపాలను విజయవంతంగా పూర్తి చేసిన వారికి ధ్రువపత్రాలు అందజేయనున్నారు.ఆసక్తి గలవారు పేర్ల నమోదు, ఇతర వివరాల కోసం డాక్టర్ సహన డి.ఎస్ 9886957788 లేదా ssanthos@gitam.edu ఈమెయిల్ ద్వారా సంప్రదించాలని సూచించారు.

కానిస్టేబుల్‌గా పనిచేసిన పోలీస్ స్టేషన్‌కే ఎస్సైగా రావడం గర్వకారణం

● పట్టుదల, క్రమ-శిక్షణ, నిరంతర శ్రమతో కానిస్టేబుల్ స్థాయి నుంచి సబ్‌ఇన్‌స్పెక్టర్‌గా ఎదిగిన మామిడాల కుమారస్వామి



ఆత్మకూరు, నవంబర్ 19 (ప్రజావాణి):కష్టపడితే సాధించలేనిది ఏదీ లేదని నిరూపిస్తూ, పట్టుదలతో అంచెలంచెలుగా ఎదిగి తాను గతంలో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహించిన ఆత్మకూరు పోలీస్ స్టేషన్‌కే సబ్‌ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టడం ఎంతో గర్వకారణమని మామిడాల కుమారస్వామి పేర్కొన్నారు. ఒకప్పుడు కానిస్టేబుల్‌గా ప్రజలకు, పోలీస్ శాఖకు సేవలందించిన అదే పోలీస్ స్టేషన్‌కు నేడు ఎస్సైగా రావడం తన జీవితంలో ప్రత్యేకమైన అనుభూతిని కలిగిస్తోందని సంతోషం వ్యక్తం చేశారు.1989 నుంచి పోలీస్ శాఖలో తన ఉద్యోగ ప్రస్థానాన్ని ప్రారంభించి, ఎన్నో ఒడిదుడుకులు, సవాళ్లను ఎదుర్కొంటూ దాదాపు మూడు దశాబ్దాలకు పైగా క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ ఈ స్థాయికి చేరుకోవడం వెనుక ఎంతో కృషి, పట్టుదల, అంకితభావం ఉన్నాయని ఆయన ప్రయాణం తెలియజేస్తోంది. ఉద్యోగ జీవితంలో ఎదురైన ప్రతి కష్టాన్ని ఒక అనుభవంగా మలుచుకుంటూ, విధి నిర్వహణలో ఎక్కడా అలసత్వం ప్రదర్శించకుండా తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ ముందుకు సాగారు.

పోలీస్ వ్యవస్థలో పనిచేయడం అంటే కేవలం ఉద్యోగం చేయడం మాత్రమే కాదని, ప్రజల భద్రతకు భరోసా కల్పించడం, శాంతిభద్రతలను కాపాడటం, బాధితులకు న్యాయం జరిగేలా చూడటం వంటి ఎన్నో బాధ్యతలు ఉంటాయని ఆయన తన ఉద్యోగ ప్రస్థానంలో నిరూపించారు. కానిస్టేబుల్‌గా ప్రారంభమైన తన ప్రయాణం సబ్‌ఇన్‌స్పెక్టర్ స్థాయికి చేరుకోవడం వెనుక తల్లిదండ్రుల ఆశీర్వాదం, కుటుంబ సభ్యుల ప్రోత్సాహం, మిత్రులు, శ్రేయోభిలాషుల సహకారం ఎంతో ఉందని సన్నిహితులు పేర్కొంటున్నారు.

ముఖ్యంగా తల్లిదండ్రులనే దైవంగా భావిస్తూ, వారి ఆశయాలను నెరవేర్చాలనే సంకల్పంతో కష్టపడి పనిచేస్తూ తన లక్ష్యాన్ని చేరుకున్నారని కుటుంబ సభ్యులు, మిత్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో సంవత్సరాల పాటు నిరంతర శ్రమతో సాధించిన ఈ విజయం యువతకు, ఉద్యోగ రంగంలో ఉన్నవారికి స్ఫూర్తిదాయకమని అభిప్రాయపడుతున్నారు.

ఒకప్పుడు సాధారణ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహించిన పోలీస్ స్టేషన్‌కే నేడు ఎస్సైగా రావడం ఆయన కృషికి, పట్టుదలకు దక్కిన గుర్తింపుగా పలువురు అభివర్ణిస్తున్నారు. గతంలో పనిచేసిన ప్రాంతానికి ఉన్న అనుభవం, ప్రజలతో ఉన్న పరిచయాలు, పోలీస్ శాఖలో పొందిన అనుభవం ప్రస్తుత బాధ్యతల నిర్వహణలో ఎంతగానో ఉపయోగపడతాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

ఈ సందర్భంగా మామిడాల కుమారస్వామికి మిత్రులు, శ్రేయోభిలాషులు, కుటుంబ సభ్యులు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో పోలీస్ శాఖలో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షిస్తున్నారు. ఎస్సైగా తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ ఆత్మకూరు ప్రాంతంలో శాంతిభద్రతల పరిరక్షణకు, ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించడానికి కృషి చేయాలని కోరుతున్నారు.

కానిస్టేబుల్‌గా మొదలైన ప్రస్థానం ఎస్సై స్థాయికి చేరడం ఒక వ్యక్తి విజయం మాత్రమే కాదు.. పట్టుదల, క్రమశిక్షణ, నిరంతర శ్రమ ఉంటే ఏ లక్ష్యాన్నైనా సాధించవచ్చనే దానికి నిదర్శనం.

మర్రిగూడ జడ్పీ హైస్కూల్లో డైనింగ్ హాల్ ను ప్రారంభించిన కార్పొరేటర్ గుమ్ముల జానకి మోహన్ రెడ్డి

● విద్యార్థుల సౌకర్యార్థం నూతన డైనింగ్ హాల్ ప్రారంభం

● విద్యార్థులకు స్వయంగా భోజనం వడ్డించిన కార్పొరేటర్లు





నల్గొండ జిల్లా ప్రతినిధి ప్రజావాణి నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 13 వ డివిజన్ లో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన డైనింగ్ హాల్ ను గురువారం 13 డివిజన్ కార్పొరేటర్ గుమ్ముల జానకి మోహన్ రెడ్డి, 14 డివిజన్ కార్పొరేటర్ బొజ్జ శంకర్ ప్రారంభించారు. విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశంతో డైనింగ్ హాల్ ఏర్పాటు చేయడం అభినందనీయమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. డైనింగ్ హాల్ ప్రారంభించిన అనంతరం విద్యార్థులకు స్వయంగా భోజనం వడ్డించారు. విద్యార్థులతో ముచ్చటించి పాఠశాలలో అందుతున్న సౌకర్యాలు,విద్యా బోధన, ఇతర సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల సౌకర్యాలకు అవసరమైన సహకారం అందిస్తానని తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి సమస్యలు ఎదురైనా తన దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని కార్పొరేటర్ గుమ్ముల జానకి మోహన్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు,ఉపాధ్యాయులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు రాయపోల్ పాఠశాల విద్యార్థిని సౌమ్య ఎంపిక...



రాయపోల్, నవంబర్ 19 (ప్రజావాణి) జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు రాయపోల్ పాఠశాల విద్యార్థిని సౌమ్య ఎంపికైందని ఈ నెల 13 నుంచి 15 వరకు సంగారెడ్డి జిల్లా దౌల్తాబాద్ లో జరిగిన అండర్ -14 రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలలో తృతీయ స్థానం సాధించి, ఈ నెల 23 నుంచి 27 వరకు మహారాష్ట్ర, షిరిడీ లో జరిగే 70 వ జా+ఖీ జాతీయ స్థాయి అండర్ -14 వాలీబాల్ పోటీలలో పాల్గొంటుందని స్థానిక పాఠశాల పిటి గోవర్ధన్ రెడ్డి తెలిపారు...ఈ ఎంపిక పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

85 వ ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్‌లో టెక్నికల్ ఎగ్జిబిషన్ ప్రత్యేక ఆకర్షణ - మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



నల్గొండ జిల్లా ప్రతినిధి ప్రజావాణి 85వ ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్ (ఐ.ఆర్.సి) లో ఏర్పాటు చేసిన సాంకేతిక ప్రదర్శన (టెక్నికల్ ఎగ్జిబిషన్) ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోందని తెలంగాణ రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. 400 స్టాల్స్ తో పాటు 104 జాతీయ, అంతర్జాతీయ సంస్థలు ఈ ప్రదర్శనలో పాల్గొంటున్నాయని ఆయన తెలిపారు. సురక్షితమైన, నాణ్యమైన రహదారుల నిర్మాణం కోసం విధానకర్తలు, ఇంజనీర్లు, పరిశ్రమ ప్రముఖులను ఈ సదస్సు ఒకే వేదికపైకి తీసుకువస్తోందన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ చారిత్రక వైభవానికి ప్రతీక అయిన రామప్ప ఆలయ నమూనా ప్రదర్శించడం రాష్ట్రానికి ఎంతో గర్వకారణమని మంత్రి వెంకట్ రెడ్డి అన్నారు.

నూతన ఎస్సై మామిడాల కుమారస్వామిని మర్యాదపూర్వకంగా కలిసిన స్వేరోస్ ఇంటర్నేషనల్, బిఆర్ఎస్ నాయకులు



ఆత్మకూరు, నవంబర్ 19:ఆత్మకూరు పోలీస్ స్టేషన్ నూతన సబ్‌ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన మామిడాల కుమారస్వామిని స్వేరోస్ ఇంటర్నేషనల్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు మాదారపు నవీన్, బిఆర్ఎస్ నాయకుడు మేకల బొంబాయి సాంబయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన ఎస్సై మామిడాల కుమారస్వామికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ఆయన చేపట్టబోయే కార్యక్రమాలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు.పోలీస్ శాఖ ప్రజలకు మరింత చేరువగా ఉంటూ, ప్రజల సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేయాలని వారు పేర్కొన్నారు. ఈ మర్యాదపూర్వక కలయిక ఆత్మీయ వాతావరణంలో జరిగింది.

కోదాడలో 93వ విశ్వశాంతి మహాయాగ మహోత్సవం..

● విశ్వశాంతి, ప్రజల సుఖశాంతుల కోసం 93వ మహాయాగ మహోత్సవం..

● లోక కల్యాణమే ధ్యేయంగా మహాయాగం..

● అయుత చండీ, అతిరుద్రం, సీతారామ పట్టాభిషేకానికి సర్వం సిద్ధం..

● శ్రీశ్రీశ్రీ కృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామీజీ..



?కోదాడ, నవంబర్ 19/ ప్రజావాణి కోదాడ పట్టణంలోని వంటిపులి గోపయ్య మైదానంలో నవంబర్ 20వ తేదీ శుక్రవారం నుంచి డిసెంబర్ 6వ తేదీ ఆదివారం వరకు 'శ్రీ కృష్ణ కాలచక్రం 93వ విశ్వశాంతి మహాయాగ మహోత్సవం ఘనంగా నిర్వహించనున్నట్లు శ్రీ కృష్ణ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ కృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామీజీ తెలిపారు. యాగశాల వద్ద గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పట్టణ ప్రముఖులతో కలిసి స్వామీజీ మాట్లాడి మహాయాగ వివరాలను వెల్లడించారు.విశ్వశాంతితో పాటు ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని, అతివృష్టి, అనావృష్టి లేకుండా నిరంతరం ప్రజలందరూ పాడిపంటలతో, సుఖశాంతులతో ఉండటమే ఈ మహాయాగం ముఖ్య ఉద్దేశమని స్వామీజీ పేర్కొన్నారు.ఈ మహాయాగంలో విష్ణు పంచాయతనం, అయుత చండీ,అతిరుద్రం, మహాసౌర, మహాగణపతి,లక్ష్మీనారాయణ,సుదర్శన యాగాలు,కోటి కుంకుమార్చనలు, కోటి దీపోత్సవం,చతుర్వేద పూర్వక రామాయణ, భాగవత హవనాలు మరియు శ్రీ సీతారామ సామ్రాజ్య పట్టాభిషేకం వంటి విశేష క్రతువులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు భక్తులందరూ పెద్ద సంఖ్యలో యాగంలో పాల్గొని తీర్థప్రసాదాలు, అన్నప్రసాదం స్వీకరించాలని కోరారు. ఈ యజ్ఞం పరిపూర్ణంగా, దిగ్విజయంగా జరిగేందుకు ప్రజలందరూ సంపూర్ణ సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో నిర్వాహకులు, సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

"దోచుకున్నోడికి దోచుకున్నంత"..."తవ్వుకున్నోడికి తవ్వుకున్నంత"

■ సింగిరెడ్డిపల్లి ర్యాంపు వ్యవహారంలో అధికారుల తీరుతో "తేటతెల్లం"..

■ ఇసుక సొసైటీ "సమ్మక్క-సారక్క" సభ్యులకు మేలు జరుగుతుందా..?

■ అసలు లబ్ధిదారులెవరూ..?

■ పీసా గ్రామ సభ జరిగిందా?..

■ గుట్టు చప్పుడు కాకుండా సంతకాలు చేయించుకున్నారా?..





భద్రాద్రి జిల్లా బ్యూరో నవంబర్ 19 (మున ప్రజావాణి): పినపాక నియోజకవర్గం, మండలం సింగిరెడ్డిపల్లి పరిధిలోని ఇసుక ర్యాంపు వ్యవహారం ఇప్పుడు స్థానికంగా పెద్ద చర్చకు దారితీసింది. సమ్మక్క-సారక్క ఇసుక సొసైటీ పేరుతో సాగుతున్న ఈ వ్యవహారంలో అసలు లబ్ధిదారులు ఎవరు, సొసైటీ సభ్యులకు నిజంగా మేలు జరుగుతోందా లేక తెరవెనుక వేరే ఎవరికైనా కట్టబెట్టారా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

పీసా గ్రామ సభపై అనుమానాలు..

ఏజెన్సీ ప్రాంతంలో ఇసుక క్వారీలు, ర్యాంపుల నిర్వహణకు సంబంధించి పీసా గ్రామ సభ నిర్వహణ అత్యంత కీలకం. అయితే, సింగిరెడ్డిపల్లి విషయంలో నిబంధనల ప్రకారం గ్రామ సభ సక్రమంగా జరిగిందా, లేక గుట్టుచప్పుడు కాకుండా సంతకాలు సేకరించుకున్నారా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. స్థానిక గిరిజనుల భాగస్వామ్యం, ఆమోదం లేకుండానే ప్రక్రియ ముగించారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

నిబంధనలకు విరుద్ధంగా డంపింగ్?

ర్యాంపు నుంచి తవ్విన ఇసుకను కేటాయించిన లొకేషన్‌తో సంబంధం లేకుండా ఇష్టారాజ్యంగా డంపింగ్ చేస్తున్నా సంబంధిత యంత్రాంగం పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. తనిఖీలు చేయాల్సిన అధికారులు కళ్లప్పగించి చూస్తూ, ఏమీ తెలియనట్లు వ్యవహరిస్తున్న తీరుపై స్థానికులు మండిపడుతున్నారు.

ఈ వ్యవహారంలో కొందరు అధికారులకు ముడుపులు ముట్టాయంటూ మండలంలో పెద్ద ఎత్తున ప్రచారం, ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. క్షేత్రస్థాయిలో జరుగుతున్న అక్రమాలను అడ్డుకోవాల్సిన వారే మిన్నకుండిపోవడంతో "దోచుకున్నోడికి దోచుకున్నంత" అన్నట్లు పరిస్థితి మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సొసైటీ సభ్యుల పరిస్థితి ఏమిటి...?

సమ్మక్క-సారక్క సొసైటీ పేరుతో సభ్యులకు ఆర్థికంగా న్యాయం జరుగుతోందా, లేక పేరుకే సొసైటీ ఉందా అనేది తేలాల్సి ఉంది. అసలు సూత్రధారులు ఎవరు?, సొసైటీ ఎవరి ఆధీనంలో ఉంది, ఆచరణలో ర్యాంపు నిర్వహణ బాధ్యత ఎవరి చేతుల్లో ఉందనే అంశంపై సమగ్ర విచారణ జరగాలని ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పీసా గ్రామ సభ తీర్మానాలు, సొసైటీ సభ్యుల వివరాలు, డంపింగ్ అంశాలపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను బయటపెట్టాలని స్థానికంగా డిమాండ్ వినిపిస్తోంది.

సింగిరెడ్డిపల్లి ఇసుక డంపింగ్ వ్యవహారం: 'గుడ్డోడు కళ్లద్దాలు పెట్టుకున్నట్లు' అధికారుల తీరు!

పినపాక మండలం సింగిరెడ్డిపల్లి గ్రామ పరిధిలో సమ్మక్క-సారక్క ఇసుక సొసైటీ పేరుతో సాగుతున్న అక్రమ డంపింగ్ వ్యవహారంపై సంబంధిత అధికారుల వ్యవహారశైలి తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. నిబంధనలకు విరుద్ధంగా యథేచ్ఛగా ఇసుక నిల్వలు చేరుతున్నా, పర్యవేక్షించాల్సిన యంత్రాంగం మాత్రం "గుడ్డోడు కళ్లద్దాలు పెట్టుకున్నట్లు" ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తోందని స్థానికులు మండిపడుతున్నారు. సొసైటీ నిబంధనల ప్రకారం ఇసుక తవ్వకాలు, రవాణా, డంపింగ్‌కు నిర్దిష్టమైన అనుమతులు, లొకేషన్లు ఉంటాయి. కానీ సింగిరెడ్డిపల్లిలో మాత్రం ఎలాంటి నిబంధనలు పాటించకుండా, అనుమతి లేని ప్రాంతాల్లో భారీ ఎత్తున ఇసుకను డంపింగ్ చేస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

కానరాని తనిఖీలు: క్షేత్రస్థాయిలో అక్రమ డంపింగ్ కళ్లముందే కనిపిస్తున్నా, రెవెన్యూ, మైనింగ్, ఇతర శాఖల అధికారులు ఆ వైపు కన్నెత్తి కూడా చూడకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.సమ్మక్క-సారక్క సొసైటీ పేరును అడ్డుపెట్టుకుని తెరవెనుక కొందరు వ్యక్తులు అక్రమ వ్యాపారానికి తెరలేపారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు నేరుగా రంగంలోకి దిగి, సింగిరెడ్డిపల్లిలో జరుగుతున్న అక్రమ ఇసుక డంపింగ్‌పై విచారణ జరిపి, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం, మెరుగైన వసతులు కల్పించాలి -- బహుజన్ సమాజ్ పార్టీ డిమాండ్

మంచిర్యాల ప్రజావాణి రిపోర్టర్,నవంబర్ 19 :

బహుజన్ సమాజ్ పార్టీ (BSP) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రామ్ శేఖర్ గారి ఆదేశాల మేరకు మంచిర్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ పీ. చంద్రయ్య గారికి వినతి పత్రం అందజేసారు అనంతరం పెద్దపల్లి పార్లమెంటు ఇంచార్జ్ కాదాసి రవీందర్, మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు ముల్కల రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ గురుకులాలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ వసతి గృహాలు, మోడల్ స్కూళ్లలో విద్యనభ్యసిస్తున్న పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం, మెరుగైన వసతులు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు.

ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో చదువుకుంటున్న వేలాది మంది విద్యార్థులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా నాణ్యతలేని ఆహారం, అపరిశుభ్రమైన వంటశాలలు, సరైన తాగునీటి సౌకర్యాలు లేకపోవడం, మౌలిక వసతుల కొరత వంటి సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేద కుటుంబాల నుంచి వచ్చిన విద్యార్థులు ఉన్నత చదువులు చదివి జీవితంలో స్థిరపడాలనే లక్ష్యంతో వసతి గృహాల్లో ఉంటున్నారని, అలాంటి విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించకుండా వారి ఆరోగ్యంతో చెలగాటమాడటం ఎంతమాత్రం సమంజసం కాదని పేర్కొన్నారు. కొన్ని వసతి గృహాల్లో పురుగులు ఉన్న అన్నం, కుళ్లిన కూరగాయలు, నాణ్యతలేని ఆహార పదార్థాలతో భోజనం తయారు చేసి విద్యార్థులకు అందిస్తున్నారనే ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం తక్షణమే స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.మంచిర్యాల మరియు పెద్దపల్లి జిల్లాలకు మంచిర్యాల నుంచి సరఫరా చేస్తున్న హరే రామ హరే కృష్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలోని బ్రేక్‌ఫాస్ట్ నాణ్యత లోపించడంతో విద్యార్థులు తినలేక పడేస్తున్నారు. దీనిపై మంచిర్యాల జిల్లా కలెక్టర్ గారు స్పందించి, సంబంధిత కేంద్రాలను తనిఖీ చేసి నాణ్యమైన ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

ప్రతి ప్రభుత్వ గురుకులం, సంక్షేమ వసతి గృహంలో సంబంధిత అధికారులు తరచూ ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, విద్యార్థులకు ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ప్రకారం నాణ్యమైన, పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. వంటశాలలు, భోజనశాలలు, ఆహార నిల్వ గదుల్లో పరిశుభ్రత పాటించేలా





చూడటంతో పాటు సురక్షితమైన తాగునీరు, శుభ్రమైన వంట పాత్రలు, నాణ్యమైన వంట సరుకులు అందుబాటులో ఉంచాలని అన్నారు. ఆహార పదార్థాల నాణ్యతను ఫుడ్ సేఫ్టీ అధికారులతో ఎప్పటికప్పుడు తనిఖీ చేయించి, నిబంధనలు ఉల్లంఘించే కాంట్రాక్టర్లు, సంబంధిత వార్డెన్లు, అధికారులపై సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.


అదేవిధంగా ప్రతి వసతి గృహంలో విద్యార్థులతో కూడిన ఫుడ్ కమిటీలను ఏర్పాటు చేసి, వారికి అందిస్తున్న ఆహార నాణ్యతపై వారి అభిప్రాయాలను, ఫిర్యాదులను స్వీకరించే విధానం అమలు చేయాలని సూచించారు. విద్యార్థులు అనారోగ్యానికి గురైనప్పుడు వెంటనే మెరుగైన వైద్య చికిత్స అందించేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, వసతి గృహాల్లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకొని వసతి గృహాల పరిధిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతో పాటు ఆహార భద్రత, పరిశుభ్రత, వసతులపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని స్పష్టం చేశారు.ముఖ్యంగా మోడల్ స్కూళ్లలో చదువుకుంటున్న విద్యార్థులు పాఠశాలలకు వెళ్లేందుకు, తిరిగి తమ ఇళ్లకు చేరుకునేందుకు సరైన రవాణా సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారని, విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా ఆర్టీసీ బస్సు సర్వీసులను అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం ఎంత ముఖ్యమో, వారి ఆరోగ్యం, ఆహార భద్రత, భవిష్యత్తును కాపాడటం కూడా అంతే ముఖ్యమని ముల్కల రాజేంద్ర ప్రసాద్ పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు పేద విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కల్పించే కేంద్రాలుగా ఉండాలి తప్ప, వారి ఆరోగ్యానికి ముప్పు కలిగించే కేంద్రాలుగా మారకూడదని అన్నారు. కాబట్టి మంచిర్యాల జిల్లా కలెక్టర్‌తో పాటు సంబంధిత శాఖల ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి జిల్లాలోని అన్ని ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, గురుకులాలు, మోడల్ స్కూళ్లలో సమగ్ర తనిఖీలు నిర్వహించి, విద్యార్థులకు నాణ్యమైన ఆహారం, మెరుగైన మౌలిక సదుపాయాలు, సురక్షితమైన వాతావరణం కల్పించాలని బహుజన సమాజ్ పార్టీ (BSP) తరఫున డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) జిల్లా ఈసీ మెంబర్ వీణ మాతిన్ ఖాన్, చెన్నూరు నియోజకవర్గ అధ్యక్షులు గాజుల శంకర్, బెల్లంపల్లి నియోజకవర్గం అధ్యక్షులు దాగం శ్రీనివాస్, మందమర్రి మండల అధ్యక్షులు వీణ రహీం బాబా నాయకులు చింతల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

పెరిగిన బియ్యం ధరలను తక్షణమే నియంత్రించాలి

● రేషన్ దుకాణాల ద్వారా నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలి.. సీపీఐ డిమాండ్





ప్రజావాణి నవంబర్ 19 బహిరంగ మార్కెట్లో రోజురోజుకూ పెరుగుతున్న బియ్యం ధరలను తక్షణమే నియంత్రించాలని, రేషన్ దుకాణాల ద్వారా బియ్యంతో పాటు అన్ని రకాల నిత్యావసర సరుకులను పంపిణీ చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) కమలాపూర్ మండల సమితి నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు నవంబర్ 18న హనుమకొండ జిల్లా వ్యాప్తంగా చేపట్టిన ధర్నాలో భాగంగా కమలాపూర్‌లో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సీపీఐ నాయకులు మాట్లాడుతూ బహిరంగ మార్కెట్లో బియ్యం ధరలు విపరీతంగా పెరగడంతో సామాన్య, మధ్యతరగతి ప్రజలపై ఆర్థిక భారం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటడంతో పేద, మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు.ప్రభుత్వం తక్షణమే స్పందించి బహిరంగ మార్కెట్లో బియ్యం ధరలను నియంత్రించాలని, కృత్రిమ కొరత సృష్టిస్తూ అక్రమంగా నిల్వలు చేస్తున్న వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా రేషన్ దుకాణాల్లో బియ్యంతో పాటు పప్పులు, వంటనూనె, చక్కెర, చింతపండు తదితర నిత్యావసర సరుకులను సబ్సిడీ ధరలకు పంపిణీ చేయాలని కోరారు. సామాన్యులకు అందుబాటులో ఉండేలా నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.తహసీల్దార్ ఈ ప్రజా సమస్యలపై తక్షణమే స్పందించి వినతిపత్రంలోని డిమాండ్లను జిల్లా కలెక్టర్‌తో పాటు రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి ప్రజలకు న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఐ కమలాపూర్ మండల సమితి ప్రధాన కార్యదర్శి జక్కుల రాజు గౌడ్, కమలాపూర్ గ్రామ కార్యదర్శి జేరిపోతుల లచ్చయ్య, సీపీఐ సీనియర్ నాయకులు కొలుగూరి బాలరాజు, మండల నాయకులు నాకిర్త ఓదేలు తదితరులు పాల్గొన్నారు.

పోచంపల్లి ఫౌండేషన్ క్రికెట్ టోర్నమెంట్‌లో యాంగ్రీ లైన్స్ ఘనవిజయం

● 25 పరుగుల తేడాతో ఈగల్ వారియర్స్‌పై విజయం



పరకాల, నవంబర్ 19:పోచంపల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరకాల పట్టణంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ ఉత్సాహభరితంగా కొనసాగుతోంది. ఈ టోర్నమెంట్‌లో పరకాల నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి జట్లు పాల్గొంటూ తమ క్రీడా ప్రతిభను చాటుకుంటున్నాయి.ఇందులో భాగంగా గురువారం పరకాల పట్టణంలో ఈగల్ వారియర్స్, నడికూడకు చెందిన యాంగ్రీ లైన్స్ జట్ల మధ్య హోరాహోరీగా క్రికెట్ మ్యాచ్ జరిగింది. ఉత్కంఠభరితంగా సాగిన ఈ పోరులో యాంగ్రీ లైన్స్ జట్టు అద్భుతమైన ఆటతీరును ప్రదర్శించి 25 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించింది.జట్టు సభ్యుల సమిష్టి కృషి, పట్టుదల, క్రీడాస్ఫూర్తితో విజయాన్ని అందుకోవడం పట్ల క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేశారు. రానున్న మ్యాచ్‌లలో కూడా ఇదే ఉత్సాహంతో, ఐకమత్యంతో ఆడుతూ వరుస విజయాలు సాధించాలని యాంగ్రీ లైన్స్ జట్టుకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారులను ప్రోత్సహిస్తూ యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు పోచంపల్లి ఫౌండేషన్ నిర్వహిస్తున్న ఈ టోర్నమెంట్‌కు క్రీడాకారుల నుంచి మంచి స్పందన లభిస్తోంది.

సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే పోచార శ్రీనివాస్ రెడ్డి

నస్రుల్లాబాద్ నవంబర్ 19 (ప్రజావాణి) నసురుల్లాబాద్ మండల కేంద్రంలో పేద ప్రజలకు ఆపద సమయంలో అండగా నిలుస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి (సి ఎం ఆర్ ఎఫ్) ద్వారా అందిస్తున్న ఆర్థిక సాయం ఎంతో మందికి ఊరట అనిపిస్తుంది. ఈ కార్యక్రమంలో బాన్సువాడ నియోజకవర్గం లో ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి అర్హులైన లభ్యదారులకు సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులను అందజేశారు. నస్రుల్లాబాద్ మండలం 15 మందికి లబ్ధిదారులకు రూపాయలు.5,10,500/-చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. ప్రజల కష్ట కాలంలో అండగా నిలుస్తున్న సంక్షేమ పాలనను అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నస్రుల్లాబాద్ మండలం సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



గుడ్ల ధరల నిర్ణయంపై టెండర్‌దారులతో సమావేశం నిర్వహించారు.

● జిల్లా కలెక్టర్ దీపక్ తివారి



ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా,నవంబర్ 19 :గురువారము వీడియో కాన్ఫరెన్సు హాలు నందు సంక్షేమ అధికారులతో జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలు ,అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా చేసే గుడ్ల ధరలపై జిల్లా కలెక్టర్ టెండర్‌దారులతో సమావేశం నిర్వహించారు.గుడ్ల ప్రస్తుత మార్కెట్ ధరలు,కొనుగోలు ధరలు,రవాణా ఖర్చులు,సరఫరా వ్యయం తదితర అంశాలపై చర్చించారు.గుడ్ల ధరలను సమీక్షించి,ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా సరైన ధర నిర్ణయించే అంశంపై కలెక్టర్ టెండర్‌దారుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులు,చిన్నారులకు పోషకాహార పథకాల అమలులో ఎలాంటి అంతరాయం కలగకుండా నాణ్యమైన గుడ్లను నిర్ణీత సమయంలో సరఫరా చేయాలని కలెక్టర్ సూచించారు.గుడ్ల ధరలను పారదర్శకంగా నిర్ణయించాలని, ప్రభుత్వానికి ఆర్థిక భారం పడకుండా చూడాలని,సరఫరాదారులు నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు.గుడ్ల ధరల విషయంలో ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్,ఏం జే ఆర్ పౌల్ట్రీ,గీత పౌల్ట్రీ ,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టిజన్ కాలనీలో ప్రభుత్వ స్థలం పరిరక్షణకు కాలనీవాసుల విజ్ఞప్తి

● భవిష్యత్తులో ప్రజా అవసరాలకు వినియోగించాలని కోరుతున్న స్థానికులు



ఓదెల, పెద్దపల్లి, ప్రజావాణి ప్రతినిధి:పెద్దపల్లి జిల్లా ఓదెల మండల కేంద్రంలోని ఆర్టిజన్ కాలనీలో ప్రభుత్వానికి చెందిన ఖాళీ స్థలాన్ని పరిరక్షించి, భవిష్యత్తులో కాలనీవాసుల ప్రజా అవసరాలకు వినియోగించాలని స్థానికులు కోరుతున్నారు. కాలనీ ఈశాన్య భాగంలో ఉన్న సుమారు రెండు గుంటల స్థలాన్ని ప్రజా అవసరాల కోసం కేటాయించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.
1986 సంవత్సరంలో ప్రభుత్వం విశ్వబ్రాహ్మణులు, కుమ్మరి వృత్తి చేసుకునే నిరుపేదలకు ఇంటి స్థలాలతో పాటు ఇళ్లు నిర్మించుకునేందుకు ఆర్థిక సహాయం అందించింది. అప్పటినుంచి ఈ ప్రాంతం ఆర్టిజన్ కాలనీగా గ్రామపంచాయతీ రికార్డుల్లో నమోదైంది. కాలనీ ఏర్పాటైన సమయంలో నివాసితుల నీటి అవసరాల కోసం 433 సర్వే నంబరులోని స్థలంలో బావిని నిర్మించుకున్నారు. అయితే కాలక్రమేణా బావి పూడిపోవడంతో ఆ స్థలం నిరుపయోగంగా మారింది. ప్రస్తుతం అక్కడ పిచ్చిమొక్కలు పెరిగి ఖాళీగా ఉంటోంది.
ఖాళీ స్థలం కబ్జాకు గురయ్యే ప్రమాదం ఉందని భావించిన కాలనీవాసులు 2016లో అప్పటి తహసీల్దార్ శ్రీనివాసరావు, సర్పంచ్ ఆకుల మహేందర్‌ను కలిసి స్థలాన్ని ప్రభుత్వ ఆధీనంలో ఉంచి, కాలనీ ప్రజల అవసరాలకు ఉపయోగపడేలా కాపాడాలని వినతిపత్రం అందజేశారు. వారి విజ్ఞప్తిపై స్పందించిన అప్పటి తహసీల్దార్, సర్పంచ్ ఆధ్వర్యంలో వీఆర్వో జీవన్ స్థలంలో 'ఈ స్థలం ప్రభుత్వ భూమికి చెందినది' అని బోర్డు ఏర్పాటు చేయించారు.
ప్రస్తుతం కాలనీలో జనాభా పెరుగుతుండటంతో పాటు సమీపంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణం కూడా చేపట్టారు. భవిష్యత్తులో మరింత జనాభా పెరిగే అవకాశాలు ఉండటంతో కాలనీవాసులకు అవసరమైన సౌకర్యాల కల్పనపై అధికారులు దృష్టి సారించాలని కోరుతున్నారు. ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలంలో ప్రజా అంగన్వాడీ కేంద్రం లేదా ప్రభుత్వ పాఠశాల ఏర్పాటు చేస్తే చిన్నారులకు, స్థానిక కుటుంబాలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని అభిప్రాయపడుతున్నారు.ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమణలకు గురికాకుండా కాపాడటంతో పాటు ప్రజా అవసరాలకు ఉపయోగించేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆర్టిజన్ కాలనీవాసులు కోరుతున్నారు.

ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులా?

■ బీజేపీ కార్యకర్తలను అరెస్టు చేసినంత మాత్రాన ఉద్యమాన్ని ఆపలేరు!
■ భూ అక్రమ రిజిస్ట్రేషన్లు, మున్సిపాలిటీలో రూ.6 కోట్ల ప్రజాధనం దుర్వినియోగంపై సమగ్ర విచారణ జరిగే వరకు పోరాటం ఆగదు.
■ బీజేపీ పట్టణ అధ్యక్షుడు కొండ హరీష్ గౌడ్.



హుజూర్‌నగర్ నవంబర్ 19 (ప్రజావాణి) హుజూర్‌నగర్ పట్టణంలో భూ అక్రమ రిజిస్ట్రేషన్లు, మున్సిపాలిటీలో సుమారు రూ.6 కోట్ల ప్రజాధనం దుర్వినియోగం జరిగిందనే ఆరోపణలపై బీజేపీ చేస్తున్న పోరాటాన్ని అడ్డుకునేందుకే ముందస్తు అరెస్టు పేరుతో తెల్లవారుజామున బీజేపీ నాయకులు, కార్యకర్తలను పోలీసులు అక్రమంగా, దొంగతనంగా బెదిరించి అరెస్టు చేశారని బీజేపీ పట్టణ అధ్యక్షుడు కొండ హరీష్ గౌడ్ తీవ్రంగా విమర్శించారు.
మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పర్యటన సందర్భంగా బీజేపీ కార్యకర్తలు ప్రజా సమస్యలపై నిరసన వ్యక్తం చేస్తారని, వారికి ఎక్కడ సమాధానం చెప్పాల్సి వస్తుందో అనే భయంతోనే ముందస్తు అరెస్టులకు పాల్పడ్డారని ఆయన ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో ప్రజా సమస్యలను ప్రశ్నించడం ప్రతిపక్షాల బాధ్యత అని, ప్రశ్నించే గొంతులను అరెస్టులతో అణచివేయాలని చూడటం సరైన పద్ధతి కాదని పేర్కొన్నారు.
హుజూర్‌నగర్‌లో జరిగినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న భూ అక్రమ రిజిస్ట్రేషన్లు, దేవాలయ భూముల వ్యవహారాలు, మున్సిపాలిటీలో సుమారు రూ.6 కోట్ల ప్రజాధనం దుర్వినియోగం వంటి అంశాలపై ప్రభుత్వం తక్షణమే స్పందించి ఉన్నతస్థాయి అధికారులతో పూర్తిస్థాయి విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. విచారణ ద్వారా వాస్తవాలు వెలుగులోకి తీసుకువచ్చి, బాధ్యులుగా తేలిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.అక్రమ అరెస్టులతో బీజేపీ కార్యకర్తలను భయపెట్టలేరు. ప్రజల తరఫున సాగిస్తున్న పోరాటాన్ని ఆపలేరు. ప్రజాధనం దుర్వినియోగం, భూ అక్రమాలపై నిజానిజాలు తేలే వరకు భారతీయ జనతా పార్టీ వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని, అవసరమైతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని కొండ హరీష్ గౌడ్ స్పష్టం చేశారు.అరెస్టు అయిన వారిలో బీజేపీ పట్టణ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్ తో పాటు బెల్లంకొండ నరేష్ గౌడ్, బిజెపి స్టేట్ కౌన్సిల్ సభ్యులు చింతలపూడి ఉమామహేశ్వరరావు, సీనియర్ నాయకులు కుందూరు కోటిరెడ్డి, జిల్లా ఓబిసి మోర్చా కార్యదర్శి కంటు నాగరాజు, పట్టణ కార్యదర్శిలు గుండా గోపి, రాళ్లబండి రామారావు, మేళ్ళచెరువు లక్ష్మణ్, పట్టణ ఉపాధ్యక్షుడు పైడిమర్రి విజయ్, కొప్పెర సాయిరాం, పట్టణ కార్యదర్శి చుక్కా హరీష్, యువ మోర్చా పట్టణ అధ్యక్షుడు సతి బల్వంత్ సింగ్ తదితర బిజెపి కార్యకర్తలు ఉన్నారు.

జీవో 93కు పాతర.. ఇష్టారాజ్యంగా మద్యం దందా!

■ వాజేడు, చింతూరు మద్యం దుకాణాల్లో నిబంధనల ఉల్లంఘనపై తీవ్ర విమర్శలు
■ పర్మిట్ రూమ్‌లు లేక రోడ్లపైనే బహిరంగ మద్యపానం.. అధిక ధరల దోపిడీ
■ సీసీ కెమెరాలు, కంట్రోల్ రూమ్ అనుసంధానం ఊసే లేదని స్థానికుల ఆగ్రహం



వాజేడు, నవంబర్ 19 (ప్రజావాణి): ఏజెన్సీ ప్రాంతాలైన వాజేడు, చింతూరు ప్రాంతాల్లో మద్యం దుకాణాల నిర్వహణ తీరు స్థానికులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. వాజేడు మండల కేంద్రంలోని 'శ్రీ వేంకటేశ్వర వైన్స్' (జె స్ బి 059), ఇంటి నంబరు: (1-61/ఏ) తో పాటు చింతూరు గ్రామంలోని వైన్స్ దుకాణంలో ప్రభుత్వం నిర్దేశించిన జీవో నంబరు 93 (తేదీ: 14.08.2025) కొత్త నిబంధనలు ఏమాత్రం అమలు కావడం లేదనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. నిబంధనల అమలులో అధికారుల పర్యవేక్షణ కొరవడటంతో నిర్వాహకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజాసంఘాలు విమర్శిస్తున్నాయి.
గ్రామాలన్నీ మత్తులో మునుగుతున్నాయ్..
దుకాణాల వద్ద కనీస నిబంధనలు పాటించకపోవడంతో పాటు, గ్రామీణ ప్రాంతాల్లోని అనధికారిక బెల్ట్ షాపులకు ఇక్కడి నుంచే మద్యం నిల్వలు తరలిపోతున్నాయని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా సమయం దాటిన తర్వాత కూడా విక్రయాలు సాగించడం, (ఎంఆర్పీ) కంటే అదనంగా ధరలు వసూలు చేయడం వల్ల కూలీలు, పేద కుటుంబాలు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నాయి.
ఆదాయమే ధ్యేయం.. భద్రత శూన్యం..
ప్రతి మద్యం దుకాణం వద్ద పర్మిట్ రూమ్ ఏర్పాటుతో పాటు, కనీసం మూడు (3) సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి వాటిని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ (ఐసీసీసీ) తో అనుసంధానం చేయాలనేది ప్రధాన నిబంధన. అయితే ఈ రెండు దుకాణాల వద్ద పర్మిట్ రూమ్‌లు లేకపోవడంతో రోడ్ల పక్కనే బహిరంగ మద్యపానం జరుగుతోంది. స్టాక్ పాయింట్ గదులు, విక్రయాలపై నిఘా ఉండాల్సిన సీసీ కెమెరాల అనుసంధానం కూడా సక్రమంగా లేదనే ఆరోపణలు ఉన్నాయి.
ప్రజల ప్రధాన డిమాండ్లు ఇవే..
వాజేడు (జె స్ బి 059), చింతూరు వైన్స్‌లలో ఎక్సైజ్ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టాలి.



జీవో 93 ప్రకారం ఉదయం 10 నుంచి రాత్రి 10 గంటల వరకే విక్రయాలు జరిగేలా చూడాలి.
ఎంఆర్పీ ధరల బోర్డులను స్పష్టంగా ప్రదర్శించి, అధిక ధరల వసూళ్లను అరికట్టాలి.
బహిరంగ మద్యపానాన్ని నియంత్రించి, సీసీ కెమెరాలను కంట్రోల్ రూమ్‌కు అనుసంధానం చేయాలి.
ఎక్సైజ్ ఉన్నతాధికారులు స్పందించాలి:
తెలంగాణ ఎక్సైజ్ చట్టం 1968లోని సెక్షన్ 36(బి), సెక్షన్ 41 ప్రకారం నిబంధనలు ఉల్లంఘించిన దుకాణాలపై కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉంది. ఇప్పటికైనా జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, వాజేడు, చింతూరు వైన్స్‌ల అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

నేత్రదాత పలాస లింగయ్య సంస్మరణ సభ..

● కుటుంబ సభ్యులకు సదాశయ ఫౌండేషన్ అభినందనలు
● ఇద్దరు అంధులకు చూపునిచ్చిన నేత్రదాత కుటుంబానికి ఘనమైన సత్కారం



ఓదెల, పెద్దపల్లి, ప్రజావాణి ప్రతినిధి:పెద్దపల్లి జిల్లా ఓదెల మండలానికి చెందిన నేత్రదాత పలాస లింగయ్య సంస్మరణ సభను కుటుంబ సభ్యులు, సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు ఆయన నివాసంలో నిర్వహించారు. ఈ సందర్భంగా లింగయ్య నేత్రదానం ద్వారా ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన కుటుంబ సభ్యుల సేవాభావాన్ని కొనియాడుతూ వారికి అభినందనలు తెలిపారు.
సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ మేరుగు భీష్మాచారి కార్యక్రమానికి హాజరై నేత్రదానం, అవయవదానం, శరీరదానం యొక్క ప్రాముఖ్యతపై బంధుమిత్రులకు అవగాహన కల్పించారు. సమాజంలో నేత్రదానం, అవయవదానంపై ఉన్న అపోహలను తొలగిస్తూ, దానివల్ల మరెందరో జీవితాల్లో వెలుగులు నింపవచ్చని వివరించారు. మరణానంతరం కూడా ఇతరులకు ఉపయోగపడేలా దానం చేయడం గొప్ప మానవీయ సేవ అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా నేత్రదాత పలాస లింగయ్య కుటుంబ సభ్యులు మనస శ్రీనివాస్, కోడలు శ్రీలత, కుమార్తెలు, అల్లుళ్లు లంబాడి సౌజన్య--రాజేష్, రామినేని లావణ్య--సంపత్, బోడకుంట బాలరాజు, మహేందర్ తదితర కుటుంబ సభ్యులకు సదాశయ ఫౌండేషన్ తరఫున జ్ఞాపిక అందజేసి అభినందించారు.
ముఖ్య అతిథిగా పాల్గొన్న గ్రామ సర్పంచ్ డాక్టర్ కనికిరెడ్డి సతీష్, వార్డు సభ్యుడు చింతం కొండల్ కుటుంబ సభ్యులను సత్కరించి, నేత్రదానం ద్వారా ఇద్దరు అంధులకు చూపునివ్వడం ఎంతో గొప్ప కార్యమని కొనియాడారు. నేత్రదాత లింగయ్య సేవ మరెందరికో స్ఫూర్తిగా నిలుస్తుందని అన్నారు.
ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, బంధుమిత్రులు, సదాశయ ఫౌండేషన్ ఓదెల సభ్యులు క్యాతం మల్లేశం, బాలసాని సంతోష్ తదితరులు పాల్గొని నేత్రదాత పలాస లింగయ్యకు నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపారు.

ఈ నెల 22న అంబేద్కర్ యువజన సంఘం స్వర్ణోత్సవ మహాసభ

- వెయ్యి మంది ప్రతినిధులతో ఘనంగా నిర్వహణకు ఏర్పాట్లు
- హాజరుకానున్న మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, వివేక్ వెంకటస్వామి
- స్వర్ణోత్సవాల కమిటీ చైర్మన్ మామిడిపల్లి బాపయ్య



ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, నవంబర్ 19 ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం 50 ఏళ్ల ప్రస్థానాన్ని పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ఈ నెల 22న పెద్దపల్లిలోని ఆర్.ఆర్. గార్డెన్‌లో స్వర్ణోత్సవ మహాసభను అత్యంత ఘనంగా నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు స్వర్ణోత్సవాల కమిటీ చైర్మన్, సంఘం జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మామిడిపల్లి బాపయ్య తెలిపారు. జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సుమారు వెయ్యి మంది ప్రతినిధులతో ఈ మహాసభను నిర్వహించనున్నట్లు వెల్లడించారు. గురువారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో స్వర్ణోత్సవ మహాసభ ప్రచార పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మామిడిపల్లి బాపయ్య, కుక్క అశోక్ మాట్లాడుతూ.. గత ఐదు దశాబ్దాలుగా ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం దళిత, బహుజన, అణగారిన వర్గాల హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పోరాటం చేస్తూ సామాజిక న్యాయం, సమానత్వం, రాజ్యాంగ విలువల సాధనకు కృషి చేసిందని పేర్కొన్నారు. సంఘం 50 ఏళ్ల ప్రస్థానాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న స్వర్ణోత్సవ మహాసభను చారిత్రాత్మకంగా నిలిచేలా నిర్వహించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, వివిధ ప్రజాసంఘాల నాయకులు, అభిమానుల సహకారంతో ఈ వేడుకలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ మహాసభకు రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, డాక్టర్ జి. వివేక్ వెంకటస్వామి, ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, ఐఏఎస్ అధికారి నరహరి, ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్‌తో పాటు పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, ప్రముఖులు హాజరుకానున్నట్లు వెల్లడించారు.

50 ఏళ్లుగా సంఘం సాగించిన ఉద్యమ ప్రస్థానాన్ని స్మరించుకుంటూ, భవిష్యత్తులో సామాజిక హక్కుల సాధన కోసం మరింత ఐక్యంగా ముందుకు సాగేందుకు ఈ మహాసభ వేదిక కానుందని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. పెద్దపల్లి జిల్లాతో పాటు వివిధ ప్రాంతాల నుంచి సంఘం ప్రతినిధులు, దళిత, బహుజన సంఘాల నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వర్ణోత్సవ మహాసభను విజయవంతం చేయాలని మామిడిపల్లి బాపయ్య పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు బొంకూరి మధు, మైస రాజేష్, కుక్క అశోక్, పాల రాజేశం, బోసెల్లి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

మౌనిక, ఇద్దరు పిల్లల ఆచూకీ గుర్తించిన ఘట్‌కేసర్ పోలీసులు



ఘట్‌కేసర్, నవంబర్ 19: ఘట్‌కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మాధారం గ్రామానికి చెందిన కుతాడి మౌనిక (31) తన ఇద్దరు కుమారులు చరణ్ (8), నైనేశ్వర్ (4)లతో కలిసి ఈ నెల 17వ తేదీన అదృశ్యమైన ఘటనపై ఘట్‌కేసర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు అందడంతో పోలీసులు కేసు నమోదు చేశారు.ఈ ఘటనపై ఘట్‌కేసర్ పోలీసులు వెంటనే స్పందించి ప్రత్యేక గాలింపు చర్యలు చేపట్టారు. అన్ని కోణాల్లో విచారణ చేపడుతూ అదృశ్యమైన మహిళతో పాటు ఇద్దరు చిన్నారుల ఆచూకీ కోసం విస్తృతంగా ప్రయత్నాలు కొనసాగించారు.పోలీసుల నిరంతర దర్యాప్తు, సమన్వయంతో చేపట్టిన గాలింపు చర్యల ఫలితంగా మౌనికతో పాటు ఇద్దరు కుమారులు చరణ్, నైనేశ్వర్ ఆచూకీని గుర్తించి ట్రేస్ చేశారు.అదృశ్యమైన మహిళతో పాటు చిన్నారులను సురక్షితంగా గుర్తించడంలో ఘట్‌కేసర్ పోలీసుల కృషి అభినందనీయం. ప్రజల భద్రత, రక్షణే పోలీసుల ప్రధాన లక్ష్యమని పోలీసులు తెలిపారు.

హాస్టళ్లలో విద్యార్థుల ఆరోగ్యంతో చెలగాటమాడితే సహించం!

- విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం, మౌలిక సదుపాయాలు కల్పించాలి
- బీఎస్పీ జిల్లా అధ్యక్షులు ఇరికిళ్ల రాజనర్సయ్య
- హాస్టళ్ల దుస్థితిపై కలెక్టరేట్ ఎదుట బీఎస్పీ ధర్నా.. అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం



ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, నవంబర్ 19 జిల్లాలోని ప్రభుత్వ గురుకులాలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ హాస్టళ్లలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించి, విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం, మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించాలని బీఎస్పీ జిల్లా అధ్యక్షులు ఇరికిళ్ల రాజనర్సయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.హాస్టళ్లలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారం బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా రాజనర్సయ్య మాట్లాడుతూ.. ప్రభుత్వ హాస్టళ్లలో చదువుకుంటున్న వేలాది మంది పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ప్రకారం నాణ్యమైన పౌష్టికాహారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. అయితే కొన్ని హాస్టళ్లలో పురుగులు పట్టిన అన్నం, కుళ్లిన కూరగాయలు, కలుషిత తాగునీరు సరఫరా అవుతున్నాయనే ఆరోపణలు ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. విద్యార్థుల ఆరోగ్యంతో చెలగాటమాడే నిర్లక్ష్యాన్ని ఎంతమాత్రం సహించేది లేదని హెచ్చరించారు.ప్రతి హాస్టల్‌లో వంటగదులు, భోజనశాలలు, సరుకుల నిల్వ గదులను పరిశుభ్రంగా ఉంచాలని, నాణ్యమైన వంట సరుకులు, సురక్షితమైన తాగునీరు అందుబాటులో ఉంచాలని కోరారు. ఫుడ్ సేఫ్టీ అధికారులతో తరచూ తనిఖీలు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించే వార్డెన్లు, కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు అందించే ఆహార నాణ్యతను పర్యవేక్షించేందుకు ప్రతి హాస్టల్‌లో విద్యార్థులతో కూడిన ఫుడ్ కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు.అదేవిధంగా విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా నీటి సౌకర్యంతో కూడిన మరుగుదొడ్లు నిర్మించాలని, హాస్టళ్లలో పారిశుద్ధ్య నిర్వహణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థులు అనారోగ్యానికి గురైనప్పుడు తక్షణమే వైద్య సేవలు అందించేలా వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలని తెలిపారు.హాస్టళ్లలో విద్యార్థుల భద్రత కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.విద్యార్థుల ఆరోగ్యం, ఆత్మగౌరవం,భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని జిల్లా ఉన్నతాది ,కారులు హాస్టళ్లను క్షేత్రస్థాయిలో సందర్శించి సమస్యలను స్వయంగా పరిశీలించాలని, నిరంతర పర్యవేక్షణ చేపట్టి విద్యార్థులకు న్యాయం చేయాలని రాజనర్సయ్య కోరారు.ఈ ధర్నాలో బీఎస్పీ నాయకులు వరికిల్ల మల్లేశం, జింక ఉదయ్, జనగామ లింగయ్య, జనగామ రవి, బొంకూరి దుర్గయ్య, రంజిత్, పెగ నరేష్, రాఘవీర్, మాతంగి శంకర్, రామిల్ల శారద, జనగామ మల్లేష్, మధునయ్యతో పాటు పలువురు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగుల సొంతింటి కలను నెరవేర్చేలా టిజిఇ హైట్స్ గేటెడ్ కమ్యూనిటీ...

- జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్





ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని పోలేపల్లిలో నిర్మిస్తున్న టిజిఇ హైట్స్ రెసిడెన్షియల్ గేటెడ్ టౌన్‌షిప్‌ను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా గృహ సముదాయంలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. హౌసింగ్ కార్పొరేషన్ ద్వారా టీజీ గెజిటెడ్ హౌసింగ్ సొసైటీకి కేటాయించిన గేటెడ్ కమ్యూనిటీలో కల్పిస్తున్న మౌళిక సదుపాయాలు, ఇతర వసతుల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణం పూర్తయిన మోడల్ ఫ్లాట్‌ను పరిశీలించి, అందులో ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ మాట్లాడుతూ పోలేపల్లి రెవెన్యూ పరిధిలో మున్నేరు నది ఒడ్డున వున్న ఈ గృహ సముదాయంలో మొత్తం 8 బ్లాకులు, ఒక్కో బ్లాక్‌లో 9 అంతస్తులు, ప్రతి అంతస్తులో 8 ఫ్లాట్ల చొప్పున మొత్తం 576 ఫ్లాట్లు వున్నట్లు తెలిపారు. ఈ గేటెడ్ కమ్యూనిటీలో అవసరమైన మౌళిక సదుపాయాలు, అభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో హౌజింగ్ పీడీ భూక్యా శ్రీనివాస్, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, టీజీవో హౌస్ బిల్డింగ్ సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు కొండపల్లి శేషు ప్రసాద్, డా. విజయ్ కుమార్ , ఖమ్మం జిల్లా టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాస రావు, ఉపాధ్యక్షులు యర్రా రమేష్, జాయింట్ సెక్రటరీ తాళ్లూరి శ్రీకాంత్, ఏలూరి కోణార్ ఖమ్మం జిల్లా టీజీఓ అధ్యక్ష కార్యదర్శులు కొంగర వెంకటేశ్వర రావు, మోదుగ వేలాద్రి, సూరంపల్లి రాంబాబు, ఖమ్మం రూరల్ మండల తహసీల్దారు వినేందర్ రెడ్డి, అధికారులు, తదితరులు ఉన్నారు.

నెల రోజుల నిరీక్షణ... వ్యాపారులకు కన్నీటి వ్యథ!

- డ్రైనేజీ తవ్వి వదిలేశారు.. స్లాబ్ వేయడం మరిచారు!
- గుంతల మధ్య గిరాకీ లేక వెల వెలబోతున్న దుకాణాలు.. అప్పులు, అద్దెలు, కుటుంబ పోషణ భారంతో చిరు వ్యాపారుల సతమతం!
- అధికారుల నిర్లక్ష్యమా.. కాంట్రాక్టర్ అలసత్వమా? ప్రజల ప్రాణాలకు పొంచి ఉన్న ప్రమాదం!



కేసముద్రం, నవంబర్ 19, ప్రజావాణి.

ఒకవైపు రెక్కలు ముక్కలు చేసుకుని వ్యాపారం చేసుకుంటేనే కుటుంబం గడిచే పరిస్థితి.. మరోవైపు దుకాణం ముందు తవ్వి వదిలేసిన డ్రైనేజీ గుంతలు! ఉదయం దుకాణం తలుపులు తెరిచి, సాయంత్రం వరకు కస్టమర్ల కోసం ఎదురుచూస్తున్నా గిరాకీ లేక ఖాళీగా కూర్చోవాల్సిన దుస్థితి! ఇది ఏ ఒక్క వ్యాపారి సమస్యో కాదు.. కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని పలువురు చిరు వ్యాపారులు ఎదుర్కొంటున్న కన్నీటి గాథ.డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభించి నెల రోజులు గడుస్తున్నా, ఇప్పటికీ స్లాబ్‌లు వేయకపోవడంతో స్థానిక వ్యాపారుల బతుకులు రోడ్డున పడ్డాయి. అభివృద్ధి పనులు ప్రజలకు సౌకర్యాలు కల్పించాలి కానీ, అవే పనులు నెలల తరబడి అసౌకర్యాలకు కారణమైతే సామాన్యుల పరిస్థితి ఏమిటన్న ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి.

దుకాణాలు తెరిచినా.. గిరాకీ లేకపోయినా!

దుకాణాల ముందు పెద్ద పెద్ద గుంతలు ఉండటంతో వినియోగదారులు లోపలికి రావడానికి జంకుతున్నారు. అత్యవసరంగా సరుకులు కొనుగోలు చేయడానికి వచ్చిన వారు సైతం గుంతలు దాటలేక వెనుదిరుగుతున్నారు. దీంతో రోజువారీ అమ్మకాలు గణనీయంగా పడిపోయాయని వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఉదయం నుంచి సాయంత్రం వరకు దుకాణాల్లో కూర్చున్నా కనీసం పెట్టుబడి కూడా తిరిగి రావడం లేదని వాపోతున్నారు. దుకాణాల అద్దెలు, విద్యుత్ బిల్లులు, కుటుంబ ఖర్చులు ఎలా భరించాలో తెలియక సతమతమవుతున్నారు. రోజువారీ సంపాదనపైనే ఆధారపడి జీవించే చిన్న వ్యాపారుల పరిస్థితి మరింత దయనీయంగా మారింది. వ్యాపారం చేసుకునేందుకు దుకాణాలు తెరిచినా.. గుంతల కారణంగా కొనుగోలుదారులే రాకపోవడంతో వారి జీవనోపాధి ప్రశ్నార్థకంగా మారింది.

డ్రైనేజీ గుంతలు.. ప్రజలకు ప్రమాద ఘంటికలు!

వ్యాపారుల ఆర్థిక ఇబ్బందులే కాకుండా, స్థానిక ప్రజలకు కూడా ఈ తవ్వకాలు తీవ్ర సమస్యగా మారాయి. తెరిచి ఉన్న డ్రైనేజీ నుంచి వెలువడుతున్న దుర్వాసనతో పరిసర ప్రాంతాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దోమల బెడద పెరిగి అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని ఆందోళన చెందుతున్నారు. రాత్రి వేళల్లో రాకపోకలు సాగించే వారు, వృద్ధులు, చిన్నారులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని భయపడుతున్నారు. వర్షం కురిస్తే గుంతలు నీటితో నిండిపోయి కనిపించకుండా మారి ప్రమాదకరంగా మారే పరిస్థితి ఉందని స్థానికులు చెబుతున్నారు.

చెప్పినా స్పందనేదీ.. ఇంకెన్నాళ్లు ఈ నిరీక్షణ?

ఈ సమస్యపై పలుమార్లు మున్సిపల్ అధికారులకు, సంబంధిత కాంట్రాక్టర్‌కు తెలియజేసినా స్పష్టమైన పరిష్కారం లభించడం లేదని వ్యాపారులు ఆరోపిస్తున్నారు.త్వరలో పనులు పూర్తి చేస్తామన్న హామీలు తప్ప క్షేత్రస్థాయిలో మాత్రం ఎలాంటి పురోగతి కనిపించడం లేదని వాపోతున్నారు.అభివృద్ధి పనులు చేపట్టడం ఎంత ముఖ్యమో, వాటిని నిర్ణీత సమయంలో పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడటం కూడా అంతే ముఖ్యమని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.పనులు ప్రారంభించిన తర్వాత మధ్యలో వదిలేయడం వల్ల ప్రజలు, వ్యాపారులు మూల్యం చెల్లించుకోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలి!

నెల రోజులుగా కొనసాగుతున్న ఈ సమస్యపై మున్సిపల్ ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని వ్యాపారులు, స్థానికులు కోరుతున్నారు. వెంటనే డ్రైనేజీపై స్లాబ్‌లు ఏర్పాటు చేసి, మిగిలిన పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రజలకు, వ్యాపారులకు ఇబ్బందులు కలగకుండా తాత్కాలిక భద్రతా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాల్సిన అభివృద్ధి పనులే వారి జీవనోపాధికి అడ్డంకిగా మారకూడదని, అధికారుల చొరవతో సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించకపోతే ఆందోళన చేపడతామని వ్యాపారులు హెచ్చరిస్తున్నారు.

వికారాబాద్‌లో కొత్త బోరుబావుల తవ్వకాలకు మీసేవ అనుమతి తప్పనిసరి



ప్రజా వాణి, వికారాబాద్ జిల్లా.నవంబర్ 19:వికారాబాద్ జిల్లాలో భూగర్భ జలాలు 13.54 మీటర్ల లోతుకు పడిపోవడంతో జిల్లా కలెక్టర్ కీలక ఆదేశాలు జారీ చేశారు. కొత్త బోర్లు తవ్వాలంటే మీసేవ ద్వారా ముందస్తు అనుమతి తప్పనిసరి చేశారు. అనుమతులు లేకుండా బోర్లు తవ్వితే సీజ్ చేయడంతో పాటు జరిమానాలు, క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. పరిశ్రమలు జీరో లిక్విడ్ డిశ్చార్జ్ పాటించాలని సూచించారు. యాసంగిలో వరికి బదులుగా ఆరుతడి పంటలు సాగు చేసి నీటిని పొదుపు చేయాలని రైతులు, ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

కిడ్నాప్ కేసును 12 గంటలో చేధించిన అమీన్ పూర్ పోలీసులు

- ఐదు ప్రత్యేక బృందాలతో గాలింపు
- చిన్నారి అక్షిత సురక్షితంగా రక్షణ
- మెదక్ జిల్లాలో నిందితురాలిని అరెస్ట్ చేసిన పోలీసులు
- పోలీసుల సమన్వయంతో ఆపరేషన్ విజయవంతం



అమీన్పూర్, నవంబర్ 19 (ప్రజావాణి): అమీన్పూర్‌లో రెండున్నరేళ్ల చిన్నారి కిడ్నాప్ కేసును పోలీసులు 12 గంటల్లోనే ఛేదించారు. చిన్నారిని అపహరించిన మహిళను మెదక్ జిల్లా నర్సిఖేడ్ గ్రామంలో అరెస్ట్ చేసి, చిన్నారి అక్షితను సురక్షితంగా రక్షించారు. ఐదు ప్రత్యేక బృందాలతో విస్తృతంగా గాలింపు చేపట్టి పోలీసులు ఈ ఆపరేషన్‌ను విజయవంతంగా పూర్తి చేశారు.పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం.. అమీన్పూర్‌లో నివాసం ఉంటున్న ఎరుకల సరిత ఈ నెల 18న సమీపంలోని టిఫిన్ సెంటర్‌కు పనికి వెళ్లింది. ఈ క్రమంలో మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో ఇంటి వద్ద ఉన్న ఆమె రెండున్నరేళ్ల చిన్న కుమార్తె అక్షిత కనిపించకుండా పోయింది. దీంతో ఆందోళనకు గురైన సరిత పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేసింది. వెంటనే స్పందించిన అమీన్పూర్ పోలీసులు కిడ్నాప్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.కేసును సవాల్‌గా తీసుకున్న పోలీసులు అమీన్పూర్, చందానగర్, పటాన్‌చెరు పోలీస్ స్టేషన్ల సిబ్బందితో పాటు ఎస్ఓటీ బృందాలను రంగంలోకి దించారు. మొత్తం 25 మంది పోలీసులతో ఐదు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చేపట్టారు. అందుబాటులో ఉన్న ఆధారాలు, సీసీ కెమెరాల దృశ్యాలను పరిశీలించగా ఓ మహిళ చిన్నారిని తీసుకెళ్లినట్లు గుర్తించారు. దర్యాప్తులో నిందితురాలు మెదక్ జిల్లాకు చెందిన మహిళగా గుర్తించారు.మెదక్ టౌన్ పోలీసుల సహకారంతో నర్సిఖేడ్ గ్రామంలో గాలింపు చేపట్టి గంగామణి (44) అనే మహిళను అదుపులోకి తీసుకున్నారు. ఆమె వద్ద ఉన్న చిన్నారి అక్షితను సురక్షితంగా రక్షించి అమీన్పూర్ పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చారు. కేవలం 12 గంటల్లోనే కేసును ఛేదించి చిన్నారిని క్షేమంగా తల్లికి అప్పగించడంలో కీలక పాత్ర పోషించిన పోలీసు సిబ్బందిని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అభినందించారు.

కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలిసిన ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్

- బాసర--మాహూర్ జాతీయ రహదారి అనుసంధానంతో పాటు ముధోల్ నియోజకవర్గ రహదారుల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని వినతి





నిర్మల్ జిల్లా ప్రజావాణి బ్యూరో నవంబర్ 19:-ముధోల్ నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించడంతో పాటు, బాసర నుంచి మహూర్ వరకు జాతీయ రహదారి అనుసంధానానికి అవసరమైన చర్యలు చేపట్టాలని కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ కోరారు. గురువారం హైదరాబాద్‌లోని హైటెక్ సిటీలో నిర్వహించిన ఇండియన్ రోడ్స్ 85వ వార్షికోత్సవ సదస్సుకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ఆయనను కలిసి ముధోల్ నియోజకవర్గంలోని రహదారుల సమస్యలను వివరించి, పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. బాసర ట్రిపుల్ ఐటీ నుంచి బిద్రెల్లి వరకు, దేగాం నుంచి భైంసా వరకు నాలుగు వరుసల రహదారి నిర్మాణ పనులు చేపట్టాలని కోరారు. భైంసా సమీపంలోని సాత్‌పూల్ వంతెన ఇరుకుగా ఉండటంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని వివరించారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని వంతెనను విస్తరించి పొడిగించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

అదేవిధంగా టెండర్ ప్రక్రియ పూర్తయిన బెల్తరోడా నుంచి నిర్మల్ వరకు జాతీయ రహదారి నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని కోరారు. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో రహదారుల దుస్థితి, ప్రజలు ఎదుర్కొంటున్న రవాణా సమస్యలను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ముధోల్ నియోజకవర్గంతో పాటు పరిసర ప్రాంతాల అభివృద్ధికి జాతీయ రహదారుల అనుసంధానం ఎంతో కీలకమని, ఈ ప్రతిపాదనలకు కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించి అవసరమైన నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ కోరారు.

వివాహితను మోసగించిన కేసులో జల్లాపల్లి ఫారం సర్పంచ్ రిమాండ్

బోధన్/ప్రజావాణి ప్రతినిధి: –వివాహం చేసుకుంటానని నమ్మించి ఒక వివాహిత మహిళను శారీరకంగా వాడుకుని, ఆపై మోసం చేసిన కేసులో నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజకవర్గం పోతంగల్ మండలం జల్లాపల్లి ఫారం గ్రామ సర్పంచ్ షేక్ దస్తగిరిని పోలీసులు రిమాండ్‌కు తరలించారు. వివరాల్లోకి వెళితే. బాధిత వివాహిత మహిళ ఇచ్చిన ఫిర్యా దు మేరకు పోలీసులు గతంలో సర్పంచ్ షేక్ దస్తగిరిపై కేసు నమోదు చేశారు. అప్పటి నుంచి ముందస్తు బెయిల్‌పై బయట ఉన్న నిందితుడిపై పోలీసులు ప్రాథమిక విచారణ పూర్తి చేశారు. అనంతరం కోర్టు ఆదేశాల మేరకు బుధవారం నాడు ఆయనను అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించినట్లు ఎస్‌హెచ్‌ఓ వెంకట్ నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.

అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం

- వితంతు మహిళలకు పెన్షన్ల పంపిణీ.. లబ్ధిదారుల్లో హర్షం



మాధవగూడెం, నవంబర్ 19 (ప్రజావాణి): మాధవగూడెం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన నూతన వితంతు పెన్షన్లను గురువారం లబ్ధిదారులకు అందజేశారు. గ్రామంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దాసరాజు వీరబాబు ముఖ్య అతిథిగా పాల్గొని వితంతు పెన్షన్ మంజూరు పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ దాసరాజు వీరబాబు మాట్లాడుతూ ప్రభుత్వం అర్హులైన పేదలకు అండగా నిలిచేందుకు వివిధ సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. ముఖ్యంగా భర్తను కోల్పోయి కుటుంబ పోషణ భారాన్ని మోస్తున్న వితంతు మహిళలకు పెన్షన్లు ఆర్థికంగా కొంత భరోసా కల్పిస్తాయని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించేందుకు గ్రామ పాలకవర్గం కృషి చేస్తుందని తెలిపారు. పెన్షన్లు మంజూరు కావడంతో లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. తమకు ఆర్థికంగా తోడ్పాటు అందిస్తున్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అంకతి వెంకటరమణ, వార్డు సభ్యురాలు వెంపటి హరిత, గ్రామ పాలకవర్గ సభ్యులు, గ్రామ కార్యదర్శి కాసాని రవి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధురాలి ఆచూకీ తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వండి

- తంగళ్లపల్లి వాసిగా చెబుతున్న వృద్ధురాలు నుస్తులాపూర్‌లో సంచారం



తంగళ్ళపల్లి ప్రజావాణి నవంబర్ 19 కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ గ్రామంలో ఓ వృద్ధురాలు సంచరిస్తున్నట్లు ఎస్సై అశోక్ తెలిపారు. ఫొటోలో కనిపిస్తున్న వృద్ధురాలి పేరు జింక సువర్ణ అని, తంగళ్లపల్లి గ్రామానికి చెందినట్లు ఆమె చెబుతున్నారని పేర్కొన్నారు.

ఈ వృద్ధురాలిని ఎవరైనా గుర్తించినా, ఆమె కుటుంబ సభ్యులకు సంబంధించిన సమాచారం తెలిసినా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని ఎస్సై అశోక్ కోరారు. వృద్ధురాలిని సురక్షితంగా కుటుంబ సభ్యుల వద్దకు చేర్చేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

కరువు కోరల్లో రైతులు.. తక్షణమే ఆదుకోవాలి

- పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.25 వేల పరిహారం ఇవ్వాలి
- అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు గుండేటి మల్లేశం డిమాండ్



ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, నవంబర్ 19 ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడి పంటలు ఎండిపోతూ రైతులు తీవ్రంగా నష్టపోతున్న నేపథ్యంలో ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన స్పందించి రైతులను ఆదుకోవాలని అఖిల భారత రైతు కూలీ సంఘం (ూ×ఖమీ) పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు గుండేటి మల్లేశం డిమాండ్ చేశారు. జిల్లాను తక్షణమే కరువు జిల్లాగా ప్రకటించి, సమగ్ర కరువు సహాయక కార్యాచరణ ప్రణాళికను అమలు చేయాలని కోరారు.గురువారం పాలకుర్తి మండలం కన్నాల గ్రామంలో ఆయన పర్యటించి రైతుల పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ.. ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొని భూగర్భ జలాలు అడుగంటిపోయాయని తెలిపారు. రైతులు సాగు చేసిన వివిధ రకాల పంటలు కాపు, పొట్ట దశల్లోనే ఎండిపోతుండటంతో దిగుబడులు గణనీయంగా తగ్గిపోయి రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

రాబోయే రోజుల్లో తాగునీరు, సాగునీరు, పశుగ్రాసం, విద్యుత్ కొరతలు తలెత్తకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పంట నష్టాన్ని అంచనా వేయాలని, పంటలు సాగు చేయని రైతులకు, పంటలు వేసి నష్టపోయిన రైతులకు తగిన పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. పనులు లేక ఇబ్బందులు పడుతున్న వ్యవసాయ కూలీలను ఆదుకునేందుకు ప్రత్యేక ఉపాధి ప్యాకేజీ ప్రకటించాలని కోరారు.ప్రభుత్వం ముందున్న ప్రధాన డిమాండ్లు: పెద్దపల్లి జిల్లాను తక్షణమే కరువు జిల్లాగా ప్రకటించాలి.సమగ్ర కరువు సహాయక కార్యాచరణ ప్రణాళికను ప్రకటించి అమలు చేయాలి.పంటలు సాగు చేయని రైతులకు ఎకరాకు రూ. 10 వేల చొప్పున పరిహారం అందించాలి.పంటలు సాగు చేసి నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.25 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలి.

రైతుల పంట రుణాలను తక్షణమే మాఫీ చేయాలి.

పనులు లేక ఇబ్బందులు పడుతున్న వ్యవసాయ కూలీలకు ప్రత్యేక ఉపాధి ప్యాకేజీ ప్రకటించాలి.

రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన నెలకు రూ. 1,000 ఆర్థిక సాయాన్ని గత బకాయిలతో సహా వెంటనే చెల్లించాలి.

విద్యుత్ కోతలను ఎత్తివేసి వ్యవసాయ రంగానికి నిరంతరాయంగా ఉచిత విద్యుత్ సరఫరా చేయాలి.

ఎల్‌నినో ప్రభావంతో అనారోగ్యానికి గురైన ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించాలి.విద్యుత్ ఛార్జీల పెంపు భారాన్ని బేషరతుగా ఉపసంహరించుకోవాలి.

రైతులు, వ్యవసాయ కూలీల సమస్యల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వహించకుండా తక్షణమే స్పందించాలని గుండేటి మల్లేశం డిమాండ్ చేశారు. కరువు పరిస్థితుల వల్ల గ్రామీణ ఆర్థిక వ్యవస్థ దెబ్బతినకుండా రైతులకు, కూలీలకు అండగా నిలవాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఈ పర్యటనలో గుండేటి శంకరయ్య, పెసరి మల్లేష్, గొల్ల రాజు, కొమురయ్య, రాజేశం తదితరులు పాల్గొన్నారు.

దయనీయ స్థితిలో వైద్య వ్యవస్థ...

- పీహెచ్సీలకు నెలకొకసారి వ్యాక్సిన్ వెహికల్..?
- యాదాద్రి జిల్లా డిఎంహెచ్ఓ నిర్లక్ష్య ధోరణి..?
- ఆరోగ్య కేంద్రాలకు పంపాల్సిన మందులపై సిబ్బంది నిర్లక్ష్యం.
- ఆరోగ్య కేంద్రాలకు 1000 మందులు ఆర్డర్ పెడితే 200 మందుల పంపిణీ మాత్రమే.
- పట్టించుకోని డిఎంహెచ్ఓపై ఆరోగ్య కేంద్రాల సిబ్బంది ఫైర్..?
- యాదాద్రి భువనగిరి జిల్లాలో 22 ఆరోగ్య కేంద్రాలు.



యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి నవంబర్ 19

యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా ఉన్న 17 మండలాలకు కలుపుకొని మొత్తం 22 ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయి. అయితే ఆయా మండలాల ఆరోగ్య కేంద్రాలకు పంపవలసిన వ్యాక్సిన్ (ఇంజక్షన్స్) వాహనం నెలకు ఒకసారి పంపడం. ఏ మండలానికి వ్యాక్సిన్ మందులు అవసరముంటే ఆ ఆరోగ్య కేంద్రాల ఫార్మసిస్టులే వారి సొంత ఖర్చులు భరిస్తూ జిల్లా కేంద్రానికి వచ్చి తీసుకెళ్తున్న వైనం..మరి కొన్ని మండలాలలో మహిళా ఫార్మసిస్టులు చాలా ఇబ్బందులు పడుతున్న పట్టించుకోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మనోహర్.

ఆరోగ్య కేంద్రాల రోగులకు పంపవలసిన మందులు వాహనం కూడా రావడం లేదు వారికి నచ్చినప్పుడే తీసుకువస్తున్నారు అవసరానికి మాత్రం పంపడం..అది కూడా అరకొర మందులతో ఆరోగ్య కేంద్రానికి సరిపడా ఇవ్వడం లేదంటూ ఆరోగ్య కేంద్రాల ఫార్మసిస్టులు ఫైర్. ఆరోగ్య కేంద్రాల నుండి 1000 మందులు ఆర్డర్ పెడితే అందులో 200 కూడా సరిగా పంపడం లేదంటూ ఫార్మసిస్టుల ఆవేదన. జిల్లా కేంద్రంలో ఉండవలసిన ఇంచార్జ్ ఫార్మసిస్టులు అందు బాటులో ఉండరు. ఫోన్ చేస్తే సమాధానం చెప్పరు. మందులు వ్యాక్సిన్లు లేవంటూ నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడం. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మనోహర్ తో సానిహితంగా ఉంటూ వారి ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారంటూ పలు మండలాల ఆరోగ్య కేంద్రాల ఫార్మసిస్టులు.. ముఖ్యంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి నిర్లక్ష్యంగానే మాకు మందలు పంపడం లేదంటూ ఫార్మసిస్టుల ఆరోపిస్తున్నారు. అలాగే జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి లో పెరిగిపోతున్న ఆరోగ్య శ్రీ బకాయిలు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న ప్రభుత్వ డాక్టర్లు..ఇదే జిల్లా కేంద్రంలో ప్రైవేటు క్లినిక్లు పెట్టుకునేందుకు అను మతులు ఇచ్చినట్లు సమాచారం. అను మతులు ప్రైవేటు క్లినిక్ల నుండి రావాల్సిన నెల వారి ముడుపులతో మూడు పువ్వులు ఆరు కాయలు రెండు చేతుల సంపాదించుకుంటున్నాడు. జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి షోకాజ్ నోటీసులు జారీ చేసినప్పటికీ.. డిఎంహెచ్ ఓ తీరు మారడం లేదు..? జిల్లా ఆస్పత్రిలో అరకురా సౌకర్యాలతో ఇబ్బంది పడుతున్న రోగులు. మరుగుదొడ్లు కూడా సరిగా శుభ్రం చేయడం లేదంటూ రోగుల బంధు వులు ఆరోపిస్తున్నారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఉన్న మార్చురీ పక్కన గుర్తు తెలియని చనిపోయిన వ్యక్తిని దహనం చేయడం వెనుక.. ఆయనకు తెలువకుండా ఆసుపత్రిలో ఇలాంటివి ఎలా జరుగుతాయంటూ.. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిపై జిల్లా ప్రజా ప్రతినిధులు స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. డీఎంహెచ్ఓ నిర్లక్ష్య ధోరణి ఇలాగే కొన సాగితే జిల్లాలో ఉన్న 22 ఆరోగ్య కేంద్రాలకు వచ్చే రోగుల పరిస్థితి దయనీయ స్థితి ఏమిటంటూ ప్రశ్నిస్తున్నారు. జిల్లా కలెక్టర్ అనురాగ జయంతి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి నిర్లక్ష్య ధోరణి పై విచారణ చేపట్టి డిఎంహెచ్ఓ ను సస్పెండ్ చేయాలంటున్నారు.

యాదాద్రిలో ఈదురు గాలులతో పడిపోయిన వైట్ పెండల్ టెంట్...

- గాయపడిన ముగ్గురు భక్తులు.
- భక్తులకు తక్షణ వైద్య సహాయం,చికిత్స అనంతరం డిశ్చార్జ్.





యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి నవంబర్ 19కార్తీక మాసోత్సవాల్లో భాగంగా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామివారి దేవస్థానంలో కోటి పుష్పార్చన కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వ హించేందుకు చేపట్టిన ఏర్పాట్లలో భాగంగా , ఆలయ మాడవీధుల ప్రాంగణంలో తాత్కాలిక వైట్ పెండల్ టెంట్ ఏర్పాటు పనులు కొన సాగుతున్నాయి. ఈ పనుల నిర్వహణలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేదా ఇబ్బంది కలగకుండా దేవస్థానం ముందస్తు జాగ్రత్తలు తీసుకుంది. పనులు జరుగుతున్న ప్రాంతానికి భక్తులు ప్రవేశించకుండా బారికేడ్లు ఏర్పాటు చేయడంతో పాటు , తగిన భద్రతా చర్యల మధ్య ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ పనులు చేవట్టడం జరిగింది. అయితే, అనూహ్యంగా ఒక్క సారిగా వీచిన బలమైన ఈదురుగాలుల ప్రభావం తో ఏర్పాటు చేస్తున్న తాత్కాలిక టెంట్‌లోని ఒక భాగం పక్కకు ఒరిగింది. ఈ అనూహ్య పరిణామం లో ఆ సమయంలో సమీపంలో ఉన్న ముగ్గురు భక్తులకు స్వల్ప గాయా లయ్యాయి. ఘటన జరిగిన వెంటనే అప్ర మత్తమైన దేవస్థానం సిబ్బంది ఎలాంటి జాప్యం లేకుండా క్షతగాత్రులకు ప్రథమ చికిత్స అందించి , తదుపరి వైద్య సేవల నిమిత్తం స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించారు. దేవస్థాన అధికారులు అక్కడే ఉండి వైద్యులతో సమన్వయం చేసు కుంటూ, బాధితులకు అవసరమైన వైద్య చికిత్స అందేలా తక్షణ చర్యలు తీసుకున్నారు. ఈ అనూహ్య ఘటనను దేవస్థానం యంత్రాంగం అత్యంత అప్రమత్తతతో పరిగణించి , భక్తుల భద్రతకు మరింత ప్రాధాన్యతనిస్తూ తక్షణమే ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా మాడవీధుల ప్రాంగణంలో ప్రతి పాదించిన టెంట్ ఏర్పాట్ల ను పునఃసమీక్షించి , వాతావరణ పరిస్థితులు మరియు బలమైన ఈదురుగాలుల ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని కోటి పుష్పార్చన కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను స్టేజీ ప్రాంతానికే పరిమితం చేయాలని నిర్ణయించింది. తద్వారా అనవసరమైన ప్రమాదాలకు ఆస్కారం లేకుండా , కార్యక్రమాన్ని సురక్షిత వాతావరణంలో నిర్వహించేందుకు అవసర మైన మార్పులు చే పట్టింది. భక్తుల భద్రతే దేవస్థానానికి అత్యంత ప్రాధాన్యత ఈ ఘటనలో చోటుచేసుకున్న పరిణామం అనూహ్యంగా వీచిన బలమైన ఈదురు గాలుల ప్రభావంతో సంభవించినదని , ఘటన అనంతరం దేవస్థానం యంత్రాంగం తక్షణమే స్పందించి బాధితులకు వైద్య సహాయం అందించడంతో పాటు, భద్రతాపరమైన ప్రత్యా మ్నాయ ఏర్పాట్లు చే పట్టిందని దేవస్థానం అధికారులు స్పష్టం చేశారు. భక్తుల భద్రత , సౌకర్యాల విషయంలో ఎలాంటి రాజీకి తావు లేకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసు కుంటున్నట్లు తెలిపారు.

గాయపడిన ముగ్గురు భక్తులు వ చికిత్స అనంతరం ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు.

కార్తీక మాసోత్సవాలు , కోటి పుష్పార్చన వంటి పవిత్ర కార్యక్రమాలను భక్తుల భాగస్వామ్యంతో విజయవంతంగా నిర్వ హించడమే లక్ష్యంగా , ప్రస్తుత వాతావరణ పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ ఏర్పాట్లను కొనసాగిస్తున్నట్లు అధి కారులు వెల్లడించారు.

కావున , ఈ ఘటనపై భక్తులు ఎలాంటి ఆందోళనకు లేదా అపోహలకు గురి కావాల్సిన అవసరం లేదని , దేవస్థానం చే పట్టిన తక్షణ చర్యలు మరియు ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై విశ్వాసం ఉంచాలని కోరారు. భక్తులు యథావిధిగా యాదగిరిగుట్టకు విచ్చేసి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకుని స్వామివారి కృపా కటాక్షాలకు పాత్రులు కావాలని దేవస్థానం విజ్ఞప్తి చేసింది.

జాతీయ నాయకులకు కార్మికుల సమస్యలు వివరిస్తున్న గాజుల ముకేశ్ గౌడ్ దేశ రాజధాని ఢిల్లీ సాక్షిగా ఆటో కార్మికుల హక్కుల కోసం గర్జించిన గాజుల ముకేశ్ గౌడ్

- ప్రతి రాష్ట్రంలో సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలనీ డిమాండ్
- ఆటో డ్రైవర్ల సంక్షేమానికి ప్రత్యేక బోర్డులు ఏర్పాటు చేయాలి -- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి





మంచిర్యాల, ప్రజావాణి రిపోర్టర్,నవంబర్ 19:న్యూఢిల్లీ: రాష్ట్ర హితం -- పరిశ్రమ హితం -- కార్మిక హితం అనే నినాదంతో భారతీయ ప్రైవేట్ ట్రాన్స్‌పోర్ట్ మజ్దూర్ మహాసంఘ్ (BPTMM), భారతీయ మజ్దూర్ సంఘ్ (BMS) అనుబంధ విభాగం ఆధ్వర్యంలో న్యూఢిల్లీలోని చారిత్రాత్మక రామ్‌లీలా మైదాన్‌లో నిర్వహించిన 'ఢిల్లీ చలో' కార్యక్రమం ఘనంగా జరిగింది.

దేశవ్యాప్తంగా ఆటో కార్మికులు, డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం, వారి హక్కుల పరిరక్షణ, సామాజిక భద్రత, ఆర్థిక భరోసా కల్పించాలనే ప్రధాన లక్ష్యంతో నిర్వహించిన ఈ సభకు అతిథిగా గాజుల ముకేశ్ గౌడ్, రాష్ట్ర జేఏసీ ఆటో చైర్మన్ హాజరై ఆటో కార్మికుల సమస్యలపై తన గళాన్ని వినిపించారులి.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా లక్షలాది కుటుంబాలు ఆటో డ్రైవర్ల వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారని , ఎండనకా వాననకా రాత్రింబవళ్లు ప్రజలకు రవాణా సేవలు అందిస్తూ దేశ ఆర్థిక వ్యవస్థలో ఆటో కార్మికులు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. అయితే వారి కష్టానికి తగిన గుర్తింపు, భద్రత, సంక్షేమ పథకాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

ఆటో కార్మికుల ప్రధాన డిమాండ్లు:

ఆటో డ్రైవర్లకు ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి:

ప్రతి రాష్ట్రంలో ఆటో డ్రైవర్లు, రవాణా కార్మికుల కోసం ప్రత్యేక సంక్షేమ బోర్డులను ఏర్పాటు చేయాలి. ప్రమాద బీమా, ఆరోగ్య బీమా, పిల్లల విద్యకు ఆర్థిక సహాయం, వృద్ధాప్య పింఛన్లు, ప్రమాదాల్లో మరణించిన కార్మికుల కుటుంబాలకు పరిహారం వంటి సంక్షేమ పథకాలను అమలు చేయాలి.

త్రీ వీలర్ ఆటో లైసెన్సుల సమస్యను పరిష్కరించాలి:

ఆటో డ్రైవర్ల ఉపాధికి ఆటంకం కలగకుండా త్రీ వీలర్ ఆటో లైసెన్సుల పునరుద్ధరణపై ఉన్న సమస్యలను పరిష్కరించి, అర్హులైన డ్రైవర్లకు వెంటనే లైసెన్సులు జారీ చేసేలా కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

రాపిడో, ఇతర అగ్రిగేటర్ వాహనాలపై నియంత్రణ ఉండాలి:

రవాణా నిబంధనలకు అనుగుణంగా, అవసరమైన అనుమతులు మరియు వాణిజ్య టాక్సీ రిజిస్ట్రేషన్ నంబర్ ప్లేట్ ఉన్న వాహనాలకే సంబంధిత సేవలు నిర్వహించే అవకాశం కల్పించాలి. నిబంధనలకు విరుద్ధంగా టాక్సీ ప్లేట్ లేకుండా వాణిజ్య రవాణా నిర్వహించే వాహనాలపై అధికారులు తగిన చర్యలు తీసుకోవాలి. దీనివల్ల చట్టబద్ధంగా జీవనోపాధి పొందుతున్న ఆటో డ్రైవర్లకు అన్యాయం జరగకుండా చూడాలి.

ఆటో డ్రైవర్లకు సామాజిక భద్రత కల్పించాలి:

ఆటో డ్రైవర్లకు ప్రభుత్వ పథకాల ద్వారా ఆరోగ్య భద్రత, ప్రమాద బీమా, కుటుంబ భద్రత, పెన్షన్ సదుపాయాలు కల్పించాలి. వారి పిల్లలకు విద్యా సహాయం అందించాలి.

ఆటో కార్మికుల ఉపాధి హక్కులను కాపాడాలి

కొత్త రవాణా విధానాలు, డిజిటల్ ట్రాన్స్‌పోర్ట్ సేవల కారణంగా సంప్రదాయ ఆటో డ్రైవర్ల జీవనోపాధి దెబ్బతినకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక విధానాలను రూపొందించాలి. ఆటో కార్మికుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని నిర్ణయాలు తీసుకోవాలి.

తెలంగాణ లో ఆత్మహత్య చేసుకొని మరణించిన కుటుంబాలకు ఎక్స్‌రేషియా ఇచ్చి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు

ఆటో డ్రైవర్లు కేవలం వాహనాలు నడిపే వ్యక్తులు మాత్రమే కాదని, లక్షలాది కుటుంబాలకు జీవనాధారమని పేర్కొన్నారు. వారి చెమటకు తగిన గౌరవం, వారి కుటుంబాలకు భద్రత కల్పించడం ప్రభుత్వాల బాధ్యత అని స్పష్టం చేశారు.

దేశ రాజధాని న్యూఢిల్లీలోని రామ్‌లీలా మైదాన్ వేదికగా ఆటో కార్మికుల సమస్యలను జాతీయ స్థాయిలో కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం ఎంతో ముఖ్యమని తెలిపారు.

ఆటో కార్మికుల సమస్యలను ఇకనైనా నిర్లక్ష్యం చేయకుండా, వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని, ప్రతి రాష్ట్రంలో ఆటో డ్రైవర్ల సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఈ సభ ద్వారా విజ్ఞప్తి చేశారు.అలాగే

అల్లూరి రవి శంకర్ గారి సారథ్యంలో చలో ఢిల్లీ ధర్నా కారిక్రమం విజయవంతం చేశారని తెలుపుతూ ఆటో మరియి రవాణా కార్మికుల ఐక్యతే మన బలం.. వారి హక్కుల సాధనే మన లక్ష్యం.. ప్రతి ఆటో డ్రైవర్ కుటుంబానికి సంక్షేమం, భద్రత, గౌరవం కల్పించే వరకు మా పోరాటం కొనసాగుతుందని తెలియజేశారు,

ఇందిరమ్మ బీమా ను సద్వినియోగం చేసుకోవాలి

- తహసిల్దార్ శ్రీనివాసులు



ప్రజావాణి,ఇనుగుర్తి: ఇందిరమ్మ కుటుంబ బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ సుంకరి శ్రీనివాసులు మండల ప్రజలకు సూచించారు. మండల కేంద్రం ఇనుగుర్తి రైతు వేదికలో తహసిల్దార్ శ్రీనివాసులు ఎంపీడీవో తోట హరీష్ తో కలిసి ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం పై మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులకు,పంచాయతీ కార్యదర్శులకు, జిపిఓలకు డ్యూటీలో పాల్గొనే అంగన్వాడీ టీచర్లకు శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పథకంపై పలు సూచనలను వివరించారు. తెల్ల కార్డు ఉండి 18 సం.లు నిండిఉండి 59 సం.ల లోపు వారు ఈ పథకానికి అర్హులన్నారు. బీమా డబ్బులను ప్రభుత్వమే చెల్లిస్తుందని, బీమా అర్హత సాధించిన కుటుంబంలో మరణం సంభవిస్తే రూ.5 లక్షలు బీమా ద్వారా పొందవచ్చని తెలిపారు.

నేడు మూడు గ్రామాల్లో దరఖాస్తులు స్వీకరణ..ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకానికి మొదట నేడు(శుక్రవారం 20న) మండలంలోని చిన్ననాగారం,నెల్లికుదురు,కోమటిపల్లి గ్రామాలలో అధికారులు దరఖాస్తులు స్వీకరిస్తారని తహసిల్దార్ తెలిపారు. 21 నుంచి మండలంలోని అన్ని గ్రామాలలో ఇందిరమ్మ కుటుంబ జీవిత దరఖాస్తులను ప్రజల నుంచి అధికారులు తీసుకుంటారని చెప్పారు.

పలాస మండలము లోని లొద్దభద్ర పంచాయతీ లో 36 లక్షలు తో అబివృద్ధి చేసిన ఘనత ఎమ్మెల్యే గౌతు శిరీష

- ఎనిమిది ఏళ్లుగా పంచాయతీ ఎన్నికలకు నోచుకోని లొద్ద భద్ర ప్రజలు
- ఎమ్మెల్యే గౌతు శిరీష కృషి తో పంచాయతీ ఎన్నికలుకు నోటిఫికేషన్ వచ్చింది
- ఎమ్మెల్యే గౌతు శిరీష ప్రత్యేక చొరవతో సమస్యకు పరిష్కారం దొరికింది





పలాస ప్రజావాణి ప్రతినిధి పలాస నియోజకవర్గం పలాస మండలంలోకి లొద్దభద్ర పంచాయతీ గత ఎనిమిదేళ్లుగా ఎన్నికలు లేకుండా, మున్సిపాలిటీలో విలీనం కాకుండా పాలనాపరమైన అనిశ్చితిలో కొనసాగుతూ అభివృద్ధికి దూరమైంది. స్థానిక సంస్థల నిధులు అందక, తమ సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో తెలియక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.
ఈ సమస్యను స్థానిక ప్రజలు పలాస శాసనసభ్యులు శ్రీమతి గౌతు శిరీష దృష్టికి తీసుకురావడంతో, ఆమె ప్రత్యేక చొరవ తీసుకుని రాష్ట్రస్థాయి అధికారులు కృష్ణ తేజ గారితో పాటు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ గారితో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేశారు.ఎట్టకేలకు ఎనిమిదేళ్ల నిరీక్షణకు తెరపడుతూ మూడో విడత పంచాయతీ ఎన్నికల్లో లద్దభద్ర పంచాయతీకి ఎన్నికలు నిర్వహించేందుకు నోటిఫికేషన్ విడుదల కావడంతో గ్రామ ప్రజల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.
ఈ సమస్య పరిష్కారానికి కృషి చేసిన ఎమ్మెల్యే గౌతు శిరీష గారికి, సహకరించిన అధికారులకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే ఈ కార్యసాధనలో కృషి చేసిన దల్లి ప్రసాద్ గారు, దల్లి జయరామ్ గారిని పంచాయతీ పరిధిలోని గ్రామ ప్రజలు ప్రత్యేకంగా అభినందించారు.

పెద్దకడబూరు మండల పరిషత్ పగ్గాలు ప్రవీణ చేతికి

- వైస్ ఎంపీపీగా మోట్రు రామాంజనేయులు!

పెద్దకడబూరు: నవంబరు 20 ప్రజావాణి పెద్దకడబూరు మండల పరిషత్ నూతన అధ్యక్షురాలిగా గవిగొట్ట ప్రవీణ, ఉపాధ్యక్షుడిగా మోట్రు రామాంజనేయులు గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి మాధవీలత ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. అత్యధిక సభ్యుల మద్దతుతో ఎంపీపీగా ఎన్నికైన ప్రవీణ అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు.
ఎంపీడీవో ప్రభావతి, తహసీల్దార్ వలీభాషా, ఎన్నికల అధికారి మాధవీలత పర్యవేక్షణలో ప్రమాణ స్వీకార ప్రక్రియ నిబంధనల ప్రకారం ప్రశాంతంగా పూర్తయింది. ఈ సందర్భంగా నూతన ఎంపీపీ ప్రవీణకు అధికారులు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా నూతన ఎంపీపీ ప్రవీణ మాట్లాడుతూ.. మండలంలోని అన్ని గ్రామాల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకుల సహకారంతో గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రాధాన్యత ఇస్తానన్నారు. ప్రజల







ఆకాంక్షలకు అనుగుణంగా మండల అభివృద్ధికి బాధ్యతాయుతంగా పనిచేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి నరవ రమాకాంతరెడ్డి, నరవ శశిరేఖతో పాటు మండల పరిధిలోని ఎంపీటీసీ సభ్యులు, పలువురు ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. జడ్పీటీసీ మల్లికార్జున, సొసైటీ చైర్మన్, మీసేవ ఆంజనేయులు, ఎంపీటీసీ నాగేంద్ర, ఏసేపు, బాషా తదితర నాయకులు, టీడీపీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి నూతన ఎంపీపీ, వైస్ ఎంపీపీకి శుభాకాంక్షలు తెలిపారు. దీంతో మండల పరిషత్ కార్యాలయం వద్ద సందడి నెలకొంది.

జిల్లాలో మాతృ, శిశు మరణాలను నివారించాలి

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్
- జిల్లాలో మాతృ, శిశు మరణాలపై సమీక్ష, ఆడిట్ నిర్వహణ





మన ప్రజావాణి, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-జిల్లాలో గర్భిణీ స్త్రీలకు నాణ్యమైన వైద్య సేవలు అందించి మాతృ, శిశు మరణాలను నివారించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ తెలిపారు. జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని జిల్లా మాతా శిశు సంరక్షణ కేంద్రంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో గురువారం మాతృ, శిశు మరణాలపై సమగ్ర సమీక్ష, ఆడిట్ సమావేశం నిర్వహించారు. ఈ సంవత్సరంలో జిల్లాలో నమోదైన 2 మాతృ మరణాలు, 6 శిశు మరణాలకు సంబంధించిన పరిస్థితులు, కారణాలు, వైద్య సేవల అందుబాటు, తీసుకోవాల్సిన నివారణ చర్యలపై వైద్యాధికారులు, పారామెడికల్ సిబ్బంది, నర్సింగ్ అధికారులు, ఆశా కార్యకర్తలతో సమీక్షించారు. ఈ సమావేశానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సంచాలకులు డాక్టర్ అశోక్ కుమార్, ఆర్ఎంఓ డాక్టర్ కుమారస్వామి, ఉప జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుధాకర్ నాయక్, డాక్టర్ అరుణ శ్రీ లు హాజరై, స్త్రీ వైద్య నిపుణులు, చిన్నపిల్లల వైద్య నిపుణులు, నర్సింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా డిఎంహెచ్ఓ డాక్టర్ నరేందర్ రాథోడ్ మాట్లాడుతూ, ప్రతి ఆరోగ్య ఉపకేంద్ర పరిధిలో గర్భిణీలను వంద శాతం మొదటి 90 రోజుల్లోనే నమోదు చేయాలి, కనీసం 4 సార్లు పరీక్షలు చేయించాలని సూచించారు. అన్ని టీకాలు, రక్తహీనత నివారణకు ఐరన్, ఫోలిక్ యాసిడ్ మాత్రలు సమయానికి అందించాలన్నారు. అమ్మఒడి అంబులెన్స్ ద్వారా స్కానింగ్ కేంద్రాలకు తరలించి, స్కానింగ్ చేయించాలని తెలిపారు. అదేవిధంగా రక్తహీనత, ఆయాసం, తీవ్ర జ్వరం, అధిక రక్తస్రావం, మూర్ఛ, తలనొప్పి, వాంతులు, ఛాతీ నొప్పి, కాళ్ల వాపులు, ఉమ్మనీరు పోవడం, 12 గంటలకు పైగా నొప్పులు వంటి ప్రమాద సూచికలు కనిపిస్తే వెంటనే ఆసుపత్రికి తరలించాలని సూచించారు. గర్భిణీలు పౌష్టికాహారం,పండ్లు,పాలు,ఆకుకూరలు తీసుకోవాలని, అయోడిన్ ఉప్పు వాడాలన్నారు. కాన్పు ప్రణాళిక ముందే ఏర్పాటు చేసుకొని, ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవం చేయించుకోవాలి, 108,అమ్మఒడి వాహనాలను వినియోగించుకోవాలని సూచించారు. ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ లో భాగంగా ప్రతి నెల 9 న గర్భిణీలకు పరీక్షలు చేయాలన్నారు. ఆశా కార్యకర్తలు ప్రతి గర్భిణీకి ఇంటి వద్ద, తల్లుల సమావేశాల్లో ఈ జాగ్రత్తలను తెలియజేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ హిమబిందు, డాక్టర్ స్వరూప, డాక్టర్ నాగవేణి, డాక్టర్ కీర్తి, డాక్టర్ ప్రియదర్శిని, డాక్టర్ ప్రణీత, డాక్టర్ విక్రమ్, డాక్టర్ ప్రీతి, నర్సింగ్ అధికారులు, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, అల్లాడి శ్రీనివాస్, రషీద్, ఆర్ఎస్ పద్మ, శ్రీనివాస్, దూప్ సింగ్, వెంకటసాయి సదన్, డాక్టర్ స్పూర్జ, డాక్టర్ లహరి, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు



మన ప్రజావాణి మందమర్రి:-దేశ తొలి మహిళా ప్రధానమంత్రి, ధైర్యసాహసాలకు ప్రతీక, ఉక్కు మహిళ, భారతరత్న ఇందిరా గాంధీ జయంతి వేడుకలు గురువారం పట్టణంలో ఘనంగా సన్మానించి, నివాళులు అర్పించారు. గురువారం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మంద తిరుమల్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని సింగరేణి మనోవికాస్ పాఠశాలలో నిర్వహించిన జయంతి వేడుకల్లో ముందుగా ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి, విద్యార్థులకు పండ్లు, నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిసిసి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పిన్నింటి రఘునాథ్ రెడ్డి హాజరై, జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఈసందర్భంగా రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, ఇందిరమ్మ సేవలను స్మరించుకున్నారు. దేశ తొలి మహిళా ప్రధానమంత్రిగా ఇందిరా గాంధీ దేశానికి పలు రంగాలలో విశేష సేవలు అందించారని, ఆర్థిక, సామాజిక సంస్కరణలు అమలు చేశారని కొనియాడారు. 1969లో 14 ప్రధాన వాణిజ్య బ్యాంకులను, 1980లో మరో 6 బ్యాంకులను జాతీయికరణ చేశారని, హరిత విప్లవం, ఆహార భద్రతలో భాగంగా అధిక దిగుబడినిచ్చే వంగడాలు, నీటిపారుదల, వ్యవసాయ రుణాలతో దేశంలో ఆహార ధాన్యాల ఉత్పత్తిని పెంచి, స్వయం సమృద్ధి సాధించారని గుర్తు చేశారు. 1971లో 26వ రాజ్యాంగ సవరణలతో సంస్థానాధీశుల రాజభరణాలను రద్దు చేశారని, గరీబీ హఠావో నినాదంతో పేదల సంక్షేమానికి విశేష కృషి చేయడంతో పాటు సామాజిక న్యాయం, మహిళా సాధికారతకు ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ 1972లో వన్యప్రాణి సంరక్షణ చట్టం, 1973లో ప్రాజెక్ట్ టైగర్ ప్రారంభించారన్నారు. ఈకార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ నాయకులు, జిల్లా నాయకులు, సేవాదళ్, యూత్ కాంగ్రెస్, ఎస్సీ సెల్, మైనారిటీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాక్స్ డ్రైన్ పనులను పరిశీలించిన మాజీ కార్పొరేటర్ బన్నాల గీత



మల్కాజిగిరి ప్రతినిధి (ప్రజావాణి నవంబర్ 19) బీరప్ప గడ్డ డివిజన్ లోని శ్రీ నగర్ కాలనీలో 1 కోటి 3 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న బాక్స్ డ్రైన్ పనులను మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ గురువారం పరిశీలించారు చిల్కానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ఉమ్మడి చిలుకానగర్ డివిజన్లోని శ్రీనగర్ కాలనీలో 1 కోటి 3 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న బాక్స్ డ్రైన్ పనులను పర్యవేక్షించారు.అనంతరం గీతా ప్రవీణ్ కాంట్రాక్టర్ తో మాట్లాడుతూ బాక్స్ డ్రైన్ నిర్మాణ సమయంలో డ్రైన్ లెవెల్స్ సరిగ్గా ఉండేటట్టు సరి చూసుకోవాలని బీరప్ప గడ్డ వాటర్ ట్యాంకుల నుండి ఇరిగేషన్ నాలా వరకు వెళ్లే వర్షపు నీరు అంతా కూడా ఈ డ్రైన్ ద్వారానే వెళ్తుందని తెలుపుతూ , నిర్మాణ సమయంలో నాణ్యత ప్రమాణాలు తప్పకుండా పాటించాలని కాంట్రాక్టర్ కి ఆదేశించడం జరిగింది. అదేవిధంగా ...నిర్మాణ సమయంలో కాలనీ ప్రజలకు ఇండ్ల నుంచి బయటికి వెళ్లడానికి అదేవిధంగా ఇంటి లోపలికి వెళ్లడానికి ర్యాంప్ లు ఏర్పాట్లు చేయాలని, కాలనీ ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని జాగ్రత్తలు చేపడుతూ త్వరత గతిన పనులు పూర్తి చేసి బాక్స్ డ్రైన్ అందుబాటులోకి తేవాలని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, కాలనీ అధ్యక్షులు ఓం ప్రకాష్ సభ్యులు ప్రభాకర్ రెడ్డి అంజన్న,ఉపేందర్ రెడ్డి మొదలగువారు పాల్గొన్నారు.

పోచవరం గంగవల్లిలో కూటమి హవా.. సర్పంచ్ బరిలో బోయల నాగమణి నామినేషన్ కు పోటెత్తిన జనం!





వత్సవాయి, నవంబర్ 19 మన ప్రజావాణి వత్సవాయి మండలంలో పోచవరం గంగవల్లి గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో కూటమి సత్తా చాటింది. గ్రామ సర్పంచ్ బరిలో టీడీపీ, జనసేన, బీజేపీ (కూటమి) బలపరిచిన అభ్యర్థిగా బోయల నాగమణి ఈరోజు ఘనంగా తన నామినేషన్ దాఖలు చేశారు.తొండపు జగన్మోహన్ రావు మరియు గింజుపల్లి అప్పారావు, లేళ్ల హరికృష్ణ రెడ్డి ఆశీస్సులతో పోచవరం గంగవల్లి గ్రామం నుండి పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కలిసి బయలుదేరి లింగాల గ్రామ పంచాయతీ ఆఫీస్ కు చేరుకుని నామినేషన్ కు సంబంధించిన పత్రాలను సంబంధిత అధికారికి అందజేశారు. నామినేషన్ సందర్భంగా గ్రామం నుంచి మహిళలు, యువకులు, పెద్దలు భారీ సంఖ్యలో తరలిరావడంతో లింగాల కేంద్రం సందడిగా మారింది. గ్రామ ప్రజలంతా ఒక్కతాటిపైకి వచ్చి నాగమణి గెలుపు కోసం సంకల్పించినట్లు కనిపించిందని కూటమి నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు నాగేందర్ రెడ్డి, ప్రతాపరెడ్డి, రామిరెడ్డి,శ్రీనివాసరావు,కృష్ణ. ప్రభుదాసు మరియు రమేష్, జానకిరాములు కూటమి నాయకులు, భారీగా తరలి వచ్చారు.గ్రామ అభివృద్ధి, సమస్య పరిష్కారం, మహిళా సాధికారతే లక్ష్యంగా నాగమణి సర్పంచ్ బరిలోకి దిగారని, గ్రామ ప్రజల ఆశీస్సులు, మద్దతుతో ఘన విజయం సాధించి పోచవరం, గంగవల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి నాగమణి తెలియజేశారు.

రాయన్నపేట (సర్పంచ్) స్వతంత్ర అభ్యర్థిగా.... తెల్లం నాగరాజు!

- పంచాయతీ సమగ్ర అభివృద్ధి నా ప్రధాన లక్ష్యం!
- యువతకు మహిళలకు పేదలకు అండగా ఉంటా. తెల్లం. నాగరాజు



మన ప్రజావాణి!నవంబర్ 19. ఎటపాక మండలం... పోలవరం జిల్లా ఎటపాక మండలం రాయన్నపేట పంచాయతీ సర్పంచ్ ఎన్నికల బరిలో యువకుడు విద్యావంతుడు ప్రజలకు సుపరిచితుడైన తెల్లం నాగరాజు స్వతంత్ర అభ్యర్థి ని లు స్తున్నారు. పంచాయతీని సమగ్ర అభివృద్ధి దిశగా నడిపించడంతోపాటు. ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేయాలనే సంకల్పంతో ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు..!!
ఈ సందర్భంగా తెల్లం నాగరాజు మాట్లాడుతూ. గ్రామ ప్రజల ఆధార అభిమానాలు ఆశీస్సులతో ముందుకు సాగుతున్నానని తెలిపారు రాయనపేట పంచాయతీని అభివృద్ధి పథంలో నడిపించడమే తన జీవిత లక్ష్యం అనే పేర్కొన్నారు గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు... ఎలాంటి పదవి వ్యామోహం లేకుండా ప్రజలకు సేవ చేయాలని ఉద్దేశంతోనే స్వతంత్ర అభ్యర్థిగా సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని తెల్లం నాగరాజు తెలిపారు. గ్రామ ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా ఉంటూ వారి నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని అన్నారు. రాయనపేట పంచాయతీ అభివృద్ధికి. తనకు ఒక అవకాశం కల్పించి ఆదరించి ఆశీర్వదించాలని గ్రామ ప్రజలను కోరారు

గ్రామాభివృద్ధే నా ప్రధాన లక్ష్యం!

- నౌలేకల్ సర్పంచ్ అభ్యర్థిగా వైసీపీ నుంచి ఈ. రజిత నామినేషన్





పెద్దకడబూరు: నవంబర్ 20 ప్రజావాణి మండల పరిధిలోని నౌలేకల్ గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల బరిలో వైసీపీ అభ్యర్థిగా ఈ. రజిత నిలిచారు. మాజీ సర్పంచ్ పల్లవి, నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో గురువారం తారాపురంలోని స్వర్ణ గ్రామ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి రాజశేఖర్‌కు నామినేషన్ పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా రజిత మాట్లాడుతూ.. నౌలేకల్ గ్రామ సమగ్ర అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారం, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, వీధి దీపాల ఏర్పాటు, పారిశుద్ధ్య నిర్వహణకు ప్రాధాన్యత ఇస్తానని పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు గ్రామాన్ని పరిశుభ్రంగా, ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానన్నారు. ప్రజల సహకారంతో గ్రామాభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మునిస్వామి, హనుమంతు, రాజేంద్రతో పాటు పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తవణంపల్లి ఎంపీపీగా సుమిత్ర.. వైస్ ఎంపీపీగా పరంధామనాయుడు



తవణంపల్లి, నవంబర్ 19 (ప్రజావాణి): తవణంపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీపీ, వైస్ ఎంపీపీ ఎన్నిక నిర్వహించారు. ఈ ఎన్నికల్లో దిగువమాగం ఎస్సీ ఉమెన్ ఎంపీటీసీ సభ్యురాలు సుమిత్ర మండలపరిషత్ అధ్యక్షురాలిగా, ఎగువ తవణంపల్లి ఎంపీటీసీ సభ్యుడు పరంధామనాయుడు ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తెలుగుదేశం పార్టీకి చెందిన 13 మంది ఎంపీటీసీ సభ్యులు వీరికి మద్దతు తెలిపారు.
పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎన్నికల అధికారి వెంకటరమణ సమక్షంలో 13 మంది ఎంపీటీసీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేయగా, అనంతరం నూతన ఎంపీపీ సుమిత్ర, వైస్ ఎంపీపీ పరంధామనాయుడుతో ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళీమోహన్ నూతనంగా ఎన్నికైన ఎంపీపీ, వైస్ ఎంపీపీతో పాటు ఎంపీటీసీ సభ్యులకు అభినందనలు తెలిపారు. ప్రజాప్రతినిధులు అధికారులు, ప్రజలతో సమన్వయం చేసుకుంటూ మండలంలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ వెంకటేశ్వర చౌదరి, మండల ఎంపీటీసీ సభ్యులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

రికార్డుల వేటలో జస్ప్రీత్ బుమ్రా



- జవగళ్ శ్రీనాథ్ రికార్డు బద్దలు.. భారత టెస్టు క్రికెట్‌లో టాప్-10లోకి ప్రవేశం

భారత క్రికెట్‌లో తనదైన ముద్ర వేస్తున్న స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా మరో అరుదైన ఘనతను సాధించాడు. న్యూజిలాండ్‌తో వెల్లింగ్టన్‌లోని బేసిన్ రిజర్వ్ మైదానంలో జరుగుతున్న తొలి టెస్టులో అద్భుత బౌలింగ్‌తో భారత క్రికెట్ చరిత్రలో తన స్థానాన్ని మరింత పదిలం చేసుకున్నాడు. మాజీ భారత ఫాస్ట్ బౌలర్ జవగళ్ శ్రీనాథ్ పేరిట ఉన్న టెస్టు వికెట్ల రికార్డును అధిగమించి భారత తరఫున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ల జాబితాలో టాప్-10లోకి చేరాడు. ఈ మ్యాచ్‌లో బుమ్రా తన పదునైన బౌలింగ్‌తో న్యూజిలాండ్ బ్యాటర్లను ఇబ్బందులకు గురిచేశాడు. తొలి ఇన్నింగ్స్‌లో న్యూజిలాండ్ కెప్టెన్ టామ్ లాథమ్‌ను పరుగుల ఖాతా తెరవకుండానే పెవిలియన్‌కు పంపించాడు. అనంతరం డారిల్ మిచెల్, టామ్ బ్లండెల్‌లను ఔట్ చేసి కీలక వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. దీంతో అతడి టెస్టు వికెట్ల సంఖ్య 237కు చేరింది. ఇప్పటివరకు 67 టెస్టుల్లో 236 వికెట్లు తీసిన జవగళ్ శ్రీనాథ్‌ను బుమ్రా అధిగమించాడు. ఈ ఘనతను కేవలం 53 టెస్టుల్లోనే సాధించడం విశేషం. **చంద్రశేఖర్ రికార్డుపై కన్ను**బుమ్రా తదుపరి లక్ష్యం భారత మాజీ స్పిన్నర్ భగవత్ చంద్రశేఖర్ రికార్డును అధిగమించడమే. చంద్రశేఖర్ తన టెస్టు కెరీర్‌లో 242 వికెట్లు పడగొట్టి భారత బౌలర్ల జాబితాలో తొమ్మిదో స్థానంలో కొనసాగుతున్నాడు. ప్రస్తుతం 237 వికెట్లతో ఉన్న బుమ్రా మరో ఆరు వికెట్లు సాధిస్తే ఈ రికార్డును అధిగమించే అవకాశం ఉంది. తన ప్రస్తుత బౌలింగ్ ప్రదర్శన కొనసాగిస్తే రాబోయే మ్యాచ్‌ల్లో మరిన్ని మైలురాళ్లను చేరుకోవడం ఖాయంగా కనిపిస్తోంది.**భారత టెస్టు బౌలర్లలో కుంబ్లే అగ్రస్థానం** భారత్ తరఫున టెస్టుల్లో అత్యధిక వికెట్లు సాధించిన బౌలర్ల జాబితాలో అనిల్ కుంబ్లే 619 వికెట్లతో అగ్రస్థానంలో ఉన్నాడు. రవిచంద్రన్ అశ్విన్ 537 వికెట్లతో రెండో స్థానంలో, కపిల్ దేవ్ 434 వికెట్లతో మూడో స్థానంలో కొనసాగుతున్నారు. హర్భజన్ సింగ్ 417, రవీంద్ర జడేజా 356, జహీర్ ఖాన్, ఇషాంత్ శర్మ 311 వికెట్లతో తర్వాతి స్థానాల్లో ఉన్నారు.**నిలకడే బుమ్రా బలం**వేగం, కచ్చితమైన లైన్ అండ్ లెంగ్త్, వైవిధ్యమైన బంతులతో ప్రత్యర్థి బ్యాటర్లను ఇబ్బంది పెట్టడం బుమ్రా ప్రత్యేకత. ముఖ్యంగా కీలక సమయాల్లో వికెట్లు సాధిస్తూ జట్టుకు విజయాలను అందించడంలో ముందుంటాడు. గాయాలు, విరామాలు ఎదురైనా తిరిగి పుంజుకుని అత్యుత్తమ ప్రదర్శన చేయడం అతడి పట్టుదలకు నిదర్శనం. భారత టెస్టు జట్టులో కీలక బౌలర్‌గా ఎదిగిన బుమ్రా, తక్కువ మ్యాచ్‌ల్లోనే సాధించిన ఈ ఘనతతో తన సామర్థ్యాన్ని మరోసారి నిరూపిం చాడు. భవిష్యత్తులో మరిన్ని రికార్డులు సాధించి భారత క్రికెట్ చరిత్రలో

బాటిల్ మూతలతో బాల్ ట్యాంపరింగ్ చేశాం!

షోయబ్ అక్తర్ సంచలన వ్యాఖ్యలు.. 2018 శాండ్‌పేపర్ వివాదంపై మరోసారి చర్చ



క్రికెట్ ప్రపంచంలో మరోసారి బాల్ ట్యాంపరింగ్ వివాదం తెరపైకి వచ్చింది. పాకిస్థాన్ మాజీ ఫాస్ట్ బౌలర్ షోయబ్ అక్తర్ చేసిన సంచలన వ్యాఖ్యలు క్రికెట్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. గతంలో ఇంగ్లండ్ పర్యటన సందర్భంగా పాకిస్థాన్ ఆటగాళ్లు బంతి స్వరూపాన్ని మార్చేందుకు శాండ్‌పేపర్‌కు బదులుగా బాటిల్ మూతలను ఉపయోగించేవారని ఆయన వెల్లడించాడు. బంతిని ట్యాంపరింగ్ చేయడం కొత్త విషయమేమీ కాదని, దీనిపై ఇప్పుడు ఇంత పెద్ద చర్చ అవసరం లేదని అభిప్రాయపడ్డాడు.**ఉస్మాన్ ఖవాజా వ్యాఖ్యలతో మళ్లీ వివాదం**2018లో దక్షిణాఫ్రికాతో జరిగిన టెస్టు మ్యాచ్‌లో ఆస్ట్రేలియా జట్టు బాల్ ట్యాంపరింగ్‌కు పాల్పడిన ఘటన ప్రపంచ క్రికెట్‌ను కుదిపేసింది. కేప్‌టౌన్‌లో జరిగిన ఆ మ్యాచ్‌లో కామెరాన్ బాన్‌క్రాఫ్ట్ శాండ్‌పేపర్‌తో బంతిని గీస్తున్న దృశ్యాలు కెమెరాకు చిక్కాయి. ఈ ఘటనపై క్రికెట్ ఆస్ట్రేలియా విచారణ జరిపి అప్పటి కెప్టెన్ స్టీవ్ స్మిత్, డేవిడ్ వార్నర్, బాన్‌క్రాఫ్ట్‌లపై నిషేధం విధించింది.తాజాగా ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ ఉస్మాన్ ఖవాజా తన ఆత్మకథ 'సబ్'లో చేసిన వ్యాఖ్యలతో ఈ వివాదం మరోసారి చర్చలోకి వచ్చింది. బాల్ ట్యాంపరింగ్ వ్యవహారం గురించి జట్టులోని అందరికీ తెలుసని, కేవలం ముగ్గురు ఆటగాళ్లనే బాధ్యులుగా చేశారని ఆయన పేర్కొన్నాడు. దీంతో మాజీ క్రికెటర్ల మధ్య మరోసారి వాదోపవాదాలు మొదలయ్యాయి. **మా వాళ్లు కూడా చేసేవారు**ఈ వివాదంపై స్పందించిన షోయబ్ అక్తర్ గతంలో పాకిస్థాన్ జట్టు కూడా బంతి స్వరూపాన్ని మార్చేందుకు వివిధ పద్ధతులు ఉపయోగించేదని అంగీకరించాడు. ఇంగ్లండ్‌లో ఆడే సమయంలో బాటిల్ మూతలను ఉపయోగించేవారని వెల్లడించాడు. బంతిని మార్చడం, రివర్స్ స్వింగ్ సాధించేందుకు వివిధ ప్రయత్నాలు చేసేవారని తెలిపాడు. అయితే ఈ విషయాలను ఇప్పుడు పెద్ద వివాదంగా మార్చడం సరికాదని అభిప్రాయపడ్డాడు.**జట్టులో అందరికీ తెలిసే ఉంటుంది**బాల్ ట్యాంపరింగ్ అనేది ఇద్దరు, ముగ్గురు ఆటగాళ్లు మాత్రమే తీసుకునే నిర్ణయం కాదని అక్తర్ పేర్కొన్నాడు. ఇలాంటి వ్యవహారాలు జట్టు స్థాయిలోనే జరిగే అవకాశం ఉంటుందని, బంతి రివర్స్ స్వింగ్ కాకపోతే మ్యాచ్‌లు గెలవడం కష్టమయ్యేదని వ్యాఖ్యానించాడు. ఉస్మాన్ ఖవాజా వెల్లడించిన విషయాల్లోనూ వాస్తవం ఉండవచ్చని అభిప్రాయపడ్డాడు. అయితే గతంలో తన సహచర ఆటగాళ్ల గురించి చెప్పడానికి తన వద్ద కూడా చాలా విషయాలు ఉన్నాయని, వారిని బహిరంగంగా తప్పుబట్టడం ఇష్టం లేదని స్పష్టం చేశాడు.**క్రికెట్ ప్రతిష్ఠకు దెబ్బ** బాల్ ట్యాంపరింగ్ వంటి వివాదాలు క్రికెట్‌లో ఆటగాళ్ల నైతికత, క్రీడాస్ఫూర్తిపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. ఆటలో గెలుపు కోసం నిబంధనలను ఉల్లంఘించడం క్రీడా విలువలకు విరుద్ధం. ఎంతటి ప్రతిభావంతులైన ఆటగాళ్లయినా నిబంధనలకు లోబడే ఆడాలి. మాజీ ఆటగాళ్లు చేస్తున్న తాజా వ్యాఖ్యలతో గతంలో జరిగిన ఘటనలపై మరిన్ని చర్చలు మొదలయ్యాయి. ఈ పరిణామాలు క్రికెట్‌లో పారదర్శకత, క్రమశిక్షణ, నిబంధనల అమలు ఎంత ముఖ్యమో మరోసారి గుర్తుచేస్తున్నాయి.

సిరాజ్‌ను తప్పించడం తప్పుకాదు!

- జట్టు ఎంపికను సమర్థించిన బ్యాటింగ్ కోచ్ సితాన్షు కోటక్.. ఐదు రోజుల ఆటను దృష్టిలో పెట్టుకున్నామంటూ వివరణ



న్యూజిలాండ్‌తో జరుగుతున్న తొలి టెస్టులో భారత స్టార్ పేసర్ మహ్మద్ సిరాజ్‌కు తుది జట్టులో చోటు కల్పించకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ విమర్శలపై భారత బ్యాటింగ్ కోచ్ సితాన్షు కోటక్ స్పందించాడు. సిరాజ్‌ను పక్కనపెట్టడం తప్పు నిర్ణయం కాదని స్పష్టం చేశాడు. జట్టు ఎంపిక సమయంలో ప్రత్యర్థి బలాబలాలు, పిచ్ పరిస్థితులు, ఐదు రోజుల ఆటను పరిగణనలోకి తీసుకున్నామని వెల్లడించాడు.**వాషింగ్టన్ సుందర్‌కు అవకాశం ఎందుకంటే?**న్యూజిలాండ్ జట్టులో నలుగురు ఎడమచేతి వాటం బ్యాటర్లు ఉండటంతోనే వాషింగ్టన్ సుందర్‌కు అవకాశం కల్పించినట్లు కోటక్ వివరించాడు. భారత జట్టులో ఇద్దరు స్పిన్ బౌలర్లు, మరో ఇద్దరు సీమ్ బౌలర్లు ఉన్నారని తెలిపాడు. సిరాజ్ విషయంలో ఎలాంటి సమస్య లేదని, అందుబాటులో ఉన్న ఆటగాళ్లలో అత్యుత్తమ జట్టును ఎంపిక చేశామని పేర్కొన్నాడు.**ప్రసిద్ధ్ కృష్ణకు కోచ్ మద్దతు**భారత బౌలర్ ప్రసిద్ధ్ కృష్ణ ప్రదర్శనపై వస్తున్న విమర్శలను కూడా కోటక్ ఖండించాడు. ప్రసిద్ధ్ దూకుడుగా బౌలింగ్ చేసే ఆటగాడని, వికెట్ల కోసం ప్రయత్నించే క్రమంలో కొన్నిసార్లు పరుగులు సమర్పించుకోవాల్సి వస్తుందని చెప్పాడు. వికెట్లు తీసినప్పుడు ప్రశంసిస్తూ, పరుగులు ఇచ్చినప్పుడు విమర్శించడం సరైన విధానం కాదని అభిప్రాయపడ్డాడు.**భారత్‌కు చేజారిన అవకాశం**తొలి రోజు ఆటలో భారత బౌలర్లు ప్రారంభంలో మంచి ప్రదర్శన చేశారు. జస్‌ప్రీత్ బుమ్రా కీలక వికెట్లు పడగొట్టడంతో న్యూజిలాండ్ ఒక దశలో 70 పరుగులకే ఐదు వికెట్లు కోల్పోయింది. అయితే హెన్రీ నికోల్స్, గ్లెన్ ఫిలిప్స్ అద్భుత భాగస్వామ్యంతో భారత బౌలర్లపై ఆధిపత్యం ప్రదర్శించారు. ఆట ముగిసే సమయానికి న్యూజిలాండ్ ఐదు వికెట్ల నష్టానికి 243 పరుగులు చేసింది. నికోల్స్ 113, ఫిలిప్స్ 94 పరుగులతో అజేయంగా నిలిచారు.**కీలక క్యాచ్ చేజారడమే కారణం** నికోల్స్‌ను ఔట్ చేసే అవకాశాన్ని భారత జట్టు చేజార్చుకోవడం మ్యాచ్‌పై ప్రభావం చూపిందని కోటక్ పేర్కొన్నాడు. కొత్త బంతితో పిచ్ బౌలర్లకు అనుకూలంగా ఉందని, ఎండ కారణంగా పిచ్‌లోని తేమ త్వరగా తగ్గిపోయిందని వివరించాడు. కీలక సమయంలో క్యాచ్ పట్టి ఉంటే భారత్ మరింత ఆధిపత్యం సాధించేదని అభిప్రాయపడ్డాడు.

న్యూజిలాండ్‌కు నికోల్స్ శతకం

- భారత్‌తో తొలి టెస్టు తొలి రోజు 243/5..

ఫిలిప్స్‌తో అజేయ భాగస్వామ్యం



వెల్లింగ్టన్: భారత్‌తో జరుగుతున్న తొలి టెస్టులో న్యూజిలాండ్ బ్యాటర్ హెన్రీ నికోల్స్ శతకంతో రాణించాడు. తొలి రోజు ఆట ముగిసే సమయానికి న్యూజిలాండ్ 82 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 243 పరుగులు చేసింది. నికోల్స్ 113 పరుగులతో అజేయంగా నిలవగా, గ్లెన్ ఫిలిప్స్ 94 పరుగులతో క్రీజులో ఉన్నాడు.ఒక దశలో 70 పరుగులకే ఐదు వికెట్లు కోల్పోయిన న్యూజిలాండ్‌ను నికోల్స్, ఫిలిప్స్ ఆదుకున్నారు. వీరిద్దరూ ఆరో వికెట్‌కు అజేయంగా 173 పరుగులు జోడించారు. భారత బౌలర్లలో జస్ప్రీత్ బుమ్రా మూడు వికెట్లు పడగొట్టాడు.

హాసిని రెడికి డబుల్ గోల్డ్

- జాతీయ బ్యాడ్మింటన్ పోటీల్లో తెలంగాణ క్రీడాకారిణి అద్భుత ప్రతిభ.. సింగిల్స్, మిక్స్‌డ్ డబుల్స్‌లో స్వర్ణ పతకాలు



తెలంగాణకు చెందిన యువ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి కె. సాయి రత్న హాసిని రెడ్డి జాతీయ స్థాయిలో అద్భుత ప్రతిభ కనబరిచి రెండు స్వర్ణ పతకాలు సాధించింది. తిరువనంతపురంలో నిర్వహించిన 11వ జాతీయ చెవిటి సబ్‌జూనియర్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో అండర్-16 బాలికల సింగిల్స్‌తో పాటు మిక్స్‌డ్ డబుల్స్ విభాగంలోనూ విజేతగా నిలిచి డబుల్ గోల్డ్ కైవసం చేసుకుంది. **సింగిల్స్‌లో ఘన విజయం**సింగిల్స్ ఫైనల్లో కర్ణాటకకు చెందిన రుచిత గౌడపై హాసిని రెడ్డి 15-7, 15-4 స్కోరుతో వరుస గేముల్లో విజయం సాధించి స్వర్ణ పతకాన్ని అందుకుంది.**మిక్స్‌డ్ డబుల్స్‌లోనూ సత్తా** మిక్స్‌డ్ డబుల్స్‌లో తెలంగాణకే చెందిన అర్మాన్‌తో కలిసి ఆడిన హాసిని.. గుజరాత్‌కు చెందిన రాహుల్, శ్రావ్య జోడీపై 15-7, 15-6 స్కోరుతో విజయం సాధించింది. దీంతో రెండో స్వర్ణ పతకాన్ని కూడా తన ఖాతాలో వేసుకుంది.మణికొండలోని ఇండియన్ బ్యాడ్మింటన్ అకాడమీలో శిక్షణ పొందుతున్న హాసిని రెడ్డి సాధించిన ఈ ఘనత తెలంగాణ క్రీడారంగానికి గర్వకారణంగా నిలిచింది.

లక్ష్యసేన్‌కు మరోసారి వరల్డ్ టూర్ ఫైనల్స్ అవకాశం

- రెండోసారి ప్రతిష్ఠాత్మక టోర్నీకి అర్హత.. హాంకాంగ్ ఓపెన్ ఫలితాలతో

ఖరారైన బెర్త్.. 2021లో సెమీఫైనల్ వరకు చేరిన భారత షట్లర్



హాంకాంగ్: భారత బ్యాడ్మింటన్ స్టార్ లక్ష్యసేన్ మరోసారి ప్రతిష్ఠాత్మక బీడబ్ల్యూఎఫ్ వరల్డ్ టూర్ ఫైనల్స్‌కు అర్హత సాధించాడు. హాంకాంగ్ ఓపెన్‌లో చోటుచేసుకున్న ఫలితాలు అతడికి కలిసివచ్చాయి. జపాన్ ఆటగాడు కోకి వటనాబేపై భారత షట్లర్ కిడాంబి శ్రీకాంత్ విజయం సాధించడంతో లక్ష్యసేన్‌కు టోర్నీలో పాల్గొనే అవకాశం ఖరారైంది. దీంతో రెండోసారి వరల్డ్ టూర్ ఫైనల్స్‌లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించనున్నాడు.హాంకాంగ్ ఓపెన్‌లో శ్రీకాంత్ అద్భుతంగా ఆడి వటనాబేపై 21-16, 16-21, 21-9 తేడాతో విజయం సాధించాడు. ఈ ఫలితం వరల్డ్ టూర్ ఫైనల్స్ అర్హత పోటీలో లక్ష్యసేన్‌కు కీలకంగా మారింది. సీజన్‌లో సాధించిన విజయాలు, ర్యాంకింగ్స్‌లో నిలకడైన ప్రదర్శన అతడికి ఈ అవకాశాన్ని అందించాయి.ఇటీవల లక్ష్యసేన్ హైలో ఓపెన్, కుమామోటో మాస్టర్స్ టైటిళ్లను వరుసగా గెలుచుకుని మంచి ఫామ్‌లో ఉన్నాడు. ఈ విజయాలతో ప్రపంచ ర్యాంకింగ్స్‌లో ఆరో స్థానానికి చేరుకున్నాడు. ఏడాది పొడవునా పలు అంతర్జాతీయ టోర్నీల్లో నిలకడగా రాణించడం అతడి అర్హతకు దోహదపడింది.2021లో తొలిసారి వరల్డ్ టూర్ ఫైనల్స్‌కు అర్హత సాధించిన లక్ష్యసేన్ అప్పట్లో సెమీఫైనల్ వరకు చేరి సత్తా చాటాడు. ఇప్పుడు రెండోసారి ఈ ప్రతిష్ఠాత్మక టోర్నీలో పాల్గొనే అవకాశం దక్కించుకోవడంతో మరోసారి తన ప్రతిభను నిరూపించుకునేందుకు సిద్ధమవుతున్నాడు. డిసెంబర్ 9 నుంచి 13 వరకు చైనాలోని హాంగ్‌జౌలో వరల్డ్ టూర్ ఫైనల్స్ జరగనున్నాయి. ఈ టోర్నీలో ప్రపంచ అత్యుత్తమ షట్లర్లతో తలపడనున్న లక్ష్యసేన్‌పై భారత బ్యాడ్మింటన్ అభిమానులు ఆశలు పెట్టుకున్నారు.




కృతి, కీర్తిలతో కలిసి రజినీకాంత్‌గా మారిన అనిల్ రావిపూడి..!

ప్రమోషన్స్ అంతే చాలు అనిల్ రావిపూడి ముందుంటారు. సంక్రాంతి సినిమాల సందడి మొదలవ్వడానికి ఇంకా సమయం ఉన్నప్పటికీ దర్శకుడు అనిల్ రావిపూడి మాత్రం అప్పుడే ప్రచార కార్యక్రమాలను మొదలుపెట్టేశారు. విక్టరీ వెంకటేష్, నందమూరి కళ్యాణ్ రామ్ హీరోలుగా ఆయన తెరకెక్కిస్తున్న మల్టీస్టారర్ మూవీ 'జనవరి 12 విడుదల'. ఈ సినిమా 2027 సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే సినిమా విడుదలకు ముందే అనిల్ రావిపూడి తనదైన స్టైల్‌లో ప్రమోషన్స్‌తో సందడి చేస్తున్నారు. శ్రీశైలం – ట్రెండీ టాక్: జాతీయ ఉత్తమ నటి ప్రయోగాలు ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా అనిల్ రావిపూడి చేసిన ఓ పని ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. సూపర్ స్టార్ రజనీకాంత్ నటించిన క్లాసిక్ మూవీ దళపతిలోని ఓ పాపులర్ సీన్‌ను ఆయన రీక్రియేట్ చేశారు. ఇందులో హీరోయిన్ కృతి శెట్టి కూడా పాల్గొన్నారు. ఫస్ట్ సింగిల్ అప్‌డేట్ ఇవ్వడానికి ఈ సరదా వీడియోను రూపొందించారు. ఈ వీడియోలో అనిల్ రావిపూడి, కృతి శెట్టి చేసిన సందడి ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. అయితే ఈ ప్రమోషనల్ వీడియోలో మరో ఆసక్తికరమైన విషయం కూడా ఉంది. సినిమా హీరోయిన్లు కీర్తి సురేష్, కృతి శెట్టి ఇద్దరూ కలిసి కనిపిస్తూ సరదాగా మాట్లాడుకున్నారు. ప్రమోషన్స్ అంటే అనిల్ రావిపూడి ప్రతిచోటా వచ్చేస్తున్నారనే అర్థం వచ్చేలా ఫన్నీగా కామెంట్స్ చేశారు. అంతేకాదు, ఇది తమ గర్ల్స్ సాంగ్ అంటూ చిన్న స్టెప్‌తో సందడి చేశారు. ఈ వీడియో చూసిన నెటిజన్లు కూడా తమదైన శైలిలో స్పందిస్తున్నారు. అనిల్ రావిపూడి సినిమా ప్రమోషన్స్‌లో కూడా కామెడీని వదలడం లేదని కామెంట్స్ చేస్తున్నారు. సినిమా విడుదలకు ఇంకా చాలా సమయం ఉన్నప్పుడే ఈ స్థాయిలో సందడి చేస్తుంటే, రిలీజ్ సమయానికి ఇంకెన్ని కార్యక్రమాలు ప్లాన్ చేస్తారో అని ఆసక్తి చూపిస్తున్నారు. నవంబర్ 20 నుంచి ఈ సినిమా పాటల ప్రమోషన్స్ ప్రారంభం కానున్నాయి. జీవీ ప్రకాష్ కుమార్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. మరోవైపు డిసెంబర్ 26, 27 తేదీల్లో చికాగోలో, డిసెంబర్ 29 నుంచి 31 వరకు ఆస్టిన్, డల్లాస్ నగరాల్లో చిత్ర బృందం అమెరికా ప్రమోషనల్ టూర్ నిర్వహించనుంది.



పురుషుల దినోత్సవం సందర్భంగా రామ్ లోన్ వోల్ఫ్

(నవంబరు 19) అంతర్జాతీయ పురుషుల దినోత్సవాన్ని పురస్కరించుకుని టాలీవుడ్ ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని పురుషులందరికీ సెల్యూట్ చేస్తూ శుభాకాంక్షలు తెలిపాడు. ఈ సందర్భంగా తన కెరీర్‌లో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కుతున్న చ్రూశీ23 చిత్రం నుంచి ఒక అదిరిపోయే ఫ్రీ-లుక్ పోస్టర్‌ను విడుదల చేశాడు. ఈ సినిమాలో తాను పోషిస్తున్న 'లోన్ వోల్ఫ్' పాత్ర వెనుక భాగాన్ని ఆవిష్కరిస్తూ రిలీజ్ చేసిన ఈ పోస్టర్ సినీ ప్రియులను అమితంగా ఆకట్టుకుంటోంది.తన 'ఎక్స్' ఖాతా ద్వారా ఈ పోస్టర్‌ను పంచుకున్న రామ్.. "లోన్ వోల్ఫ్: తన సొంత మార్గాన్ని ఎంచుకుని, ప్రపంచాన్ని ఒంటరిగానే ఢీకొట్టే అత్యంత స్వతంత్ర భావాలు కలిగిన వ్యక్తి" అంటూ ఆ పాత్ర తాలూకు స్వభావాన్ని నిర్వచించాడు. అంతర్గత బలం, మొక్కవోని దృఢ సంకల్పం కలిగిన ఒక బలమైన వ్యక్తిత్వంతో ఈ నియో-నాయర్ సైకలాజికల్ యాక్షన్ థ్రిల్లర్ రూపుదిద్దుకుంటోంది. ఈ సినిమాతో రామ్ తన కెరీర్‌లో సరికొత్త అధ్యాయాన్ని మొదలుపెట్టారు. నటుడిగానే కాకుండా మొదటిసారిగా రచయితగా, దర్శకుడిగా మెగాఫోన్ పట్టి సరికొత్త బాధ్యతను తన భుజాన వేసుకున్నాడు.ఈ చిత్రంలో రామ్‌తో పాటు బాలీవుడ్ ప్రముఖ నటుడు రితేశ్ దేశ్‌ముఖ్, సంయుక్తా మీనన్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇక సాంకేతిక బృందం విషయానికి వస్తే.. ప్రతిభావంతుడైన ఎస్.తిరునావుక్కరసు డీవోపీగా పనిచేస్తుండగా, సౌత్ టాప్ మ్యూజిక్ డైరెక్టర్ సామ్ సీఎస్ సంగీతం సమకూరుస్తున్నాడు. 'రాపో' సినిమాటిక్స్ బ్యానర్‌పై కృష్ణ పోతినేని ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. వినూత్నమైన కథాంశం, అద్భుతమైన నటీనటుల కలయికతో తెలుగు ప్రేక్షకులకు సరికొత్త సినిమాటిక్ అనుభూతిని పంచేందుకు రామ్ సిద్ధమవుతున్నాడు.



ఆ వార్తల్లో నిజం లేదు

తమిళ స్టార్ సూర్య సినిమాలో గోపీచంద్ విలన్ అంటూ ప్రచారం ఖండించిన గోపీచంద్ టీం



టాలీవుడ్ హీరో గోపీచంద్ ఒక తమిళ సినిమాలో ప్రతినాయకుడి పాత్ర (విలన్) పోషించనున్నాడంటూ వస్తున్న వార్తలను ఆయన బృందం ఖండించింది. ఇవి పూర్తిగా అవాస్తవాలని స్పష్టం చేస్తూ బుధవారం ఒక అధికారిక ప్రకటన విడుదల చేసింది. తమిళ స్టార్ హీరో సూర్య తదుపరి చిత్రంలో గోపీచంద్ విలన్‌గా నటించబోతున్నాడని, ఈ పాత్ర కోసం భారీ పారితోషికం కూడా ఆఫర్ చేశారని కొన్ని కథనాలు ప్రచారంలోకి వచ్చాయి. ఈ నేపథ్యంలో గోపీచంద్ టీం స్పందిస్తూ "మా హీరో గోపీచంద్ ఓ తమిళ చిత్రంలో విలన్‌గా నటిస్తున్నట్లు వస్తున్న వార్తలు పూర్తిగా అవాస్తవం. మీడియా, సోషల్ మీడియా హ్యాండిల్స్ ఇలాంటి తప్పుడు ప్రచారాలను వ్యాప్తి చేయవద్దని కోరుతున్నాము" అని ఆ ప్రకటనలో పేర్కొంది. గోపీచంద్ ప్రాజెక్టులకు సంబంధించిన ఏ అధికారిక సమాచారాన్నైనా తమ సోషల్ మీడియా ఖాతాల ద్వారానే తెలియజేస్తామని తెలిపింది.గోపీచంద్ తన కెరీర్ ఆరంభంలో 'జయం', 'నిజం', 'వర్షం' వంటి విజయవంతమైన చిత్రాల్లో ప్రతినాయకుడిగా నటించి గొప్ప పేరు తెచ్చుకున్నాడు. ఆ తర్వాత హీరోగా స్థిరపడి తనకంటూ ప్రత్యేక గుర్తింపు పొందాడు. ప్రస్తుతం ఆయన సంకల్ప్ రెడ్డి దర్శకత్వంలో 'భారత వర్ష: సాగా ఆఫ్ శులా' అనే చారిత్రక యాక్షన్ చిత్రంతో పాటు, 'సింగ' అనే మరో యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో నటిస్తూ బిజీగా ఉన్నాడు.

కష్టాలు తట్టుకుని నిలబడిన నిజమైన హీరో కాంతారావు: తమ్మారెడ్డి



తెలుగు తెరపై జానపద కథానాయకుడిగా కాంతారావు ఒక వెలుగు వెలిగారు. ఎన్టీఆర్ .. ఏఎన్నార్ తరువాత స్థానంలో తన ప్రత్యేకతను చాటుకున్న కాంతారావు, సాంఘిక .. పౌరాణిక చిత్రాలలోను ప్రేక్షకులను మెప్పించారు. నిర్మాతగా నష్టపోయిన ఆయన, తన చివరి రోజులలో ఆర్థికపరమైన ఇబ్బందులను చూశారు. ఆ సమయంలో టీవీ సీరియల్స్ చేస్తూ, ముందుకు వెళ్లారు. అలాంటి కాంతారావును గురించి 'ఐ డ్రీమ్' వారికి ఇచ్చిన ఇంటర్వ్యూలో తమ్మారెడ్డి భరద్వాజ ప్రస్తావించారు. కాంతారావుగారు కథానాయకుడిగా ఒక ప్రత్యేకమైన మార్గాన్ని ఎంచుకున్నారు. ఎన్టీఆర్ .. ఏఎన్నార్ తరువాత తన పేరు చెప్పుకునే స్థాయికి ఆయన ఎదిగారు. ఎన్టీఆర్ – ఏఎన్నార్ ఇద్దరితోను సఖ్యతగా ఉంటూ, వాళ్లిద్దరి సినిమాలలోనూ నటించారు. ఎన్నో భారీ విజయాలను అందుకున్నారు. నిర్మాతగా కొన్ని సినిమాలు ఆయనకి నష్టాలు తెచ్చిపెట్టాయి. అందువలన ఆయన చాలా ఇబ్బందులు పడ్డారు పాపం. ఒక స్థాయిలో డబ్బును .. హోదాను చూసిన కాంతారావు, ఆ తరువాత ఆర్థికపరమైన ఇబ్బందులను తట్టుకుని నిలబడటం అంత తేలికైన విషయం కాదు" అని అన్నారు."కాంతారావుగారు సినిమాలను నిర్మించడం వలన నష్టాలు చూడవలసి వచ్చింది. సాధారణంగా అలాంటి పరిస్థితులలో ఇండస్ట్రీలో గౌరవం తగ్గుతూ ఉంటుంది. అలాంటి సన్నివేశాలను ఫేస్ చేయడం ఒక స్థాయి వ్యక్తులకు అంత తేలికైన విషయం కాదు. అలాంటి పరిస్థితులను అధిగమిస్తూ .. తాను ముందుకు వెళుతూ .. కుటుంబాన్ని నెట్టుకురావడం నిజంగా చాలా గొప్ప విషయమేనని చెప్పాలి. తెరపైనే కాదు .. జీవితంలో చివరి నిమిషం వరకూ ఆయన పోరాడుతూనే వచ్చారు. అందువలన కాంతారావుగారు చాలా ధైర్యవంతుడు అనే అంటాను" అని తన మనసులోని మాటను చెప్పారు.

మెడిసిన్ ఇంటర్న్‌షిప్ కోసమే

తెలుగు సినిమాలకు దూరం కావడంపై క్లారిటీ ఇచ్చిన నటి శ్రీలీల



గత కొంతకాలంగా తెలుగు సినిమాల్లో పెద్దగా కనిపించకపోవడంపై వస్తున్న ప్రచారానికి నటి శ్రీలీల తెరదించింది. తాను టాలీవుడ్‌కు దూరం కాలేదని, తన చదువు వల్లే కొత్త సినిమాలు అంగీకరించలేకపోయానని స్పష్టం చేసింది. హైదరాబాద్‌లో జరిగిన 'ఓం' (ఓ.ఎం: ఆపరేషన్ మోల్) చిత్ర ప్రీరిలీజ్ వేడుకలో పాల్గొన్న ఆమె, ఈ మేరకు స్పష్టతనిచ్చింది. ఎంబీబీఎస్ పూర్తి చేసిన తర్వాత నిబంధనల ప్రకారం రెండేళ్ల పాటు మెడికల్ ఇంటర్న్‌షిప్ చేయాల్సి వచ్చిందని శ్రీలీల తెలిపింది. ఈ ఇంటర్న్‌షిప్ కోసం ముంబయిలోని డీవై పాటిల్ యూనివర్సిటీలో తాను ప్రత్యక్షంగా హాజరుకావడం తప్పనిసరి కావడంతో, కొత్త చిత్రాల షూటింగ్‌లకు సమయం కేటాయించలేకపోయానని వివరించింది. ఆ సమయంలోనే తాను 'ఓం' సినిమాకు మాత్రమే సంతకం చేశానని పేర్కొంది. మెడిసిన్ తప్ప తెలుగు చిత్ర పరిశ్రమకు దూరంగా ఉండటానికి మరే ఇతర కారణాలు లేవని తేల్చిచెప్పింది. ఇదే సమయంలో తన కెరీర్, సినిమాల ఎంపికపై కూడా శ్రీలీల మాట్లాడింది. "చాలా చిన్న వయసులో నటిగా ప్రయాణాన్ని మొదలుపెట్టాను. కెరీర్ తొలిరోజుల్లో సినిమాల ఎంపిక విషయంలో నాకు పెద్దగా స్వేచ్ఛ ఉండేది కాదు. వచ్చిన అవకాశాలను అంగీకరిస్తూ ముందుకు వెళ్లాను. కొన్ని సినిమాల తర్వాత తప్పులు ఎక్కడ జరుగుతున్నాయో అర్థమైంది. ఇప్పుడు సినిమాల ఎంపికలో పరిణతి వచ్చింది" అని వివరించింది. ధనుష్ కథానాయకుడిగా నటించిన 'ఓం' చిత్రం నవంబర్ 20న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ క్రమంలో శ్రీలీల చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో చర్చనీయాంశంగా మారాయి. మెడికల్ బాధ్యతలు పూర్తి కావడంతో ఆమె త్వరలోనే మరిన్ని ప్రాజెక్టులతో తెలుగు తెరపై సందడి చేయనుంది.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at SRI VENKATESWARA PRINTING SOLUTIONS, peerzadi guda, GHMC, medchal malkaj giri AND PUBLICATIONS, , Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONSContact No : 9440032006. MAIL ID : prajavaani006@gmail.comepaper.prajavaani.net